ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-7-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 176 పేజీలు: 16 వెల: 8.00

యుఎస్ వీసా, పౌరసత్వ పరీక్షలు మరింత కఠినతరం
న్యాయవ్యవస్థకు వికేంద్రీకరణ అవశ్యం 5లో

## అత్యంత విశ్వసనీయ గ్లోబల్ లీడర్‌గా ప్రధాని మోడీ



### మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడి


**న్యూఢిల్లీ,జూలై 26:** ప్రధాని నరేంద్రమోదీ మరో ఘనత సాధించారు. ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో అత్యంత విశ్వసనీయత కలిగిన నేతగా మోదీ మొదటిస్థానంలో నిలిచారు. ఎన్నో యుద్ధాలు ఆపానంటూ గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ ఈ సర్వేను జులై 4 నుంచి 10 మధ్య నిర్వహించింది. అందులో ప్రధాని మోదీకి 75 శాతం మంది మద్దతు ప్రకటించారు. ఆ వివరాలను బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు చేశారు. భారతీయులతోపాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోజీ అగ్రస్థానంలో నిలిచారని ఆయన కొనియాడారు. భారత్ సురక్షితమైన నాయకుడి చేతుల్లో ఉందని మాలవీయ అన్నారు. 59శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జేమ్యుంగ్ రెండో స్థానంలో నిలవగా, 57 శాతంతో అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, 56 శాతంతో కెనడా ప్రధాని మార్క్ కార్నీ వరుసగా మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు. గ్లోబల్ లీడర్ సర్వే అంతర్జాతీయ వేదికపై మోదీకి కొనసాగుతున్న ప్రజాదరణను చాటిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగానూ ప్రధాని మోదీ పలు మార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70 శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లో నిర్వహించిన సర్వేల్లో 76 శాతం మద్దతు లభించింది. 2024 ఫిబ్రవరిలో 78 శాతంతో మరోసారి ప్రధాని అగ్రస్థానానికి చేరుకొన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ మరో రికార్డ్‌ను సృష్టించారు. దేశంలో వరుసగా ప్రధాని పదవి చేపట్టి ఎలాంటి విరామం లేకుండా సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న రెండో నేతగా నిలిచారు. దీంతో ఇప్పటి వరకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరిట ఉన్న రికార్డును ప్రధాని నరేంద్ర మోదీ అధిగమించారు. 2014 మే 26వ తేదీన తొలిసారి ప్రధాని అయిన మోదీ, 2025 జులై 25తో 4,708 రోజులు పూర్తి చేసుకున్నారు. దివంగత ఇందిరాగాంధీ 24.01.1966 నుంచి 24.3.1977 >>2

# పెట్టుబడులే లక్ష్యం

## నేటి నుంచి ఐదు రోజుల పాటు సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటన

### సీఎం వెంట మంత్రులు లోకేష్, టిజి భరత్, నారాయణ

### భారత హైకమిషనర్ సహా సింగపూర్ పారిశ్రామిక ప్రతినిధులతో భేటీ



**విజయవాడ,జూలై 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. శనివారంరాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం జూలై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్‌లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తోపాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరాకు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్‌తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్‌లో భాగమైన పి4 కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు.

సింగపూర్‌కు చేరుకున్న అనంతరం తొలిగంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్‌లో భారత హై కమిషనర్‌లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్ శ్రీడాటో ఏ.కె.నాథన్‌తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమిషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి పాల్గొనున్నారు.

**పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అధ్యయనం**

పర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనలబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులోనూ సీఎం బృందం పాల్గొనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్‌ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ ముమ్యంత్రి పాల్గొంటారు.

**సింగపూర్ బిజినెస్ లీడర్లతో భేటీలు**

ముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్ టెక్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి >>2

## పలువురు మావోయిస్టుల లొంగుబాటు

### ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000ల చొప్పున చెక్కులు పంపిణి



శనివారం లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు ప్రోత్సాహకాన్ని అందిస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఇద్దరు మావోయిస్టు అగ్ర దంపతులు,వారితో పాటు పలువురు ఏపీ డీజీపీ ఎదుట శనివారం లొంగిపోయారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టులు జోరిగె నాగరాజు అలియాస్ కమలేష్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కమలేష్, ప్రస్తుతం తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో ఎస్‌జెడ్‌సీఎం హోదాలో ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో పలు ఆపరేషన్లలో వీరు కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ వైఫ ల్యాలు, కేంద్ర కమిటీ విధానాలపై విసుగు చెంది, ఈ సిద్ధాంతం ఇక చెలామణి అవ్వదని గ్రహించి లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారు. కమలేష్‌పై ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 లక్షల రివార్డు, అరుణపై రూ.5 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు. లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు తక్షణ ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున చెక్కులను అందచేశామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ బృందాలు మావోయిస్టుల ఆయుధాలు, డంప్ స్వాధీనం చేసుకుందని చెప్పుకొచ్చారు. వీటిలో మొత్తం 18 ఆయుధాలు ఉన్నాయని.1 ఎకె47, 2 బిజిఎల్ 5ఎస్ఎల్ఆర్‌లు., 2 ఐఎన్ఎస్: రైఫిళ్లు, 606 లైవ్ రౌండ్లు, 37 కిలోల కార్డెక్స్ వైర్లు, ఇతర పరికరాలు ఉన్నాయని వెల్లడించారు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చిందని పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పనిచేసి మంచి ఫలితాలు చూపించారని చెప్పుకొచ్చారు. వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకే వీటిపై ప్రధానంగా దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నామని ప్రకటించారు. మావోయిస్టులు పునరాలోచన చేయాలని సూచించారు ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. హింసాత్మక ఘటనలతో సాధించేదేమీ లేదని స్పష్టం చేశారు. ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉద్ఘాటించారు. మావోయిస్టులు మీ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని సూచించారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తే ఉపాధిఅవకాశాలు కల్పిస్తామని తెలిపారు. >>2

## పర్యాటకులకు మాస్టర్ కార్డ్‌లు

**విజయవాడ, జూలై 21,ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో పలు సందర్శనీయ ప్రాంతాలకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమ ఖాతాదారులను (కార్డ్ హోల్డర్లు) తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాస్టర్ కార్డ్ ప్రతినిధులు రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలితో సమావేశమయ్యారు. ఏపీలో ప్రసిద్ధ సందర్శనీయ స్థలాలు, వాటిలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, కొత్తగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల గురించి ఎండీ ఆమ్రపాలి మాస్టర్ కార్డ్ ప్రతినిధులకు వివరించారు. ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో సందర్శకులకు అందుబాటులో ఉన్న వసతులపైనా ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న స్టార్ హోటళ్లు, నిర్మాణంలో ఉన్నవి,నూతనంగా వాటి ఏర్పాటుకు సర్కార్ అందిస్తున్న సహకారం తదితర విషయాలను తెలియజేశారు. పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రిసార్ట్‌లు, హోటళ్లు, సందర్శనీయ ప్రాంతాల గురించి ఆమ్రపాలి వారికి తెలిపారు. వీటిపట్ల మాస్టర్ కార్డ్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారని అధికారులు పేర్కొన్నారు. ఖాతాదారులను ఏపీకి తీసుకొచ్చేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేస్తామని వారు వివరించారు. >>2



శనివారం గోవా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న అశోక్ గజపతిరాజు

## గోవా గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ గజపతిరాజు

### ప్రమాణ స్వీకారం చేయించిన బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే

**విజయవాడ,జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణం చేశారు. ఏపీకి చెందిన అశోక్ గజపతిరాజును ఇటీవల రాష్ట్రపతి గోవా గవర్నర్ నియమించారు. బోంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే శనివారం ఉదయం అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాలులో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యులు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఏపి మంత్రులు నారా లోకేష్,సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు గోవా గవర్నర్ ప్రమాణ స్వీకారానికి హాజరై అశోక్‌గజపతిరాజుకు అభినందనలు తెలిపారు.

గవర్నర్ పదవికి వన్నె తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఎంపీగా,కేంద్రమంత్రిగా అశోక్ గజపతిరాజు గతంలో పనిచేసారు. రాచకుటుంబానికి చెందినప్పటికి ఆయన అత్యంత సాదాసీదాగా ఉండేవారు. ఆయనను టీడీపీ కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్ పదవికి సిఫార్సు చేసింది.

## కర్నూలు సర్వజనాసుపత్రిలో రూ.14 కోట్లతో విశ్రాంతి భవనం

### మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు సర్వజనాసుపత్రిలో(జిజిహెచ్) ప్రతి రోజూ అధిక స్థాయిలో చికిత్సల కోసం ఇన్‌పేషెంట్లుగా చేరే రోగుల సహాయకుల అవసరాల నిమిత్తం రూ.14.15 కోట్ల ఖర్చుతో అన్ని సౌకర్యాలతో కూడిన విశ్రాంతి భవనాన్ని నిర్మించనున్నారు. ఈ వ్యయం మొత్తాన్ని భరించడానికి సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(పిజిసిఐ) ముందుకొచ్చింది. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనను సమగ్ర పరిశీలనానంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. విశ్రామ్ సదన్‌ఖి పేరుతో నిర్మితమయ్యే ఈ భవనంలో రోగుల సహాయకుల కోసం మొత్తం 150 పడకలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఆఫీసు కార్యాలయం, రిక్రియేషన్ వసతులు, పంప్ హౌస్, ఓవర్ హెడ్ నీటి ట్యాంకు, జనరేటర్, సోలార్ రూఫ్‌టాప్‌లు ఉంటాయి. నిర్మాణం పూర్తయిన వెంటనే ఈ విశ్రాంతి భవనాన్ని నిర్వహణ నిమిత్తం పిజిసిఐ కర్నూలు సర్వజనాసుపత్రికి బదలాయిస్తుంది. ఎటువంటి లాభాపేక్ష లేకుండా వినియోగదారుల నుంచి స్వల్ప రుసుము వసూలు చేసి భవనాన్ని నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన స్వచ్ఛంద సంస్థకు అప్పగిస్తారు. కర్నూలు సర్వజనాసుపత్రిలో రోగుల సహాయకుల కోసం సరైన వసతుల్లేని మూడు షెడ్లున్నాయి. సరైన భద్రత, పారిశుధ్యం లోపించడంతో పలు ఫిర్యాదులొస్తున్నాయి. ఈ నేపథ్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సియస్ ఆర్) కింద ఒక ఎకరం స్థలంలో విశ్రాంతి భవనాన్ని నిర్మించడానికి ముందుకొచ్చిన పిజిసిఐను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ రోగులకు వసతి కేటాయించడానికి తగు ప్రాధాన్యతలు, లాభాపేక్ష >>2



## చౌటుప్పల్‌లో రోడ్డు ప్రమాదం ఇద్దరు డిఎస్పీలు మృతి


### అడిషనల్ ఎస్పీకి గాయాలు

**విజయవాడ,జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఇద్దరు డీస్పీలు దుర్మరణం పాలయ్యారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురంవద్ద స్కార్పియో వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం పక్క రోడ్డుపై పడగా వేగంగా వచ్చి ఓ లారీ స్కార్పియోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు డీఎస్పీలు చక్రధర్‌రావు, శాంతారావు ప్రాణాలు కోల్పోయారు.వీరిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌కు చెందిన పోలీసులుగా గుర్తించారు. ఈ ఘటనలో ఏఎస్పీ దుర్గాప్రసాద్‌కు గాయాలయ్యాయి. అదేవిధంగా డ్రైవింగ్ చేస్తున్న కానిస్టేబుల్ నర్సింగరావు తీవ్రంగా గాయపడటంతో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి తరలించారు. >>2


## తీరం దాటిన వాయుగుండం

# మరో 4 రోజులు భారీ వర్షాలు

### ఉధృతమవుతున్న గోదావరి, పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ



శనివారం ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి



విజయవాడ కెఎస్ రహదారిలో వర్షం దృశ్యం

**విజయవాడ,జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఇది పశ్చిమ వాయవ్యదిశగా పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంపై దీని ప్రభావం లేనట్లేనని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. వాయుగుండం శనివారం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ గంగా పరీవాహక పశ్చిమబెంగాల్, ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్ వైపు కదలనుంది. శనివారం మధ్యాహ్నం వరకు వాయుగుండం తీవ్రత కొనసాగి, తర్వాత బలహీనపడే అవకాశముంది. రాష్ట్రంలో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్లు అమరావతివాతావరణ కేంద్రం పేర్కొంది.వచ్చే మంగళవారం వరకు మత్స్య >>2



శనివారం డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

# పలువురు మావోయిస్టుల లొంగుబాటు

>> ఆంధ్రప్రదేశ్‌లో ఈ మధ్య కాలంలో ఐదుసార్లు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఈ ఆపరేషన్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు, వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు ఉదయ్, ఏపీ మావోయిస్టు కమిటీ సభ్యులు అరుణ, జగన్, డివిజనల్ మావోయిస్టు కమిటీ కార్యదర్శి రమేశ్ ఉన్నారని గుర్తుచేశారు. అలాగే వీరి నుంచి 8 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు నలభై ఏడుమంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పుకొచ్చారు. విధుల్లో అద్భుత ఫలితాలు సాధించిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. యుజి కేడర్‌లో పనిచేస్తున్న మావోయిస్టులు అందరూ లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. సరెండర్ పాలసీ ప్రకారం మావోయిస్టుల లొంగుబాటుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సహకరిస్తోందని అన్నారు. మావోయిస్టులపై ఉన్న రివార్డ్‌తో పాటు, ఇంటి స్థలం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఇరవై మంది ఏపీ వారు ఉన్నారని గుర్తుచేశారు. అందులో ఆయుధ దళం ఎవరూ లేరని, లొంగిపోయిన వారికి సమాచారం ఉందని చెప్పారు. మావోయిస్టులు తమకు లొంగిపోవడంలో సోషల్ ప్రోగ్రామ్ అని ఇంకా చెప్పడమేదీ సరికాదని ఏపీలో ఎక్కడా ఇప్పుడు మావోయిస్టులు లేరని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో మావోయిస్టులు భాగస్వామ్యం కావాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

## అత్యంత విశ్వసనీయ గ్లోబల్ లీడర్‌గా ప్రధాని మోదీ

>>వరకు 4,077రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలు ఆ రికార్డు సాధించారు. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కుతుంది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది.

# మరో 4 రోజులు భారీ వర్షాలు

>>కారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. భారీ వర్షాలు, వరదలు వచ్చే ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని హోం, విపత్తు నిర్వహణశాఖల మంత్రి వంగలపూడి అనిత అధికారులకు సూచించారు. ఉత్తర కోస్తా పరిధిలోని పోర్టులకు మూడో ప్రమాద హెచ్చరిక, దక్షిణ కోస్తా పోర్టులకు ఒకటో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తీరం వెంట 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని సూచించారు. శనివారం ఉత్తరాంధ్రలో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వానలు పడతాయని వాతావరణ విభాగం అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, పల్నాడు, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. ఉత్తర కోస్తాలోని ఓడరేవుల్లో మూడో నంబరు భద్రతా హెచ్చరిక సూచిక ఎగురవేశారు. వాయుగుండం ఉత్తర ఒడిశా దిశగా రానున్నందున శుక్రవారం రాత్రి ఉత్తరకోస్తా, దక్షిణ ఒడిశాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనాను అనుసరించి శనివారం ఉత్తర కోస్తాలో ఎక్కువచోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గంటకు 4050కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. కాగా, వాయుగుండం తూర్పు భారతం మీదుగా వాయవ్య భారతం వైపు పయనించి బలహీనపడిన తరువాత వచ్చే వారంలో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ నిపుణులు తెలిపారు.నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడం, వాయుగుండం ప్రభావంతో శుక్రవారం కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. అల్లూరి జిల్లా ముంచింగిపట్టులో గరిష్ఠంగా 46 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఉత్తర కోస్తాలోని పలు ప్రాంతాల్లో 10 మి.మీ. కన్నా ఎక్కువ వాన పడింది. శ్రీకాకుళం నుంచి పల్నాడు జిల్లా వరకు ముసురు వాతావరణం నెలకొంది. ఐదారు రోజులుగా కురుస్తున్న వర్షాలతో 17 జిల్లాల్లో వర్షపాతం మెరుగైంది. రాయలసీమలో మాత్రం వాన లోటు కొనసాగుతోంది. ప్రస్తుత వర్షాలతో కోస్తాంధ్రలో వరి నాట్లు, పత్తి, అపరాల వంటల సాగు ఊపందుకుంది. ఇప్పటికే వేసిన ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకున్నాయని రైతులు చెబుతున్నారు.

గోదావరి వరద క్రమంగా పెరుగుతుండటంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పరీవాహక గ్రామాల్లో మళ్లీ అలజడి మొదలయింది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటి మట్టం శుక్రవారం సాయంత్రానికి 10.9 అడుగులు ఉంది. 2,46,347 క్యూసెక్కులను సముద్రంలోకి విడిచిపెట్టారు. వరద ప్రభావిత ప్రాంతాలైన బొబ్బర్లంక, పిచ్చుకలంక, వాడపల్లి లంకల్లోని నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మండల అధికారులకు ఉన్నతాధికారులు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పోశమ్మగండి వద్ద నిన్నటి ఉదయం నుంచి సాయంత్రానికి గోదావరి రెండు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. దర్శనాలను నిలిపివేశారు. గోదావరిలో పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శుక్రవారం సాయంత్రానికి నీటి మట్టం 28.80 మీటర్లకు పెరిగింది. 48 గేట్ల ద్వారా 3 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళ్లింది. గత 46 రోజులుగా గోదావరి నుంచి సముద్రంలోకి 430 టీఎంసీలు వెళ్లినట్లు జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మరో రెండు రోజులు పాటు వరద పెరుగుతుందని 4.50 లక్షల క్యూసెక్కులు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కృష్ణానది పరవళ్లు తొక్కుతోంది. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 1,18,025 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. జలాశయం రెండు రేడియల్ క్రస్ట్‌గేట్లను 10 అడుగుల మేర ఎత్తి స్పిల్ వే ద్వారా 53,856 క్యూసెక్కులు, శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 66,331 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు వదులుతున్నారు. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందంతో ఆ ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడనున్నట్లు హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. ఇలా వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇక ఎగువ ప్రాంతాలు కురుస్తున్న వర్షాలకు మున్నేరు,పాలేరు,వైరా,కట్టలేరు,బీసర ఏర్లు పొంగుతున్నాయి. ఈ వరద నీరు ప్రకాశం బ్యారేజీ చేరుతుంది.దాంతో బ్యారేజీ అన్ని గేట్లు కొంత మేరకు పైకి ఎత్తి నీరు వదులుతున్నారు. ఇబ్రహీంపట్నం సంగమ స్థలి వద్దకు ప్రజలు అనుమతించడం లేదు.భవానీపురంకు బోట్ ట్రావెలింగ్ ఆపేశారు.

**అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి అనిత**

వాయుగుండం, భారీ వర్షాలపై శుక్రవారం తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి అనిత వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఫ్లాష్ ఫ్లడ్స్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి వాయుగుండం ప్రభావ పరిస్థితిని మంత్రి సమీక్షించారు. సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, అధికారులతో మాట్లాడారు. కోస్తాంధ్రలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాద హెచ్చరిక వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని, చెరువులు, కాలువలు, రోడ్లకు పడిన గండ్లను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

గోదావరికి వరద పోటు ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాలకు రెండు రోజులుగా గోదావరి నీటిమట్టం మళ్లీ క్రమక్రమంగా పెరగడం ప్రారంభించింది. ఉప నదులు శబరి, సీలేరు, మంజీర, వర్ధ, ఇంద్రావతి, కొండవాగుల జలాలు కలవడంతో శుక్రవారానికి నీటిమట్టం మరింత పెరిగింది. ప్రాజెక్టులోకి వస్తున్న 2,51,411 క్యూసెక్కుల జలాలను జల వనరుల శాఖ అధికారులు స్పిల్‌వే 48 గేట్ల నుండి దిగువకు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ఎగువన 28.440 మీటర్లు, దిగువన 18.680 మీటర్లు నమోదైనట్టు తెలిపారు. ఎగువన భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 25.80 అడుగులుగా వేదుకోవడంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ముంపు గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 10.90 అడుగులుగా నమోదైంది. కాటన్ బ్యారేజీ ద్వారా 2,46,347 క్యూసెక్కులను సముద్రంలోకి ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద సుమారు 4లక్షల క్యూసెక్కుల వరద రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

# పెట్టుబడులే లక్ష్యం

>> లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు.

**రాష్ట్రంలో పెట్టుబడుల కోసం చర్చలు, సమావేశాలు:** నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కే.షణ్ముగంతో పాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు.

**ఐదు రోజుల పర్యటన...29 కార్యక్రమాలు**

ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్‌టువన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 దయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

# పర్యాటకులకు మాస్టర్ కార్డ్‌లు

>> ముఖ్యమంత్రి చంద్రబాబు గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా మాస్టర్ కార్డ్ ప్రతినిధులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్ లోనూ కార్యకలాపాల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు గత నెల 27న మాస్టర్ కార్డ్ సంస్థ డైరెక్టర్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఇప్పుడు ఆ సంస్థ ప్రతినిధులను రాష్ట్రానికి పంపారని రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వెల్లడించారు.రాష్ట్రంలోపర్యాటకం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది ఇందులో భాగంగా పర్యాటక వనరులైన కొండ ప్రాంతాలు, నదీతీరాలు, సముద్ర తీరాలు, అటవీప్రాంతం, ప్రసిద్ధి చెందిన దేవాలయాలు, కాలువలు, పురాతనమైన కట్టడాలు, సహజ సిద్ధంగా ఏర్పడిన ప్రకృతి వింతలున్న ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. సందర్శకులను ఆకర్షించడమే లక్ష్యంగా వాటిని తీర్చిదిద్దుతోంది. అదేవిధంగా స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతోంది. దీంతో ప్రధాన నగరాల్లో రిసార్ట్‌లు, హోటళ్ల ఏర్పాటుకు పలు ప్రైవేట్ సంస్థలు ముందుకొచ్చాయి. కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి ఆకర్షణీయమైన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఈ క్రమంలో అనేక సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయి. అదేవిధంగా తీర ప్రాంతం రాబోయే రోజుల్లో పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందనుంది. విశాఖనుంచి ఇతర ప్రాంతాలకు పర్యాటక నౌకల ఏర్పాటుకు పలు సంస్థలు ఇప్పటికే అంగీకారం తెలిపాయి. జల క్రీడలు, అడ్వెంచర్ క్రీడలకు సంబంధించి పలువురు పెట్టుబడులు పెట్టనున్నారు. మొదటిసారి కార్వాన్ ప్రవేశపెడుతున్నారు. పర్యాటకులకు వసతితోపాటు పలు సందర్శనీయ ప్రాంతాలకు తీసుకెళ్లేలా కార్వాన్‌లు తీసుకొస్తున్నారు. హోం స్టేకు సంబంధించి సైతం పలు ఒప్పందాలు కుదిరాయి. ఈ క్రమంలోనే తాజాగా ఎలక్ట్రానిక్ చెల్లింపుల్లో పేరొందిన ప్రపంచ టెక్నాలజీ సంస్థ మాస్టర్ కార్డ్ ఏపీలోని పర్యాటక ప్రాంతాలపై ఫోకస్ పెట్టింది. చెల్లింపుల్లో బ్యాంకులు, వ్యాపారులు, ఖాతాదారుల మధ్య ఫెసిలిటేటర్‌గా ఈ సంస్థ వ్యవహరిస్తుంది.

# ఇద్దరు డిఎస్పీలు మృతి

>> ఖైరతాబాద్‌లోని ఇంటెలిజెన్స్ కార్యాలయంలో టెస్ట్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. తర్ఫీదులో భాగంగా తరచూ పర్ఫార్మెన్స్ టెస్టుల్లో డీఎస్పీలు పాల్గొంటున్నారు. వీరి దుర్మరణం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా దుర్ఘటన తనను కలిచి వేసిందన్నారు.వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డిఎస్పీల మృతి బాధాకరమని మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడు తమ,తమ ప్రకటనల్లో పేర్కొన్నారు.

# రూ.14 కోట్లతో విశ్రాంతి భవనం

>> లేకుండా రుసుం నిర్ణయం, వసతి కాలపరిమితి, ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం కాకుండా నివారించడం, రుసుం వసూలు మరియు జమ చేయడం, నిర్వహణ సంస్థ ఎంపికలకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.కర్నూలు సర్వజనాసుపత్రిలో ఇన్‌పేషెంట్ల కోసం 1700 పడకలున్నాయి. ఇందులో 150 క్యాన్సర్ పేషెంట్ల కోసం కేటాయించారు. సగటున ప్రతి రోజూ 90 శాతానికి పైగా రోగులతో నిండుతున్నాయని, ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల అవసరాల కోసం అన్ని వసతులతో కూడిన విశ్రాంతి భవనం అవసరముందని సర్వజనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు తాము పంపిన ప్రతిపాదనను శీఘ్రమే ఆమోదించినందుకు మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అలిపిరి-జూపార్కు బైపాస్ చిరుతల భయం
## వాహనదారులపై దాడి

**తిరుపతి,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలో దారితప్పిన చిరుతపులులు తిరుపతి అలిపిరి-ఎస్వీజూపార్కు ప్రధానరహదారిపై మాటువేసి వాహనదారులపై దాడిచేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ మార్గం అటవీప్రాంతానికి ఆనుకునే ఉండటం,చిరుతలకు అనువైన వాతావరణం ఉన్నట్లు అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. దీంతో శేషాచలం అడవినుండి జనావాసంలోకి వస్తున్న చిరుతలకు ఆహారం కూడా లభిస్తుండటంతో కుక్కలు ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉండటంతో ఇటుగా వచ్చేస్తున్నట్లు సిసికెమెరాల పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి అలిపిరి రోడ్డులో వెళుతున్న ఓ ద్విచక్రవాహనదారుడిపై దాడికి ప్రయత్నించింది. ద్విచక్రవాహనం వెనుకనే ఆ సమయంలో వచ్చిన కారు డ్యాష్‌కెమెరాలో ఈ ఘటన రికార్డయింది. అయితే అదృష్టవశాత్తు దేవుని దయతో ద్విచక్రవాహనదారుడు వేగంగా వెళ్ళడంతో తప్పించుకోవడంతో ప్రాణాలు మిగిలాయి. అలిపిరి మార్గంలో గతంలో టిటిడి ఉద్యోగి రవికుమార్ విదులు ముగించుకుని ఇంటికివెళుతున్న సమయంలో చిరుతపులి దాడిచేయడం, తీవ్రంగా గాయాలతో పరుగులుతీయడంతో తప్పించుకున్నాడు. ఇలా అలిపిరి మార్గం చిరుతల సంచారంతో వాహనదారులకు భయం పట్టుకుంది. శుక్రవారం రాత్రి ఘటనతో అటవీశాఖ సిబ్బంది, జూపార్కు సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆ మార్గంలో సాయంత్రం తరువాత ప్రయాణించే ప్రయాణీకులకు, వాహనదారులకు రక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. గతంలో చిరుత సంచరించిన ప్రాంతాల్లో బోన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎస్వీ జూపార్కు మార్గంలో అరవింద్ కంటి ఆస్పత్రి, సైన్స్ సెంటర్, టాటా క్యాన్సర్ ఆస్పత్రి, హోటళ్ళు ఉండటంతో ఇక్కడకు వచ్చే యాత్రికులు,రోగులు ఆహారం వంటివాటిని పడేస్తుండటంతో చిరుతలు వస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. అలిపిరి-జూపార్కు మార్గంలో రాత్రి సమయంలో ద్విచక్రవాహనాలను నిషేధించాలని నిర్ణయించారు. ఇటీవల చిరుతలు తిరుమల ఘాట్‌రోడ్లపై,కాలినడక మార్గాల్లోనూ సంచరించి భక్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పుడు, అప్పుడు కాదు. తరచుగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులపై చిరుతపులులు దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. దీనికితగ్గట్లు ఇటీవల వర్షాలు కూడా కురిశాయి. ఆహారం కోసం అడవిలో దారితప్పి నడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై ,ఇలా జనవాసాల్లోకి వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది అటవీశాఖ వర్గాల సమాచారం. అటవీప్రాంతానికి, నడకమార్గానికి ఆనుకునే ఉండటంతో చిరుతలు సంచారం ఉంది. అలిపిరి నుండి అరవింద్ కంటి ఆస్పత్రి, చెర్లోపల్లి, పేరూరు,పుదిపట్ల,రిక్షాకాలనీ గ్రామాల ప్రజలు తిరుపతి నుండి ఈ మార్గంలోనే సులభంగా వెళుతుంటారు. అంతేగాక సాయంత్రం వేళల్లో యువతీయువకులు కూడా సంచారం ఉంటుంది. ఈ ప్రాంతాల్లో భక్తుల రక్షణకు చర్యలు తీసుకుంటే తప్ప చిరుతల ప్రమాదంనుంచి భద్రత కల్పించలేరనేది ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి: మాజీ సిఎం జగన్



**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:**2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా వైసిపి అధినేత వైఎస్.జగన్ పేర్కొన్నారు. శనివారం ఎక్స్ వేదికగా జగన్ పోస్టు పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం .. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారు. జీఎస్‌టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్వంత ఆదాయ వృద్ధి కేవలం 3.47 శాతం మాత్రమే ఉండగా, మొత్తం ఆదాయ రసీదులు 6.14 శాతం వఅద్ధి చూపించాయి. అదే సమయంలో అప్పుల వృద్ధి మాత్రం 15.61 శాతంగా నమోదైంది. ఇది ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ పేర్కొన్నారు.



గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును అభినందిస్తున్న మంత్రి నారా లోకేష్. చిత్రంలో గోవా సిఎం ప్రమోద్ సావంత్

# ఎన్ఆర్ఐ భక్తులకు ఇక విఐపి బ్రేక్ దర్శనాలు
## మూడునెలల ముందు ఆన్‌లైన్‌లో స్లాట్స్‌బుకింగ్

**తిరుమల,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:**అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విదేశాల నుండి కూడా భక్తులు రోజువారీగా తిరుమలకు వస్తున్నారు. ప్రస్తుతం ఎన్ఆర్ఐ కోటాక్రింద సుపథం మార్గంలో 300 రూపాయలు ప్రత్యేకప్రవేశ దర్శనాల టిక్కెట్లు నిబంధనల మేరకు టిటిడి జారీచేస్తోంది. ఈ సదుపాయం దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ఎన్ఆర్ఐలు వినియోగించుకునే అవకాశం కల్పించారు.అయితే ఇందుకు భిన్నంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు తెలుగువారు విదేశాల్లో పలు దేశాల్లో స్థిరపడ్డారు. వీరంతా ఆ దేవదేవుడి దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. రోజుకు 25విఐపి బ్రేక్ టిక్కెట్లు జారీని 50వరకు ఇచ్చేందుకు భక్తుల రద్దీని బట్టి టిటిడికి వెసలూబాటు ఉంది. ఈ బ్రేక్ దర్శనాల టిక్కెట్లు 100కు పెంచాలని టిటిడికి సూచనలు చేశారు. ఎన్ఆర్ఐలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సహించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పలువురు ఎన్ఆర్ఐలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విఐపి బ్రేక్ దర్శనాలను పొందాలనుకునే ఎన్ఆర్ఐలు ముందుగా "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఏపిఆర్‌టిఎస్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌కి వెళ్ళి ఉచితంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలి. నమోదు సమయంలో వారు ఉన్న దేశానికి సంబంధించిన వీసా, వర్క్‌పర్మిట్, నివాసధృవపత్రం, డ్రైవింగ్ లైసెన్స్‌వంటి వివరాలు నమోదు చేయాలి. వెబ్‌సైట్‌లో మూడునెలల బ్రేక్ దర్శన స్లాట్స్ కనిపిస్తాయి. ఇందులో ఎన్ఆర్ఐ భక్తులు తమకు కావాల్సిన తేదీలను బుక్‌చేసుకోవచ్చు. టిక్కెట్లు లభించిన భక్తులకు తిరుమలలోని ఏపిఎన్ఆర్‌టిఎస్ పిఆర్ఒ ద్వారా విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు.

# 'ఐ లవ్ యు' చెప్పినా లైంగిక నేరం కాదు..
## ఛత్తీస్‌ఘర్ హైకోర్టు సంచలనతీర్పు

**నయారాయ్‌పూర్,జూలై 26:** యువకుడు ఐ లవ్ యూ చెప్పాడని నిరూపించడానికి ప్రాసిక్యూషన్ వద్ద సాక్ష్యాధారాలు లేవని తెలిపింది. కేసుకు సంబంధించిన అన్ని వాస్తవాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు యువకుడిని నిర్ధోషిగా ప్రకటించింది. ఈ కేసులో రాష్ట్ర హైకోర్టు చేసిన అప్పీల్‌ను తిరస్కరించింది. ఇటీవలే పోక్సో కేసు విషయంలో బాంబే హైకోర్టు ఇలాంటి తీర్పే ఇచ్చింది. తనకు ఐ లవ్ యూ చెప్పి, లైంగికంగా వేధించాడని ఓ మైనర్ 35 ఏళ్ల వ్యక్తిపై ఫిర్యాదు చేసింది. తనను ఆటపట్టిస్తూ ఐ లవ్ యూ చెప్పాడని ఆరోపణలు చేసింది. ఘటన జరిగినపుడు బాలిక మైనర్ కావడం వల్ల సదరు వ్యక్తిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్నారు. విచారణ అనంతరం జిల్లా సెషన్స్ కోర్టు అతడిని నిందితుడిగా పరిగణిస్తూ మూడేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. దీనిపై నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. సుదీర్ఘ విచారణ తర్వాత బాంబే హైకోర్టు నాగ్‌పుర్ బెంచ్‌కు చెందిన జస్టిస్ ఊర్మిళా జోషి ఫాల్కే అతడిని నిర్ధోషిగా ప్రకటించారు. ఐ లవ్ యూ చెప్పడంలో లైంగికఉద్దేశం ఉన్నట్లు నిరూపితం కాలేదని పేర్కొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు వ్యక్తి ఆ అమ్మాయిని తాకాలని గానీ, అసభ్యకరమైన సైగలు చేసి ఆమెను అవమానించట్లు నిరూపణ జరగలేదని వెల్లడించారు. తద్వారా పదేళ్ల న్యాయ పోరాటం తర్వాత ఆ వ్యక్తిని నిర్ధోషిగా ప్రకటిస్తూ బాంబేహైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో అతడికి ఉపశమనం లభించినట్లయింది.

# నాప్రాణాలకు ముప్పు పొంచి ఉంది: తనుశ్రీ దత్తా ఆందోళన

**ముంబయి,జూలై 26:** భారతదేశంలో మీటూ ఉద్యమానికి నాంది పలికిన బాలీవుడ్ నటి తనుశ్రీ దత్తా, గత ఆరేళ్లుగా తన సొంత ఇంట్లోనే వేధింపులకు గురవుతున్నానంటూ చేసిన వ్యాఖ్యలు ఇటీవల వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగోలేకపోయినా కొన్ని రోజుల నుంచి వరుసగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటూనే ఉన్నానని, తాను అందరితోనూ మాట్లాడతానని, కాకపోతే దానికి సమయం పడుతుందని పేర్కొంది. దయచేసి తనను ప్రశాంతంగా ఉండనివ్వాలని ఆమె విజ్ఞప్తి చేసింది. మరో మీడియాతో మాట్లాడుతూ బాలీవుడ్ మాఫియా ముఠా చాలా పెద్దదని, తనకు ముంబయిలో ప్రాణానికి ముప్పు ఉందని సంచలన వ్యాఖ్యలు చేసింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాదిరిగానే తన ప్రాణానికి కూడా ప్రమాదం ఉందని, అతని మాదిరిగానే తనను కూడా హత్య చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించింది. ప్రస్తుతం తనుశ్రీ దత్తా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తనుశ్రీ దత్తా 2018లో బాలీవుడ్ నటుడు నానా పటేకర్‌పై 'మీటూ' ఆరోపణలు చేసి దేశంలో ఈ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచింది. 2008లో హార్న్ ఒకే ప్లీజ్ సినిమా షూటింగ్ సమయంలో నానా పటేకర్ తనను అనుచితంగా స్పృశించారని, కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య, డైరెక్టర్ రాకేష్ సారంగ్, ప్రొడ్యూసర్ సమీ సిద్దిఖీలు ఈ విషయంలో సహకరించారని ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది. అయితే, 2019లో ముంబయి పోలీసులు ఈ ఆరోపణలకు ఆధారాలు లేవని తేల్చి, నానా పటేకర్‌కు క్లీన్ చిట్ ఇచ్చారు. 2025 మార్చిలో ముంబై మేజిస్ట్రేట్ కోర్టు తనుశ్రీ ప్రొటెస్ట్ పిటిషన్‌ను కూడా తిరస్కరించింది. ఆరోపణలు 2008 నాటివి కావడంతో చట్టపరమైన గడువు ముగిసిందని పేర్కొంది.

**ఇటలీలో రోడ్డుపై కూలిన చిన్నవిమానం**

**ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు**

**రోమ్,జూలై 26:** ఇటలీలో ఘోర విమానం ప్రమాదం చోటుచేసుకుంది. ఒక చిన్న విమానం హైవేపై కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. బ్రెసికా సిటీ సమీపంలో ఈ ఘటన జరిగింది. చిన్న తరహా అల్ట్రాలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉన్నట్టుండి రోడ్డుపై కుప్పకూలింది. దీంతో విమానం కూలిన తర్వాత భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఇద్దరు మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. బహుశా విమానం కంట్రోల్ తప్పి ఉంటుందని, ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేద్దామనుకున్న సమయంలో ఆ ఫ్లైట్ నోస్‌డైవ్ చేసి ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వారం - వర్జ్యం

27-07-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
తదియ రా.10.48
మఖ సా.4.27
వర్జ్యం : రా.12.51-2.32
దు.సా.4.54-5.46
శుభసమయం : సా.7.30-8.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**వృషభం:** కాంట్రాక్టులు దక్కించుకొంటారు. సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మిథునం:** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తొలగుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సేవకార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** మీ ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత ఊరట చెందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మకరం:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** సంఘంలో గౌరవం పొందుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** తండ్రి ద్వారా ఆస్తిలాభం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పలుకుబడి పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-07Pg3exHMNWJQE.qxd OK:27-07Pg3exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1



## తృప్తి క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్



తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** పేద మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి, స్వావలంబన సాధించే దిశగా ప్రోత్స హించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం వన్ టౌన్ పంజా సెంటర్ లో తృప్తి క్యాంటీన్ ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎమ్ లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలగా ప్రోత్సహించేందుకు తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 750 క్యాంటీన్లను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే నెల్లూరులో తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే అది దిగ్విజయంగా రోజుకు రూ. 10,000 15,000 వరకు ఆదాయం డ్వాక్రా మహిళలకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 వేల మంది మెప్మా మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దేందుకు మాకు లక్ష్యాన్ని ఇచ్చారని అందులో భాగంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా మహిళలకు తృప్తి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతను అందిస్తున్నామన్నారు. నెల్లూరులో తొలి క్యాంటీన్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. తక్కువ ధరలకే ప్రజలకు భోజనం అందించడంతో పాటు మహిళలకు ఉపాధి కల్పించడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశమన్నారు. పట్టణ ప్రాంతాల్లో 28 లక్షల డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా చేయూతను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల రూ. 10 లక్షలు కంటే ఎక్కువ ఆదాయం వచ్చేలా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ, డ్వాక్రా మహిళల జీవనోపాధులు పెంచేలా కృషి చేస్తున్నామన్నారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ధరలకే ప్రజలకు ఆహారం అందించే లక్ష్యంతో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. నగరంలో మరికొన్ని చోట్ల కూడా అన్న క్యాంటీన్ల మాదిరిగా తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పిస్తామన్నారు. జీఎస్టీ తో కలుపుకుని ప్రాజెక్ట్ వ్యయం రూ. 14,51,400 అవుతుందన్నారు. ఇందులో 75 డ్వాక్రా మహిళలు, 25 సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూర్చుతారన్నారు. ఆదాయం కూడా అదేవిధంగా పొందుతారన్నారు. నలుగురు మహిళా సభ్యులను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి క్యాంటీన్లను అప్పగిస్తారన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్ ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పరోక్షంగా మరికొందరికి కూడా ఉపాధి లభిస్తుందన్నారు.

## రాష్ట్రంలో వారంలో డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను వారంలోపు విడుదల చేస్తామని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య అసోసియేషన్ నాయకులతో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. అసోసియేషన్ నాయకులతో రాష్ట్రసచివాలయంలో గురువారం ఆయన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశ నిర్ణయాలను అసోసియేషన్ నాయకులు మీడియాకు తెలిపారు.

డిగ్రీ కోర్సుల్లో సింగిల్ మేజర్‌లో ఎంచుకొన్న కోర్సులకు వెంటనే ఉత్తర్వులు ఇచ్చి సరళీకృత విధానాలలో అఫిలియేషన్ ప్రక్రియ ముగిస్తామన్నారు. జివో 36 మార్గదర్శకాలు సమీక్ష చేసి రూల్స్ సడలింపు చేస్తామని తెలిపారు. 30 ఏళ్ల రిజిస్టర్ లీజు సబ్మిట్ చేసిన వారికి ఐదేళ్ల గుర్తింపు అమలు చేస్తామని పేర్కొన్నారు. ఫీజులపై సమీక్ష చేస్తామని తెలిపారు. 30శాతం మేనేజ్‌మెంట్ కోటా విధానంపై విద్యాశాఖ మంత్రి తుదినిర్ణయం తీసుకోవాల్సివుందన్నారు. ఆర్‌టిఎఫ్ పెండింగ్ ఫీజులను వచ్చే నెల నుంచి విడతల వారీగా ఇస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, వి చిరంజీవిరావు, రామ్‌గోపాల్ రెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు విజరుభాస్కర్ రెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణజీ, రాజకుమార్ చౌదరి, ఫైనాన్స్ సెక్రటరీ రాజశేఖర్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## అలిపిరిలో హోమం టిక్కెట్లు ఇక ఆన్‌లైన్‌లో!

### - ఆగస్ట్ 1 నుండి జారీకి ఏర్పాట్లు



**తిరుమల,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం సామాన్యభక్తులకు తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణ మందిరంలో రోజువారీగా చేపట్టే శ్రీనివాసదివ్యానుగ్రహహోమం టిక్కెట్లను ఆఫ్‌లైన్‌లో జారీచేసే ప్రక్రియను ఆన్‌లైన్‌లోకి టిటిడి మార్పుచేసింది. ఈ టిక్కెట్లను రోజుకు 50 ఆఫ్‌లైన్‌లో కరెంట్ బుకింగ్ ద్వారా ఉదయం 5గంటలకు జారీచేస్తారు. ఇందుకోసం పెద్దసంఖ్యలో భక్తులు వేకువజామున 1గంట నుండి అలిపిరిలో బారులుతీరి నిలబడి నిరీక్షిస్తారు. 1,600 రూపాయలు చెల్లించి ఇద్దరు గృహస్థ భక్తులు ఈహోమంలో పాల్గొంటే వారికి అదేరోజు తిరుమలలో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్‌లో స్వామివారి దర్శనం కూడా కల్పిస్తారు. ఈ సౌలభ్యంతో ఈ హోమం టిక్కెట్లు పొందేందుకు సామాన్యభక్తులు సుముఖత చూపుతుంటారు. గత టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఈ విధానం అమలుచేయించారు. దీనికి భక్తుల నుండి విశేషస్పందన ఉంది. రోజువారీగా 200 టిక్కెట్లు జారీచేసి హోమంలో భక్తులకు అవకాశం కల్పిస్తారు. ఈ హోమం టిక్కెట్లకు భక్తుల నుండి పెద్దగా డిమాండ్ రావడంతో 150 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో, 50 టిక్కెట్లుమాత్రం ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా చూశారు. ఇప్పుడు అలిపిరి వద్ద ఆఫ్‌లైన్‌లో హోమం టిక్కెట్లకు భక్తులు ఇబ్బందులు పడుతుండటంతో వాటిని కూడా ఆన్‌లైన్‌లోనే జారీచేసేలా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నిర్ణయించారు. ఆఫ్‌లైన్ విధానం రద్దుచేసి వాటిని ఆన్‌లైన్‌లో జారీచేస్తారు. ఆగస్ట్ 1వతేదీ నుండి భక్తులకు ఈ హోమం టిక్కెట్లు 200 మొత్తం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జారీచేస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం టిక్కెట్లను ఆగస్ట్ 1నుండి ఆన్‌లైన్‌లో పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా గతంలో శ్రీవారి భక్తుల కోరిక మేరకు అలిపిరి శ్రీవారి పాదాల వద్ద శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం పొందడానికి సంకల్పం చెప్పుకుని యజ్ఞంలో పాల్గొని హోమం నిర్వహించుకునేలా టిటిడి ఏర్పాట్లు చేసింది. ఈ విశేష హోమంలో గృహస్థభక్తులు 1,600 రూపాయలు చెల్లించి పాల్గొన్నవారికి తిరుమలలో 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తున్నారు.

## పవన్‌పై కేసు వాపస్ ఆర్డర్ ఇవ్వండి - హైకోర్టు

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై రాష్ట్ర ప్రభుత్వం వేసిన పరువు నష్టం కేసు ఉపసంహారణకు గుంటూరు కోర్టు అనుమతినిస్తూ ఇచ్చిన ఉత్తర్వుల సర్టిఫైడ్ కాపీని సమర్పించాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు ఆదేశించారు. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. వలంటీర్ల వల్లే ఆడ పిల్లలు మాయమవుతున్నారని పవన్ కల్యాణ్ 2023లో ఏలూరులో జరిగిన వారాహి యాత్రలో అన్నారని, ఈ వ్యాఖ్యలు ప్రభుత్వ పరువు, ప్రతిష్టకు భంగం చేకూరేలా ఉన్నాయంటూ గతంలోని వైసిపి ప్రభుత్వం క్రిమినల్ కేసు దాఖలు చేయాలని గుంటూరు కోర్టు పిపిని ఆదేశిస్తూ జిఒ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పవన్‌పై ప్రాసిక్యూషన్‌ను ఉప సంహారించుకుంది. ఈ మేరకు పిపి అభ్యర్థనకు గుంటూరు కోర్టు అనుమతినిచ్చింది. ఈ మేరకు నవంబరు 18న వెలువడిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ వలంటీర్ కె సరళ హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు.

## మద్యం కుంభకోణంలో సూత్రధారికీ శిక్ష తప్పదు

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జులై 26, ప్రభాత వార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారికీ శిక్ష తప్పదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడలో శుక్రవారం మీడి యాతో మాట్లాడారు. వైకాపా నాయకులు ప్రజాధనాన్ని దోచుకొని ప్రజారోగ్యంతో ఆటలాడారు.ప్రపంచ చరిత్రలో ఇలాంటి మద్యం కుంభకోణం ఎవ్వరూ చూడలేదు. నాసిరకం మద్యం వల్ల 2020 తర్వాత దీర్ఘకాల కిడ్నీ కేసుల సంఖ్య విపరీతంగా పెరిగింది. కొత్తగా 91 వేల కేసులు వచ్చాయి. కాలేయం దెబ్బతిన్న కేసులు 14వేల నుంచి 29 వేలకు పెరిగాయి. బ్రెయిన్ స్ట్రోక్ కేసులు 2020లో 380 మాత్రమే ఉంటే...2024 నాటికి ' 7,680కి పెరిగాయి. ఈ పరిస్థితికి మద్యమే ప్రధాన కారణం. గత ప్రభుత్వం తెచ్చిన ఎక్సైజ్ పాలసీలోకి గోవిందప్ప ఎందుకు వచ్చారో... ముడుపులు తీసుకుని ప్యాలెస్‌లో ఎవరికి ఇచ్చారో తేలాలి' అని మంత్రి వ్యాఖ్యానించారు. 'అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కాదు...ఆక్వా వ్యాలీ' అంటూ వైకాపా నాయకుడు కేతిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందిస్తూ 'గతంలో కేతిరెడ్డి ఉదయాన్నే వెళ్ళి ఖాళీ స్థలాలు చూసి కబ్జాలు చేసుకునేవారు. ఇప్పుడు ఓడిపోయి... పనీ పాటా లేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రపంచంలో మారు తున్న సాంకే తికను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిపుచ్చు కుంటు న్నాయి. రాష్ట్రానికి రూ.కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. రాజకీయాల కోసం రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసే ప్రయత్నం చేయొద్దు' అని మంత్రి విమర్శించారు. ఆయుష్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం విస్తరించనుంది. ఆ విభాగం బలోపేతానికి వైద్యులతో పాటు వివిధ కేటగిరీల్లో 358 మందిని నియమించాలని నిర్ణయించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు 71 మంది వైద్యులు, ముగ్గురు మానసిక వైద్యులు, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు సహాయకుల పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్య సేవలు-నియామకాల మండలి ద్వారా ఒప్పంద, పొరుగు సేవల పద్ధతిలో వీరిని నియమిస్తారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ళలో ఆయుష్ సేవలకు

రూ.37 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఆ రంగాన్ని నిర్లక్ష్యం చేసింది. 2024-25లో రాష్ట్రానికి కేంద్రం రూ.83 కోట్లు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వ చొరవతో రాష్ట్ర వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.

## ఎపి మద్యం కేసులో హైదరాబాద్‌లో సిట్ సోదాలు

**హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** ఎపిలో సంచలనం రేపిన మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఆ రాష్ట్ర సిట్ పోలీసులు శనివారం నాడు హైదరాబాద్‌లోని పలు చోట్ల సోదాలు చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి సంబంధించి నానాక్‌రాంగూడలో గల కార్యాలయం లో సిట్ అధికారులు నాలుగు గంటల పాటు సోదాలు చేసి, పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు గచ్చిబౌలి, బంజారాహిల్స్‌లో గల భారతీ సిమెంట్స్ కార్యాలయం, బాలాజి గోవిందప్ప కార్యాలయంలోనూ సోదాలు జరిగాయి. నానక్‌రాంగూడలోని చాణక్యకు చెందిన టిగ్రిల్ రెస్టారెంట్‌లోనూ సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. మద్యం కేసులో సిండికేట్ గా వున్న నిందితులు హైదరాబాద్‌లో గతంలో సమావేశాలు నిర్వహించినట్లు తేలడం తో వీరు ఎక్కడ భేటీ అయ్యారనే దానిపై సిట్ అధికారులు ఆరా తీశారు ఏడు అధికారుల బృందంతో వచ్చిన సిట్ బృందం రాత్రి ఎనిమిది గంటల వరకు సోదాలు నిర్వహించింది. సోదాల సమయంలో అక్కడ వున్న సిబ్బందిని ఎక్కడికి వెళ్లకుండా, ఎవరికి ఫోన్లు చేయకుండా సిట్ అధికారులు కట్టడి చేశారు. సిట్ అధికారుల తనిఖీ సమయంలో స్థానిక పోలీసులు వారికి సహకరించారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని వేడుకున్నా :హోంమంత్రి అనిత



**తిరుమల,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరికం పోవాలని, ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి దేవదేవుడు ఆశీస్సులు కలగాలని వేడుకున్నట్లు రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పి4 విధానం అమలుచేయడంతో ఎన్నో పేదకుటుంబాలు బంగారు కుటుంబాలుగా మారుతాయని చెప్పారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆమె విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం సినీనటి నిరోషా, ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ శిలాయ్‌జాకీ, ప్రభుత్వ విప్ శ్రీధర్‌వేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేటి నుంచి సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటన :

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

విజయవాడ. జూలై26, ప్రభాతవార్తప్రతినిధి: "సారథ్యం" పేరుతో ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుడుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వికసిత్ భారత్ కోసం కార్యకర్తలను సారథులుగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో ఈ పర్యటన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన 'సారథ్యం' లోగోను విజయవాడ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లడుతూ తొలి దశ పర్యటన ఈ నెల 27 నుంచి వైఎస్సార్ కడప, 28న నంద్యాల 29న కర్నూలు, 30న అనంతపురం, 31న శ్రీ సత్యసాయి జిల్లాల్లో సాగుతుందన్నారు. రెండో విడత ఊపర్యటన ఆగస్టు 4న పల్నాడు, 5న గుంటూరు, 6న బాపట్ల, 7న ప్రకాశం జిల్లాల్లో....మూడో విడతలో ఆగస్టు 10న అన్నమయ్య, 11న చిత్తూరు, 12న తిరుపతి, 13న పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో సాగుతుందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడంతో పాటు వివిధ రంగాల పెద్దలతో భేటీ కానున్నట్లు వెల్లడించారు.

## కార్గిల్ విజయ్ దివస్ రోజు సైనికుల ధైర్యాన్ని గుర్తు చేసుకుందాం : సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** కార్గిల్ విజయ్ దివస్ రోజు మన సైనికుల ధైర్యాన్ని గుర్తు చేసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడ్డకట్టే శిఖరాలపై వారి విజయం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుం దన్నారు. సైనికుల ధైర్యానికి వందనం చేస్తూ వారసత్వాన్ని గౌరవిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్రపన్నిన పాకిస్థాన్‌కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపింది. 'ఆపరేషన్ విజయ్' పేరిట కార్గిల్ నుంచి యుద్ధ భేరి మోగించి శత్రుసేనలను తరిమి కొట్టింది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్ళు పూర్తయ్యింది.

## రైతుల బాధలు పట్టని మోడీ, బాబు ప్రభుత్వాలు

### కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**తిరుపతి హెల్త్, జూలై 26 ప్రభాతవార్త :** కేంద్రంలో మోదీ , రాష్ట్రంలో బాబు ప్రభుత్వాలు రైతులు బాధలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మిర్చి, పొగాకు, మామిడి, చినీ, పసుపు పండించే రైతులు గిట్టుబాటు ధరలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పండించిన పంటలను కొనేవాడే లేదని ఎద్దేవ చేశారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ఏ సబ్సిడీ రైతులకు అందడం లేదని బాధపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ ఫ్లాప్ అయిందని, వైసీపీకి పట్టిన గతే కూటమికి పడుతుందని జోస్యం చెప్పారు.

## తక్షణమే రోడ్డు నిర్మించక పోతేఆదివాసి దినోత్సవంరోజు పెద్ద ఎత్తున డోలీ యాత్ర చేస్తాం:గిరిజనులు హెచ్చరిక

**పాడేరు,జూలై26,ప్రభాతవార్త:** సాక్షాత్తూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ శంఖు స్థాపన చేసిన రహదారి పనులు ఏడు నెలలు కావస్తున్నా రోడ్డు పను ప్రారంభం కాకపోవడంతో ఆయా గ్రామాల గిరిజనులు గుర్రాలతో సుమారు మూడు కిలోమీటర్లు వినూత్నంగా పాదయాత్ర చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అంతే కాకుండా రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించకపోతే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజు పెద్ద ఎత్తున డోలీలతో నిరసన తెలియజేస్తామని గిరిజనులు హెచ్చరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరిసీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పిన్నకోట. పెద్దకోట. జీనపాడు పంచాయతీ పరిధిలో 11 గ్రామాల్లో గిరిజనులు 2,500 మంది జీవనం సాగిస్తూ ఉన్నారు. ఈ గ్రామాలకు రహదారి సౌకర్యాలు లేవు. అంతే కాకుండా గత ఏడాది డిసెంబర్ 25న బలగరువు నుండి వాజంగి మధ్య ఉప ముఖ్యమంత్రి కొణిదెపవన్ కళ్యాణ్ స్వయంగా కొన్ని కిలోమీటర్లు నడిచి వెళ్లారు.

## అటవీ భూముల్లో రహదారుల నిర్మాణానికి పర్యావరణ అనుమతులు తప్పనిసరి

### - కేంద్ర సాధికార కమిటీ సభ్యుడు చంద్రప్రకాష్ గోయల్



అటవీ అనుమతులపై రాష్ట్ర చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీధర్‌తో కలిసి కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్ సమావేశం

**చిత్తూరు, జులై 26 ప్రభాతవార్త:** ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం అటవీ భూముల ద్వారా వెళితే అటవీ శాఖ నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శనివారం పలమనేరు రిజర్వ్ ఫారెస్ట్, టేకుమంద ఎక్స్‌టెన్షన్‌లో నిర్మిస్తున్న నాలుగు లైన్ల బెంగళూరు-చెన్నై గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే 2వ విడత పనులపై రాష్ట్ర చీఫ్ కన్జర్‌వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీధర్‌తో కలిసి కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, అనంతపురం, తిరుపతి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ యశోదభాయ్ సెల్వం, జిల్లా అటవీశాఖ అధికారి భరణి, ఎన్‌హెచ్‌ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్ మాట్లాడుతూ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టాండింగ్ కమిటీ సూచనలు అనుసరిస్తూ చిత్తూరు అటవీ డివిజన్ పరిధిలోని 7.1 కిమీ రహదారి, రాయల ఎలిఫెంట్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టడంలో భాగంగా వన్యప్రాణులు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రహదారులను నిర్మించాలన్నారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఆదేశాల మేరకు రహదారి వెంబడి అనుకూలించిన ప్రదేశాల్లో చిన్న ప్రాణులు స్వేచ్ఛగా వెళ్ళడానికి అండర్ పాసులు నిర్మించాలన్నారు. అలాగే ప్రతిపాదిత ఎక్స్‌ప్రెస్ హైవేను వన్యప్రాణులు అడ్డంగా దాట కుండా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఏనుగుల కోసం కర్ణాటక అర్టీసీ శాఖ బందీపూర్, నాగర్హహోల్ నేషనల్ పార్కుల్లో అమలు చేసిన యాంత్రిక రైల్వే అడ్డంకి రూపకల్పన విధానం జిల్లాలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

అలాగే రహదారికి కిందివైపుగా చైన్ లింక్ ఫెన్స్ ఏర్పాటు చేయడం ద్వారా చిరుతలు, బ్లాక్ బీర్స్ వంటి వన్యప్రాణులకు అనుకూలంగా వుంటుందన్నారు.

వన్యప్రాణుల కదలిక అధ్యాయనంపై ఎన్‌హెచ్‌ఎఐ నుండి నిధులు సమకూర్చి జిపిఎస్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వినియోగించి ప్రాంతీయ సంస్థలు,

పరిశోధనలు వన్యప్రాణుల సంరక్షణ అధికారి, జిల్లా అటవీ అధికారి ఫీల్డ్ సిబ్బందిని కలుపుకుని ఒక పరిశోధన ప్రాజెక్టును అమలు చేయాలన్నారు.

అలాగే జీవవైవిధ్యంను పరిరక్షించుకోవడానికి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో 10 కిమీలోపు వన్యప్రాణుల సంరక్షణకు తక్షణ స్పందన బృందంను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.

అలాగే రహదారి నిర్మాణంలో భాగంగా అడవులు తరుగుతున్న నేపథ్యంలో అందుకు సమాన స్థలంలో పునఃఅటవీకరణ బాధ్యతలు పక్కాగా చేపట్టాలన్నారు. అలాగే ప్రభావిత గ్రామాల నివాస్తులకు పునరావాస సౌకర్యాలు కల్పించాలన్నారు.

## రైల్వేలో ఘనంగా కార్గిల్ విజయోత్సవ ర్యాలీ



రైల్వే గ్రౌండ్ నుంచి ప్రారంభమైన కార్గిల్ విజయోత్సవ ర్యాలీ

**గుంతకల్లు రైల్వే, జూలై 26,ప్రభాతవార్త** భారత సరిహద్దుల వద్ద వాస్తవ ధీనా రేఖా దాటి మన దేశంలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని, భారత సైనికులు సమర్థవంతంగా పోరాడి తిప్పికొట్టిన "ఆపరేషన్ విజయ్" సందర్భంగా స్థానిక లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే పెవిలియన్ గ్రౌండ్‌లో శనివారం జరిగిన కార్గిల్ దినోత్సవ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 1999లో 80రోజుల పాటు జరిగిన ఈ యుద్ధంలో దాదాపుగా 527మంది వీర సైనికులు ప్రాణాలు అర్పించారన్నారు. రైల్వే గ్రౌండ్, రైల్వే స్టేషన్ రోడ్‌ల మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు దాదాపు 1000మంది విద్యార్థులతో కార్గిల్ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. యుద్ధంలో పాల్గొన్న వీరసైనికులకు పోలీసు వారి సహకారంతో గుంతకల్లు లయన్స్‌క్లబ్ వారు 500మీటర్ల జాతీయ జెండాతో ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వన్ టౌన్ సిఐ మనోహర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు రైల్వే ఖాజాగరీబ్ నవాబ్, సెక్రటరీ యాంకర్ మహేష్ రాజు, కోశాధికారి అనపా బాలాజీ, డిస్టిక్ గవర్నర్ ఇల్లూరు గోపాలకృష్ణ, లయన్‌మెంబర్స్ వేల్పుల రాము, రంగస్వామి, జగన్నాథ్, దినేష్, విజయ్ భాస్కర్, వేల్పూరి రవి లైన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## స్వామిపుష్కరిణి మరమ్మతులు ఆరంభం

**తిరుమల,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో వేలకోట్లతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణిలో మరమ్మతులు చేపట్టే పనులు మొదలయ్యాయి, ఈ పనులు టిటిడి ఇంజనీరింగ్ విభాగం, వాటర్‌వర్క్స్ విభాగం సంయుక్తంగా చేపడుతాయి. తిరుమలేశుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు చేపట్టడంలో భాగంగా ఇప్పటికే స్వామిపుష్కరిణిని తిరుమల తిరుపతి దేవస్థానం మూసివేసింది. ఆగస్ట్ 19వతేదీ వరకు ఈ పనులు సాగుతాయి. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో ఈనెల 20వతేదీ నుండి ఆగస్ట్ 19వరకు నెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేస్తారు. నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు, నీటికొళాయిలు ఏర్పాటు చేశారు.

## తిరుమలలో ఇద్దరు భక్తులు అదృశ్యం

**తిరుమల,జూలై 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఇద్దరు వృద్ధులు తప్పిపోయారు. శనివారం తిరుమల 1టౌన్ పోలీసుకుల ఆయా కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. కృష్ణాజిల్లా అగిరిపల్లిమండలం తోటపల్లికి చెందిన దాసరి వెంకయ్య(74), కంకిపాడు మండలం మద్దూరుకు చెందిన వీరంకి వెంకటస్వామి(49) కుటుంబసభ్యులతో తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం ఈనెల 18వతేదీ సాయంత్రం లడ్డూకౌంటర్ వద్ద దాసరి వెంకయ్య తప్పిపోయాడు. అతనికోసం వెదుకుతున్నసమయంలో వెంకటస్వామి అఖిలాండం వద్ద నుండి పిఎసి 4 సమీపం లోకి వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో శనివారం వారి కుటుంబసభ్యులు తిరుమలకు వచ్చి 1టౌన్ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. 1టౌన్ సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440796769, 9440796771నంబర్లకు తెలియజేయాలని కోరారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc.No. 11021/69/2025/L9 (E-2903506), తేది.24-07-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సూర్య ఎస్టేట్స్ ప్రతినిధి శ్రీ ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి, విజయనగరం జిల్లా, విజయనగరం మండలం, సారిక గ్రామం నందలి సర్వే నంబర్ 224 (LPM-1451) లో ఎకరములు 19.4684 సెంట్లు గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం. 1167/0048/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

27-7Pg6exHMNWJQE.qxd:27-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



# శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధి బృందం




**సత్యవేడు, జూలై 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన 14 మంది వ్యాపార ప్రతినిధుల బృందం శనివారం శ్రీసిటీని సందర్శించింది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బ్రాండెడ్ అథ్లెటిక్, క్యాజువల్ ఫుట్‌వేర్ తయారీ దారు పౌచెన్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్క్స్ లిన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మార్మట్, శ్రీసిటీ తరపు సీనియర్‌వైస్ ప్రెసిడెంట్(మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు. పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శివశంకర్ సమగ్ర ప్రజంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాలపరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌలిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్రప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ తయారీరంగ పరిశ్రమలకు గమ్య స్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్‌కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్‌తో కలసి ప్లాంటు సందర్శించారు.

## సిఎం, డిప్యూటి సీఎంల ఓఎస్‌డిల ఘర్షణ

**న్యూఢిల్లీ,జూలై 26:** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య నెలకొన్న విభేదాలు మరో మలుపు తిరిగాయి. ఇరువురి సహాయక అధికారుల మధ్య ఘర్షణ జరిగింది. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో వారిద్దరూ భౌతికంగా కొట్టుకునే పరిస్థితికి ఉద్రిక్తతలు దారి తీశాయి. అసిస్టెంట్ రెసిడెంట్ కమిషనర్, సీఎం సిద్ధరామయ్య స్పెషల్ డ్యూటీ ఆఫీసర్ (ఎస్డీవో) సీ మోహన్ కుమార్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎస్డీవో హెచ్ ఆంజనేయ మధ్య నెలకొన్న వివాదం తీవ్రమైంది. ఈనెల 22న కర్ణాటక భవన్‌లోని పరిపాలన బ్లాక్‌లో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో షూ తీసి కొడతానని మోహన్ కుమార్ తనను బెదిరించినట్లు ఆంజనేయ ఆరోపించారు. మిగతా అధికారుల ముందు తన పట్ల అసభ్యత, అవమానకరంగా ప్రవర్తించినట్లు విమర్శించారు. కర్ణాటక భవన్ రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కాంగ్లా జమీర్, కర్ణాటక ప్రధాన కార్యదర్శి షాలిని రజనీష్‌కు ఆంజనేయ అధికారికంగా ఫిర్యాదు చేశారు. మోహన్ కుమార్ తనను వేధించడంతోపాటు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, విధులకు పదే పదే అడ్డంకులు సృష్టించారని ఆయన ఆరోపించారు. తనకు ఏదైనా జరిగితే దానికి మోహన్ కుమార్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కర్ణాటక ప్రధాన కార్యదర్శి రజనీష్ అధికారిక విచారణకు ఆదేశించారు. రెసిడెంట్ కమిషనర్ నుంచి నివేదిక కోరారు. మరోవైపు డీకే శివకుమార్ ఎస్డీవో హెచ్ ఆంజనేయ తనపై చేసిన ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఎస్డీవో సీ మోహన్ కుమార్ తిరస్కరించారు. క్రమశిక్షణారాహిత్యం, దుష్ప్రవర్తనకు ఆంజనేయ పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఆంజనేయపై ఇతర సిబ్బంది చేసిన అనేక ఫిర్యాదులను మోహన్ కుమార్ ఉదాహరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో క్రమశిక్షణను అమలు చేసే ప్రయత్నంగా తన ప్రవర్తనను ఆయన సమర్థించుకున్నట్లు తెలిసింది.

# గత ప్రభుత్వం పోలీసులకు కనీస వెసులుబాట్లు కల్పించలేదు : మంత్రి అనిత

**శ్రీకాళహస్తి,జూలై 26 ప్రభాతవార్త** ఐదేళ్ళు రాష్ట్రాన్ని పరిపాలించిన వైకాపా పాలనలో పోలీసులకు కనీస వెసులుబాట్లు కల్పించలేదని రెండేళ్ళుగా ఆ పాపాలకు పరిహారంగా పరిష్కరించుకుంటున్నామని రాష్ట్ర హోం విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శనివారం ఆమె కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. తరువాత జ్ఞాన ప్రసూనాంబ అతిధి గృహం వద్ద మీడియాతో మాట్లాడుతూ పోలీసు శాఖలో సమస్యలున్నాయని అయితే దశల వారిగా పరిష్కరించుకుంటూ వ్యవస్థను చక్కదిద్దుతున్నామని మంత్రి వివరించారు. సిబ్బంది కొరత వాస్తవమే అన్నారు.

దేవాలయాలకు పెరుగుతున్న భక్తులు: తిరుపతిజిల్లాలో ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారని మంత్రి వివరించారు. తిరుమలకు వచ్చే భక్తుల్లో చాలా వరకు తిరుచానూరు, శ్రీకాళహస్తికి వస్తున్నారని మంత్రి చెబుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి శివరాత్రికి ముందు ఇక్కడ సమీక్ష జరిపానని అయితే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుటకు ప్రణాళికా బద్దంగా పోలీసులు శాంతి భద్రతలు పరిరక్షణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన గావించుకుంటూ సదుపాయాలు కల్పిస్తు వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అనిత వివరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుష్టశక్తుల దృష్టి మన రాష్ట్రం మీద పడకూడదని వెంకటేశ్వరస్వామి, అలివేలుమ ంగమ్మ, శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నామని మంత్రి తెలిపారు. ఉత్సవాల విజయవంతగా నిర్వహించుట భాద్యత అన్నారు. పోలీసు వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి పోలీసు స్టేషన్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని అలాగే డ్రోన్లు ఏర్పాటు చేస్తూ నేర నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని అనిత వివరించారు. రాష్ట్రంలో బాధ్యతా యుతమైన పోలీసు వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులు చెంచయ్యనాయుడు, విజయకుమార్‌నాయుడు, కన్నలి ప్రతాప్‌రెడ్డి కాసరం రమేష్, దుర్గా ప్రసాద్, అయ్యప్ప, సుమతిలు పాల్గొన్నారు.

## అవయవదానంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధచూపాలి

### - వైద్య ఉద్యోగుల సంఘ నేత జివివి.ప్రసాద్

**.విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిది:** "అమ్మ ద్వారా జననం.. అవయవదానం ద్వారా పునర్జన్మం!" ఈ సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవయవదానం పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ అభిప్రాయపడ్డారు. శనివారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయమై తాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ను స్వయంగా కలవనున్నానని వెల్లడించారు. తనువు మట్టిలో కలిసినా తన అవయవాలతో మరొకరికి జన్మ నివ్వడమే అవయవదానమని, ఈ సత్కార్యంపై ప్రజలకు అవగాహన కల్పించి, అపోహలను తొలగిస్తే కొన ఊపిరితో వున్నా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టి పునర్జన్మనివ్వచ్చన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పక్కా ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అవయవదాన ప్రచార కార్యక్రమం కోసం జిల్లా కేంద్రాల్లో కో ఆర్డినేటర్ లను నియమించి, వారి పర్యవేక్షణలో అన్ని మండల కేంద్రాలు, ముఖ్యప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా, రాష్ట్రం నలుమూలలా స్వచ్ఛంధ సేవా సంస్థలు పుష్కళంగా వున్నాయని, ప్రాణధానమైన అవయవదానంపై ప్రచారానికి ముందుక ంరావాలని ప్రభుత్వం స్వచంధస ంస్థలకు ఒక్క పిలుపునిస్తే మంచి స్పందన వస్తుందని, సేవాభావంతో పనిచేసేందుకు ఎన్నో సంస్థలు తప్పకుండ ముందుకొస్తాయని ప్రసాద్ అన్నారు. ఎంతో పెద్ద మనస్సుతో అవయవదానానికి స్వచ్ఛంద్ధంగా ముందుకొచ్చే ప్రాణదాతలు మరింతగా పెరగాలంటే ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని అవయవదాత ప్రసాద్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయమై తాను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రిని కలిసి తనకున్న మరిన్ని ఆలోచనలను పంచుకుంటానన్నారు. అదే సందర్భంలో అవయవదాన ప్రచారకర్తగా తాను మంత్రి సమక్షంలో స్వచ్ఛంద్ధంగా బాధ్యతలు స్వీకరిస్తానని ప్రసాద్ వెల్లడించారు. ఆగస్టు 13 ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం నుంచి ఆరోజు ఈ సత్కార్యం గురించిన స్పష్టమైన ప్రకటన వచ్చేలా ప్రయత్నం చేస్తానని ప్రసాద్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణం

**పెంచలకోన (రాపూరు, నెల్లూరు), జూలై 26, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు పోటేత్తిపోయారు. శ్రావణ మాసంలో వచ్చిన తోలి శనివారం కావడంతో స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకోంది. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛ రణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి నిర్వహించారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయ అష్టబంధన మహాసంప్రోక్షణకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**విజయవాడ, జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో అష్టబంధన జీర్ణోద్ధారణ మహాసంప్రోక్షణకు శనివారం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు మృత్సంగ్రహణము, శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. టీటీడీ అనుబంధ ఆలయాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి అష్టబంధన మహా సంప్రోక్షణ చేపట్టడం ఆచారంగా వస్తోంది. ఇందులో భాగంగా జూలై 27వ తేదీ ఉదయం 9 నుండి 12 గంటల వరకు అగ్ని ప్రతిష్ట, సాయంత్రం 6.30 గంటలకు కళాపకర్షణ, ఉక్త హోమములు చేపడతారు. జూలై 28న ఉదయం 9 గం.లకు నవగ్రహారాధన, ప్రధాన హోమములు, సాయంత్రం 6.30 గంటలకు ఉత్క హోమములు, కుంభ రాధనలు, అభి మంత్రణము నిర్వహిస్తారు. జూలై 29వ తేదీన ఉదయం 9 గంటలకు సర్వ శాంతి హోమములు, సాయంత్రం 6.30 సర్వ దోషాపశమనార్ధము సహస్రాహుతి హోమములు నిర్వహించనున్నారు. జూలై 30వ తేదీ ఉదయం 9 గంటలకు అష్టబంధన ద్రవ్యా రాధనము, మహా శాంతి హోమాలు, ఉష్ణ బంధనము, అష్టబంధ ప్రయోగము, సాయంత్రం 4 గంటలకు సర్వ దోషప్రాయశ్చిత్త శాంతి హోమాలు, రాత్రి 7 గంటలకు మహా శాంతి తిరుమంజనము, ధాన్యా ధివాసము, సర్వ దైవత్య హోమము నిర్వహిస్తారు. జూలై 31వ తేదీ ఉదయం 7.30 గంటలకు మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. అనంతరం చిత్త నక్షత్రం, తులాలగ్నంలో ఉదయం 11.25 నుండి మధ్యాహ్నం 12.24 గంటల వరకు కళావాహనం, ప్రథమ కాలార్చన, మహా సంప్రోక్షణ, అక్షతారోహణ, బ్రహ్మ ఘోష తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి.

ఈ కార్యక్రమంలో టీటీడీ కంకణభట్టార్ మురళి కృష్ణ స్వామి అయ్యంగార్, రుత్విక్కులుగా వేదాంతం వేంకట శశి కిరణ్ , అర్చకులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, సూపరింటెండెంట్ ఎమ్.మల్లికార్జున, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి లలిత రమాదేవి పాల్గొన్నారు.

# చర్చల విషయంలో భారత్ తుది నిర్ణయం తీసుకోవాలి, వారి స్పందనకోసం ఎదురుచూస్తున్నాం:పాక్

**న్యూఢిల్లీ, జులై 26:** ఆపరేషన్ సిందూర్ దెబ్బకు కాళ్లబేరానికి వచ్చిన పాకిస్తాన్‌కు తలబిరుసు మాత్రం తగ్గడంలేదు. ఒకవైపు సీమాంతర ఉగ్రవాదానికి కాలుదువ్వుతూనే భారత్‌తో చర్చలకు సిద్ధమంటూ అంతర్జాతీయ వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలిస్తోంది. తాజాగా పాక్ ఉపప్రధాని, విదేశాంగశాఖ మంత్రి ఇషబ్‌దార్ అదే తరహా వ్యాఖ్యలు చేశారు. చర్చల విషయంలో న్యూఢిల్లీ తుది నిర్ణయం తీసుకోవాలని, ఆ దేశ అధికారిక స్పందన కోసం తాము ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. 'వాణిజ్యం, ఆర్థిక సహకారం, ఉగ్రవాదంపై పోరాటం ఇలా ప్రతి అంశంలో భారత్‌తో కలిసి పనిచేసేందుకు పాక్ సిద్ధంగా ఉంది. ఆ చర్చలు అర్థవంతంగా ఉం డాలి' అని మాట్లాడారు. అయితే కశ్మీర్ అంశం, సరిహద్దు భద్రత, ఆర్థిక సంబంధాల్లో ఉన్న ఆందోళనలపై గతంలోని విధివిధానాల ఆధారం గానే చర్చలు ఉండాలని నిబంధనలు పెట్టడం గమనార్హం. పహాల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని హెహబాజ్ షరీఫ్ గతంలో భారత్‌తో శాంతి చర్చల విషయాన్ని ప్రస్తావించారు. చర్చలకు సిద్ధమంటూనే కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జలవివాదం సహా అన్ని సమస్యలపై ఇరు దేశాలు చర్చించాలంటూ షరతు విధించారు. పహాల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'ను అమెరికా ఇటీవల ఉగ్రసంస్థగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై కూడా ఇషబ్‌దార్ మా ట్లాడుతూ 'టిఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించే అధికారం అమెరికాకు ఉంది. దీనిపై మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. వారి ప్రమే యం ఉందనే ఆధారాలు ఉంటే అలా చేయొచ్చు.

# రైతులకు ఎరువుల కొరత రానివ్వొద్దు: సిఎస్ కె.విజయానంద్

### - కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు



**విజయవాడ, జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతులకు ఎక్కడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఆందోళనకు గురిచేస్తే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంప్లెక్స్ ఎరువులు తీసుకుంటేనే డీఏపీ విక్రయిస్తామని పలు ప్రాంతాల్లో వ్యాపారులు నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అటువంటి వారిపై ఈసీ, పీడీ యాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో సీఎస్ విజయానంద్ శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో యూరియా లభ్యత, వర్షాల నేపథ్యంలో చెరువులు, కాలువ గట్లకు గండ్లు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి నిర్వహణపై కలెక్టర్లు, అధికారులకు సీఎస్ పలు సూచనలు చేశారు. రైతులు పంటల అవసరానికి మించి యూరియా అధికంగా వాడుతున్నారని, దీనివల్ల భూమి నిస్సారమవుతుందనే అవగాహనను రైతులకు కల్పించాలని సీఎస్ విజయానంద్ సూచించారు. "రసాయన ఎరువులు ఎక్కువ వినియోగించడం వల్ల భూసారం తగ్గి పంట ఉత్తత్తులపై ప్రభావం పడుతుంది. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలి. రైతులకు అవసరమైన మేర యూరియా అందిస్తాం. భూసారం ప్రకారం శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులోనే రైతులు ఎరువుల వినియోగించేలా చూడాలి. అలాగని యూరియా కొరత ఉందనే అనుమానం రైతుల్లో రేకెత్తకుండా చూడండి. రైతులకు అవసరమైన మేర ఎరువులు అందుబాటులో ఉన్నాయి. యూరియా కొరత ఉందని కొన్ని మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం జరుగుతోంది. ఇటువంటి కథనాలు వచ్చినచోటు కలెక్టర్లు వెంటనే స్పందించి వాస్తవాలను తెలియజేయాలి. తప్పుడు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రతిరోజూ రైతులకు ఎంత సరఫరా చేశాం, ఎంత నిల్వలు ఉన్నాయనే సమాచారాన్ని మీడియా సమావేశం ద్వారా వివరించాలి. గోడౌన్లు, ఎరువుల దుకాణాలను తరచూ కలెక్టర్లు తనిఖీలు చేయాలి. రైతులతో కలెక్టర్లు, అధికారులు మాట్లాడాలి. ప్రతీ రైతు సేవా కేంద్రానికి అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలి. నానో యూరియా వాడకంతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. పీజీఆర్ఎస్ పోర్టల్ నుంచి రైతుల సమస్యలను స్వీకరించాలి" అని సీఎస్ విజయానంద్ అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమృద్ధిగా కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టులకు ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని సీఎస్ విజయానంద్ అధికారులకు సూచించారు. ఉత్తమ నీటి నిర్వహణ విధానాలను అధికారులు తప్పకుండా అమలు చేయాలని అన్నారు. "కోస్తా ప్రాంతంలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. వచ్చిన వరదనీటిని వచ్చినట్లుగానే ముందుగా దిగువకు విడుదల చేయకుండా సాగునీటి కాల్వలకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోకుండా సాధ్యమైనంత వరకు అన్ని ప్రాజెక్టుల్ని నింపాలి. అన్ని సమ్మర్ స్టోరేజ్ చెరువులను నీళ్లతో నింపుకోవాలి. ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్లు నిరంతరం సమన్వయంతో ఉండాలి. నరేగా అధికారులతో సమన్వయం చేసుకుని చెరువుగట్లు, కాల్వల గట్లకు గండ్ల పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి నిర్వహణ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెంచుకునే అవకాశం ఉంది. తుంగభద్ర ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్న నేపథ్యంలో దిగువ ప్రాంతాల ప్రజలతో పాటు, రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో ఉండే ముంపు ప్రాంత ప్రజలను సమస్య తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.

# దుర్గమ్మ సేవకు రిజిస్ట్రేషన్‌లు


దసరా ఉత్సవాలకు సన్నదమవుదాం: ఇఓ వికె శీనా నాయక్

**ఇంద్రకీలాద్రి, జూలై 26, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈ ఏడాది లో జరగబోయే దసరా ఉత్సవాలకు సన్నదమవుదామని ఇఓ వికె శీనా నాయక్ అధికారుల సమావేశంలో అన్నారు. శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత దసరా ఉత్సవాల తీరుతెన్నులు, భక్తులకు ఏర్పాట్లు, భక్తుల సంతృప్తి గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఇఇలు, ఎఇఓలు, అసిస్టెంట్ కమీషనర్. తదితరులు పాల్గొన్నారు. - దుర్గమ్మవారి సేవకు రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం: శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో సేవ చేయడానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఆరంభించినట్లు ఆలయ ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కనకదుర్గమ్మవారి సన్నిధిలో నిస్వార్ధంగా ఉచిత సేవ సేవకులు, భక్తబృందాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి భక్తుల సేవలో వినియోగిస్తామన్నారు. భక్తులకు తాగునీరు అందించడం, ప్రసాద వితరణ, ఉచిత ప్రసాద వితరణ, దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, క్లోక్‌రూం, చెప్పులస్టాండ్, మొబైల్ భద్రపరిచే ప్రదేశం, భక్తుల ఫీడ్‌బ్యాక్ కౌంటర్, లిఫ్ట్‌క్యూ వద్ద, దేవస్థానం బస్‌క్యూ వద్ద, పార్కింగ్, టోల్‌గేట్ వద్ద వాహనాల క్రమబద్ధీకరణ తదితర చోట్ల సేవకులు భక్తబృందాల సేవలు అందించేందుకు వినియోగిస్తామన్నారు. సేవ చేయడానికి వచ్చేసేవకులు దేవస్థానం వెబ్‌సైట్ డబ్ల్యు.డబ్ల్యు.కనకదుర్గమ్మ.ఓఆర్‌జిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.. సేవకులు ఎని ్న రోజులు సేవ చేయాలనే అంశం, వసతి, అన్నప్రసాదం, లాకర్ సౌకర్యం, తాత్కాలిక గుర్తింపుకార్డు, వసతి నుండి దేవస్థానంకు రవాణా సదుపాయం వివరాలు మెసేజ్ ద్వారా అందించేలా పారదర్శకంగా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తిభావంతో అర్హత కలిగిన వ్యక్తులను సేవకు వినియోగిస్తామని ఈఓ తెలిపారు. - నిత్యాన్నదా

నానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,56,000 ల విరాళాని ్న గిద్దలూరుకు చెందిన ఏడూరి శ్రీనివాసరెడ్డి శనివారం అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## 'మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నాం, మహారాష్ట్ర నుంచి ఐటి పార్క్ వెళ్లిపోతోంది.. డిప్యూటీ సిఎం అజిత్ పవార్

**ముంబయి, జులై 26:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. నిర్వహణ లోపం వల్లే హింజెవాడిలోని ఐటి పార్క్ హైదరాబాద్, బెంగళూరుకు తరలిపోతోందంటూ ఆయన మాట్లాడిన మాటలు వైరల్‌గా మారాయి. అజిత్ పవార్ శనివారం ఉదయం పుణె సమీపంలోని పింప్రీ చించ్వాడ్‌లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. స్థానికంగా జరుగుతోన్న పనులను గమనించారు. అక్రమ నిర్మాణాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో అజిత్‌తో స్థానిక సర్పంచి గణేశ్ బంబూల్కర్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై మీడియా ఎదుటే ప్రశ్నించడంతో డిప్యూటి సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నాం. హింజెవాడి నుండి ఐటి పార్క్ వెళ్లిపోతోంది. మహారాష్ట్ర నుంచి బెంగళూరు, హైదరాబాద్ తరలిపోతోంది. కానీ మీకు ఏ పట్టింపు లేదు. ఇంత ఉదయం నేను ఇక్కడికి రావాల్సిన అవసరం ఏముంది? ఇక నాకు ప్రత్యామ్నాయం ఏమీ లేదు. కఠినచర్యలు తీసుకోవడం ఒక్కటే మిగిలిఉంది. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెమెరాలను ఆపండి అంటూ మరోవైపు మీడియా వాళ్లకు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన ఆయన వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వం: మంత్రి కొల్లు రవీంద్ర


గుండేరు డ్రైన్‌ను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, గుండేరు డ్రైన్ వలన పంట పొలాలు మునిగిపోకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మంత్రివర్యులు మచిలీపట్నం మండలంలోని చిన్నాపురం గ్రామంలోని గుండేరు డ్రైన్ లో జెసిబి తో గుర్రపు డెక్క తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నాపురం గ్రామ రైతులు మంత్రి వద్దకు వచ్చి మాట్లాడుతూ గుండేరు డ్రైన్ పై ఉన్న పాత వంతెనను పూర్తిగా తొలగించ లేదని, కొత్త వంతెన కింద క్రాస్ బండలు అలాగే ఉన్నాయని, గుర్రపు డెక్క తొలగించకపోవడం వలన పై నుండి వచ్చే వరద నీరు సరిగా ప్రవహించడం లేదని, గతంలో వరదలు వచ్చి చుట్టుపక్కల గల పంట పొలాలు మునిగిపోయి నష్టపోయామని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం మంత్రివర్యులు వెంటనే స్పందించి మాట్లాడుతూ రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, పాత మంతెనను తొలగించేందుకు 25 లక్షల రూపాయలు ఇదివరకే మంజూరు చేశామని, ఆ నిధులతో దానిని తొలగించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే క్రేన్ వచ్చి వెళ్లిందని రైతులకు వివరించారు. ప్రధాన వంతెన కింద ఉన్న క్రాస్ బండలు కూడా తొలగించేందుకు ఎంత ఖర్చవుతుందో అంచనాలు రూపొందించాలని మంత్రి డ్రైనేజీ ఇంజనీర్లకు సూచించారు ఆ క్రాస్ బండలు తొలగించేందుకు దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు మంత్రికి వివరించారు. గుండు పాలెం, చిన్నాపురం, చిన్న యాదర పెద్ద యాదర గ్రామాల్లో ఉన్న డ్రైన్ లలో ఈ సంవత్సరం రెండుసార్లు పూడికలు, గుర్రపుడెక్కలు తొలగించేందుకు ప్రభుత్వం 42 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ప్రస్తుతం 9 లక్షల రూపాయల వ్యయంతో చిన్నాపురం గుండేరు డ్రైన్ లో పూడికలు, గుర్రపు డెక్కలు తొలగింపు కార్యక్రమం చేపట్టామణి డ్రైనేజీ ఇంజనీర్ మంత్రికి వివరించారు. తదనంతరం మంత్రివర్యులు గుండేరు డ్రైన్ పై ఉన్న కొత్త వంతెన కింద ఉన్న క్రాస్ బండలు తొలగింపుకు తక్షణమే అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని తన వద్దకు రావాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని, జలవనరుల శాఖ కేసి డివిజన్ ఈఈ రవికిరణ్, డి ఈ అపర్ణ, డ్రైనేజీ డిఈ జె.బి. నాయక్, ఏఈలు నజ్మారాణి, హారీష్ మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, కోన నీటి సంఘం అధ్యక్షులు కేశన రమేష్ బాబు, చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పినిశెట్టి నిరంజన్ రావు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బిసి బిల్లు ప్రవేశపెట్టిందే బిజెపి

### మోడీ కేబినెట్‌లో 27 మంది మంత్రులు వారే

### కాంగ్రెస్ హయాంలో బిసి ముఖ్యమంత్రులెందరు?

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 26, ప్రభాతవార్త:** కులగణన ఒక బూటకమని బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు ఎన్ రామచందర్‌రావు ఆరోపించారు. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళ నంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కులగణన చేపట్టి 46శాతం బీసీలు ఉన్నారని తేల్చారని, 42శాతం బీసీలకు రిజర్వే షన్ ప్రకటించి అందులో 10శాతం ముస్లింలుక ఇస్తే బీసీలకే మిగిలింది 32 శాతమేనని కులగణన ఒక బూటకమని విమర్శిం చారు. రేవంత్‌రెడ్డి అధికా రంలోకి వచ్చి 19నెలలు కావస్తున్నా నెట్టెంపాడు, జూరాల ప్రాజెక్టు లను పూర్తి చేయలేదని, పాల మూరు రంగారెడ్డి ఎత్తి పోతల ప్రాజెక్టును పట్టిం చుకోవడం లేదని పేర్కొ న్నారు. పాలమూరు తనకు రాజకీయ బిక్ష పెట్టిందని తన ఆత్మ పాల మూరు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎంత మందిని బిసి ముఖ్య మంత్రులు చేశారో చెప్పాలని, మోడీ కేబినెట్లో 27 మంది బీసి మంత్రులు ఉన్నారని స్పష్టం చేశారు. రేవంత్ కేబినెట్లో కేవలం ఇద్దరు బీసీమంత్రులుకు మాత్రమే అవకాశం కల్పించారని ఆరోపించారు. రాష్ట్రంలో బీసీ హాస్టల్‌లో పిల్లలు చనిపోతున్నా పట్టించు కోవడం లేదని, పురుగుల అన్నం తిని ఆస్పత్రి పాలవుతున్న వారిని అడిగేదిక్కు లేకుండా పోయిం దని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టులను పట్టించు కోకుండా అవార్డుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారని ఆరోపించారు. అంతకుముందు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ జైశ్రీరామ్ అంటూనే గత పార్లమెంటు ఎన్నికల్లో తన ఓటమి కోసం పార్టీలోని కొందరు పనిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన ఆధారాలన్నీ పార్టీ అధిష్టానానికి ఇవ్వడం జరిగిందన్నారు. అంతకముందు డీకే అరుణ వర్సెస్ బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ కార్యకర్తల మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకున్నది. కార్య క్రమంలో జాతీయ శాంతికుమార్‌ను సస్పెండ్ చేయాలంటూ కార్య కర్తలు నినాదాలు చేశారు.

# న్యాయవ్యవస్థకు వికేంద్రీకరణ అవశ్యం

## చీఫ్ జస్టిస్ బిఆర్‌గవాయి

**అమ్రావతి,జూలై 26:** న్యాయాన్ని ప్రజల ముంగిటకు చేర్చాలంటే న్యాయ వ్యవస్థను వికేంద్రీకరించడం అత్యవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) గవాయ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని అమరావతి జిల్లా దర్యాపూర్‌లో నూతన కోర్టు భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాయ మౌలిక సదుపాయాల కమిటీ అధిపతిగా తాను కొత్త తాలూకా, జిల్లా స్థాయి కోర్టుల ఏర్పాటుకు ఒక నమూనాను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనపై పని జరుగుతోందని, కానీ ఎప్పటిలాగే కోర్టులు, ప్రభుత్వంలో ఆలస్యం పరంపరం కొనసాగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు అంతకుముందు పనిచేసిన సీఎంలు కూడా మహారాష్ట్రలో న్యాయ మౌలిక సదుపాయాల పనులకు సానుకూలంగా ఉన్నారని, తగిన నిధులు కూడా సమకూరుస్తున్నారని సీజేఐ పేర్కొన్నారు. ఈ సందర్భంగా



జూనియర్ లాయర్లకు సీజేఐ కీలక సూచనలు చేశారు. కెరీర్‌లో ముందడుగు వేసే ముందు అప్రెంటిస్‌షిప్ చేయాలని సూచించారు. ఆ తర్వాతే సొంత ప్రాక్టీస్ మొదలు పెట్టాలన్నారు. అనుభవం లేకుండా కోర్టులో వాదించి, ఆరు నెలల్లో ఖరీదైన కార్లు కొనాలనుకుంటే సరికాదన్నారు. ఆ ఆలోచనను పునరాలోచించుకోవాలని సూచించారు. న్యాయవాద వృత్తితో వచ్చే స్థాయి, ప్రతిష్ఠ తలకెక్కకూడదని హితవు పలికారు. జూనియర్ లాయర్లు సీనియర్లకు సీటు ఇవ్వకపోవడం తాను చూసినట్లు గుర్తు చేసుకున్నారు. అలాగే, ఒక జూనియర్ న్యాయవాదిని న్యాయమూర్తి మందలించినప్పుడు అతను కోర్టులో స్పృహ తప్పి పడిపోయిన సందర్భాన్ని కూడా చూసినట్లు చెప్పారు. న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తులు, న్యాయవాదులు ఇద్దరూ సమాన భాగస్వాములని పేర్కొన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు ప్రజల పట్ల సేవభావంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అనంతరం దర్యాపూర్‌లో జరిగిన తన తండ్రి ఆర్.ఎస్. గవాయ్ 10వ వర్ధంతిలో సీజేఐ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా కాకుండా, స్థానిక జిల్లా నివాసిగా హాజరైనట్లు సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఆయన తండ్రి, కేరళ, బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. ఈ ఏడాది మేలో సీజేఐ పదవిని చేపట్టిన గవాయ్ అప్పటి నుంచి న్యాయవ్యవస్థ వికేంద్రీకరణ ద్వారానే ప్రజలకు సులభంగా న్యాయం అందుతుందని చెబుతూ వస్తున్నారు.

# జస్టిస్ వర్మ అభిశంసనకు అన్నీ సిద్ధం

## కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు

**న్యూఢిల్లీ,జూలై 26:** అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్న జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించేందుకు సిద్ధం చేసిన ప్రతిపాదనను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. న్యాయవ్యవస్థలో జరుగుతున్న అవినీతిపై పోరాడేందుకు అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చేందుకు అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్మానానికి మద్దతుగా అధికారంలోని కూటమి, ప్రతిపక్ష పార్టీలకు చెందిన 150 మందికి పైగా ఎంపీలు సంతకాలు చేశారని తెలిపారు. ఎటువంటి సందేహం లేకుండా ఉండండి. జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించే ప్రక్రియ లోక్‌సభలో జరుగుతుందని కిరణ్ రిజిజు అన్నారు. మరోవైపు యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తునకు స్పీకర్, ఓం బిర్లా ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాజ్యసభలో ఇటువంటి తీర్మానం



కోసం ప్రతిపక్షాలు సమర్పించిన నోటీసును ఎగువ సభ ఆమోదించలేదని, దిగువ సభలో ఈ ప్రక్రియను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన కరెన్సీ కట్టలు బయటపడటంతో వివాదం మొదలైంది. దీనిపై అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ నోట్ల కట్టలు దొరికింది నిజమేనని పేర్కొంది. దీంతో రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ వర్మకు సూచించారు. అయినా తన పదవికి రాజీనామా చేయడానికి వర్మ నిరాకరించారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి అభిశంసనకు సిఫారసు చేస్తూ ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. యశ్వంత్ వర్మను తొలగించాలని కోరుతూ పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని ఇచ్చారు. తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ జస్టిస్ వర్మ తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. వర్మ పిటిషన్ నుంచి తప్పుకుంటున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. విచారణ కమిటీలో తాను ఉన్నందున దాన్ని మరో బెంచ్‌కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు.

# స్కాట్లాండ్ పర్యటన సొంత గోల్ఫ్ రిసార్టుల ప్రచారం కోసమే

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై విమర్శలు

**వాషింగ్టన్, జులై 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గోల్ఫ్ అంటే ఎంతో ఇష్టం. వీలైనప్పుడల్లా గోల్ఫ్ ఆడుతుంటాడు. అయితే తాజాగా ఆయన స్కాట్లాండ్ పర్యటన విమర్శలకు కారణమైంది. అక్కడ ఆయనకున్న సొంత గోల్ఫ్ రిసార్టుల ప్రచారం కోసమే ఈ పర్యటన చేస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. అయిదు రోజుల పర్యటన కోసం మిలియన్ డాలర్ల ప్రజాధనాన్ని ఖర్చు చేయనున్నట్లు పలు నివేదికలు అంచనావేశాయి. ఆయన వినియోగించే విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్' ప్రయాణానికి గంటకు 2,73,063 డాలర్లు ఖర్చు అవుతుందట. ఇంత మొత్తం వ్యయంతో ఆయన చేపట్టిన స్కాట్లాండ్ పర్యటన విమర్శలకు కేంద్రంగా మారింది. వాస్తవానికి ట్రంప్ బ్రిటన్ పర్యటన సెప్టెంబర్‌లో ఉంది. కానీ అంతకంటే ముందుగానే అయిదురోజుల పర్యటన కోసం స్కాట్లాండ్ చేరుకోవడం గమనార్హం. అక్కడే ఉన్న సొంత గోల్ఫ్ కోర్సు 'టర్న్‌బెరీ'లో ఆటను కూడా మొదలుపెట్టారు. ఇదే సమయంలో అబెర్డీన్ సమీపంలో కొత్తగా ఓ గోల్ఫ్‌కోర్సును ప్రారంభించనున్నారు. దీంతో సొంత వ్యాపారం ప్రమోషన్ కోసమే ట్రంప్ ఈ పర్యటన చేపట్టారని విమర్శలు మొదలయ్యాయి. అయితే



ఇది అధికారిక పర్యటన అని, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్‌తోనూ భేటీ అవుతారని అధికారులు చెబుతున్నారు. ఓవల్ ఆఫీస్ ట్రంప్ అనుబంధ సంస్థగా మారిందని, ఆయన బిల్లులను అమెరికా పన్ను చెల్లింపుదారులు కట్టాల్సి వస్తోందని సిఆర్ఇడబ్ల్యు అనే ఓ స్వచ్ఛంద సంస్థ కార్యకర్త జోర్డాన్ లిబోవిట్జ్ ఆరోపించారు. సొంత గోల్ఫ్ కోర్సుల మార్కెటింగ్ కోసం అధికారాన్ని ఉపయోగించుకుంటున్నారని వైట్‌హౌస్ మాజీ ఉద్యోగి, న్యాయవాది రిచర్డ్ పెయింటర్ మండిపడ్డారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌తో పాటు మెరైన్ వన్, వాహనాలను తరలించడంతో కలిపి ఇలా మొత్తంగా స్కాట్లాండ్ ట్రిప్‌కు 3.8 మిలియన్ డాలర్లు ఖర్చు కానున్నట్లు హఫింగ్టన్ పోస్టు కథనం అంచనా వేసింది. రెండోసారి అధికారం చేపట్టిన ట్రంప్ ఈ ఆరు నెలల్లో అనేకసార్లు గోల్ఫ్ ఆట కోసం తన సమయాన్ని కేటాయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే కనీసం 52 మిలియన్ డాలర్లు ఖర్చుపెట్టినట్లు అంచనా. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో మొత్తంగా 152 మిలియన్ డాలర్ల ప్రజాధనం గోల్ఫ్ ఆడేందుకు ఖర్చు చేశారనే విమర్శలు ఉన్నాయి.

# ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం


## ఢీకొన్న 20 వాహనాలు.. ఒకరు మృతి, 16 మందికి గాయాలు



**ముంబై, జూలై 26:** వాహనాల రద్దీ విపరీతంగా ఉండే ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై పెద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 20 వాహనాలు ఢీకొనగా, ఒకరు మరణించారు. దాదాపు 16 మందికి గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని పుణే జిల్లాలో ఈ ప్రమాద ఘటన జరిగింది. శనివారం సాయంత్రి ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేలోని సొరంగం ప్రవేశద్వారం వద్ద పెద్దప్రమాదం సంభవించింది. హైవేలోని లోనావాలా-ఖండాలా ఘాట్ వద్ద కంటెయినర్ వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. నియంత్రణ కోల్పోయిన ఆ కంటెయినర్ ముందున్న ఒక వాహనాన్ని బలంగా ఢీకొన్నది. దీంతో ముందున్న పలు వాహనాలు వరుసగా ఢీకొన్నాయి. పలు కార్లతోపాటు సుమారు 20 వాహనాలు దెబ్బతిన్నాయి. కాగా, ఈ భారీ ప్రమాదంలో ఒకరు మరణించగా సుమారు 16 మంది గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్‌లలో ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ ఎక్స్‌ప్రెస్‌వేపై పలు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. 5 కిమీ మేర ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. మరోవైపు పోలీసులు, ఎమర్జెన్సీ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ధ్వంసమైన వాహనాలను రోడ్డుపక్కకు తొలగించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు చాలా శ్రమించారు. వాహనాల రద్దీ తగ్గించడానికి ఇతరమార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించారు.కాగా, ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై జరిగిన భారీ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# అంబులెన్స్‌లో రోగిపై సామూహిక లైంగికదాడి

**పాట్నా,జూలై 26:** హోంగార్డు సెలక్షన్ కోసం హాజరైన మహిళ భౌతిక పరీక్షలో స్పృహ కోల్పోయింది. ఆమెను హాస్పిటల్‌కు తరలిస్తుండగా కదులుతున్న అంబులెన్స్‌లో నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఎన్డీయే అధికారంలో ఉన్న బీహార్‌లో ఈ దారుణం జరిగింది. జూలై 24న బోధ్ గయలోని బీహార్ మిలిటరీ పోలీస్ గ్రౌండ్‌లో హోంగార్డుల నియామకం కోసం ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్ట్‌లో పాల్గొన్న 26 ఏళ్ల మహిళ స్పృహ కోల్పోయింది. వెంటనే స్పందించిన అధికారులు అక్కడున్న అంబులెన్స్‌లో ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. కాగా, స్పృహ కోల్పోయిన ఆ మహిళపై కదులుతున్న అంబులెన్స్‌లో నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. హాస్పిటల్‌కు తరలించిన తర్వాత వైద్య సిబ్బంది, పోలీసులకు ఆ మహిళ ఫిర్యాదు చేసింది. ఆమె స్టేట్‌మెంట్ ఆధారంగా బోధ్ గయ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేశారు. ఆధారాల సేకరణకు ఫోరెన్సిక్ బృందాన్ని నియమించారు. మరోవైపు అంబులెన్స్ కదలికలు, హాస్పిటల్‌కు చేరుకున్న సమయానికి సంబంధిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. కదులుతున్న అంబులెన్స్‌లో అపస్మారక స్థితిలో ఉన్న ఆ మహిళపై గ్యాంగ్‌రేప్



జరిగినట్లు నిర్ధారించారు. అంబులెన్స్ డ్రైవర్ వినయ్ కుమార్, టెక్నీషియన్ అజిత్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. పోలీస్ కస్టడీలో ఉన్న వారిద్దరిని ప్రశ్నిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.



# సన్వాలియాసేఠ్‌కు వెండి రివాల్వర్, బుల్లెట్లు కానుకలు

**చిత్తోర్‌ఘర్,జూలై 26:** దేవుళ్లకు బంగారు కిరీటాలు, ఆభరణాలు, డబ్బులు, విలువైన వస్తువులు కానుకలు రావడం సహజం అయితే భగవంతుడికి ఏకంగా వెండి రివాల్వర్, బుల్లెట్ కానుకగా సమర్పించాడు. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రాజస్థాన్, చిత్తోడ్‌గఢ్ జిల్లాలో ప్రసిద్ధ శ్రీ సన్వాలియా సేఠ్ ఆలయం ఉంది. ఇక్కడ శ్రీకృష్ణుడు ప్రధాన దైవం. ఈ ఆలయంలో ఏమైనా కోరుకుంటే, ఆ కోరికలు కచ్చితంగా నెలవేరుతాయని భక్తుల నమ్మకం. ఇలా కోరికలు నెరవేరిన వారు ఈ ఆలయంలో తమ శక్తికొలది కానుకల సమర్పిస్తూ ఉంటారు. అయితే తాజాగా ఓ అజ్ఞాత భక్తుడు దేవునికి వెండి రివాల్వర్, బులెట్ కానుకగా సమర్పించాడు. దీనితో ఇది స్థానికంగా హాట్ టాపిక్ అయ్యింది. దేవునికి ఒక ఆయుధాన్ని సమర్పించడం ఇదే మొదటిసారిని ఆలయ అర్చకులు చెబుతున్నారు. అజ్ఞాత భక్తుడు ఇచ్చిన వెండి రివాల్వర్ దాదాపు 300 గ్రాములు, బుల్లెట్ దాదాపు 190 గ్రాములు ఉంది. ఈ భక్తుడు రెండు వెండి వెల్లుల్లి రెబ్బలను కూడా సమర్పించాడని ఆలయ ఛైర్మన్ జానకీ దాస్ అలియాస్ హజారీ దాస్ వైష్ణవ్ చెప్పారు. దేవునికి కానుకగా సమర్పించిన వెండి రివాల్వర్, బుల్లెట్ ఇదే ఫస్ట్ టైమ్ ఇప్పటి వరకు దేవునికి కానుక ఇచ్చిన వెండి విమానం, ట్రాక్టర్, చేతి సంకెళ్లు వంటి అనేక ప్రత్యేక వస్తువులను చూశాను. కానీ ఒక ఆయుధాన్ని దేవునికి సమర్పించడం ఇదే మొదటిసారి. దీంతో రెండు వెండి వెల్లుల్లి రెబ్బలు కూడా ఇచ్చాడు. దీనిని బట్టి అతను వ్యాపారవేత్తగానీ, రైతు గానీ అయ్యుండవచ్చని భావిస్తున్నా అని ఆలయ పూజారి ఒకరు చెప్పారు. ఎందుకంటే గతేడాది రాజస్థాన్ లో వెల్లుల్లి ధర భారీగా పెరిగింది. బహుశా ఒక రైతు వెల్లుల్లి పండించి, భారీ లాభాలు ఆర్జించి ఉండవచ్చు. అందుకే ఆయన స్వామివారికి వెండి ఆయుధం సమర్పించి ఉండవచ్చని స్థానికులు ఊహిస్తున్నారు. శ్రీ సన్వాలియా సేఠ్ ఆలయానికి వచ్చే భక్తులు వెరైటీ కానుకలు సమర్పించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో భక్తులు వెండితో చేసిన ఇల్లు, పెట్రోల్ పంపు, చేతి సంకెళ్లు, విమానం, ట్రాక్టర్, పది తలల రావణుడి విగ్రహం, ల్యాప్‌టాప్, ఐఫోన్‌లు సమర్పించిన సందర్భాలు ఉన్నాయి. కొందరు భక్తులైతే ఏకంగా పండిన పంటనంతా దేవునికి సమర్పించారు. వెండి పెట్రోల్ పంపు చిత్తోడ్‌గఢ్ నుంచి 40 కి.మీ దూరంలోని మాండ్‌ఫియా గ్రామంలో సన్వాలియా సేఠ్ ఆలయం ఉంది. ఇక్కడ నల్లని రంగులో శ్రీకృష్ణుడు కొలువై ఉన్నాడు. ఇక్కడ శ్రీకృష్ణుడిని సేఠ్ అంటే సంపదకు అధిపతిగా పూజిస్తారు. ఈ ఆలయంలో నిజమైన భక్తితో ప్రార్థిస్తే, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం. అందుకే పూర్ణిమ, ఏకాదశి, జన్మాష్టమి పండుగ సమయాల్లో ఇక్కడకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. సావన్ మాసంలో అయితే భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుంది.

# యుద్ధ విమానానికి ఎదురుగా వెళ్లిన మరో విమానం

## త్రుటిలో తప్పిన పెనుముప్పు

**వాషింగ్టన్, జూలై 26:** సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. లాస్‌ఏంజెలెస్‌లోని హాలీవుడ్ బర్‌బ్యాంక్ విమానాశ్రయం నుంచి శుక్రవారం బయల్దేరిన సౌత్‌వెస్ట్ విమానం గగనతలంలో ప్రయాణిస్తున్న సమయంలో హాకర్ హంటర్ యుద్ధ విమానానికి ఎదురుగా వెళ్లింది. యుద్ధ విమానం రాకను గమనించిన పైలట్లు అకస్మాత్తుగా తమ విమానాన్ని 500 అడుగుల మేర కిందికి దించడంతో ప్రమాదం తప్పింది. అయితే విమానాన్ని కిందకు దించడంలో వచ్చిన కుదుపుల వల్ల విమానంలోని ఇద్దరు సహాయకులకు గాయాలైనట్లు ఎయిర్‌లైన్స్ అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన




రాడార్ వీడియోను ప్రముఖ విమాన ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీడియోలో యుద్ధ విమానం ఎదురుగా వస్తుండడాన్ని గమనించిన పైలట్లు కేవలం సెకన్ల వ్యవధిలో విమానాన్ని 14,100 అడుగుల నుంచి 13,625 అడుగుల మేర కిందకు దించినట్లు చూపిస్తోంది. రెండు విమానాలు ఒకదానికొకటి దగ్గరగా వచ్చినప్పుడు ఎయిర్ ట్రాఫిక్ అలర్ట్, కొలిషన్ అవాయిడెన్స్ సిస్టమ్ (టిసిఎఎస్) ద్వారా హెచ్చరికను జారీ చేయడంతో పైలట్లు వేగంగా స్పందించగలిగినట్లు అధికారులు పేర్కొన్నారు. తర్వాత విమానాన్ని తన గమ్యస్థానంలో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇటీవల ఇలాగే మిన్నియాపోలిస్ నుంచి మైనట్‌కు వెళ్తున్న డెల్టా ఎయిర్‌లైన్స్ విమానం, బి-52 బాంబర్ యుద్ధ విమానాన్ని ఢీకొనబోయింది. వెంటనే స్పందించిన పైలట్లు విమానాన్ని వేగంగా మరోవైపునకు తిప్పడంతో ప్రమాదం తప్పింది. అయితే యుద్ధ విమానం తమకు ఎదురుగా వస్తున్నట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి స్పష్టమైన ఆదేశాలు రాలేదని డెల్టా విమాన పైలట్ పేర్కొన్నారు.

# యుఎస్ వీసా, పౌరసత్వ పరీక్షలు మరింత కఠినతరం




**వాషింగ్టన్, జూలై 26:** అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసల అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. వీసా, పౌరసత్వ విధానాలు మరింత కఠినతరం చేసేదిశగా కొత్త ఆలోచనలు చేస్తూనే ఉన్నారు. తమ ప్రభుత్వం నైపుణ్యం కలిగిన కార్మికుల కోసం వీసా వ్యవస్థలో మార్పులు చేయనుందని యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ నూతన అధ్యక్షుడు జోసెఫ్ ఎడ్లో ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. అమెరికా పౌరసత్వం కోసం నిర్వహించే పరీక్షలు మరింత క్లిష్టంగా మార్చాలనే యోచనలో ఉన్నట్లు చెప్పారు. 'ప్రస్తుతం నిర్వహిస్తోన్న పరీక్షలు ఏమంత కఠినంగా లేవు. టెస్టుల్లో బట్టీపట్టి అప్పగించే సమాధానాలు ఉంటున్నాయి. యుఎస్ ఆర్థిక వ్యవస్థ కోసం హెచ్-1బి వీసాను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై పునరాలోచన చేస్తున్నాం' అని ఎడ్లో పేర్కొన్నారు. ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడే దీన్ని సంస్కరించే ప్రయత్నాలు చేపట్టారు. అయితే తర్వాత అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జోబైడెన్ ఆ నిర్ణయాన్ని ఉపసంహరించారు. అమెరికాలో కొత్త ప్రభుత్వం వలసదారులపై కఠినవైఖరి అనుసరిస్తోంది. వీసాల జారీ కోసం 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. వీసా పొందిన తర్వాత కూడా నిబంధనలు పాటించకపోతే 'బహిష్కరణ ముప్పు' తప్పదని హెచ్చరించింది.

# కాల్పుల విరమణకు కంబోడియా పిలుపు

## కంబోడియాలో 13 మంది, థాయ్‌లాండ్‌లో 15 మంది మృతి

### ఐక్యరాజ్య సమితిలో వాడివేడిగా చర్చ

**బ్యాంకాక్, జూలై 26:** థాయ్‌లాండ్- కంబోడియా మధ్య సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో కంబోడియా తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. కంబోడియా తక్షణ, బేషరతు కాల్పుల విరమణను కోరుతోందని, దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం చూస్తోందని ఆ దేశ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘర్షణలు ప్రాథమికంగా ప్రియో విహార్, ప్రసాత్ తా, మ్యూన్ థామ్ దేవాలయాల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి. ఇరు దేశాలు పరస్పరం రాకెట్లు, ఫిరంగి దాడులు చేసుకున్నాయి. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ఈ ఘర్షణలపై చర్చ జరగ్గా.. కంబోడియా విచక్షణారహిత, అమానవీయ దాడులు చేసిందని థాయ్‌లాండ్ ఆరోపించింది. అయితే, కంబోడియా



రాయబారి థాయ్‌లాండ్ వాదనను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. తాము సంయమనం పాటిస్తున్నామని, దౌత్య మార్గాల ద్వారానే సమస్య పరిష్కారం కావాలి కోరుకుంటున్నామని నొక్కి చెప్పారు. ఘర్షణల కారణంగా కంబోడియాలో ఎనిమిది మంది సైనికులుసహా కనీసం 13 మంది మరణించారు. 35,000 మందికిపైగా ప్రజలు తమ ఇళ్లను వదిలి వెళ్లవలసి వచ్చింది. థాయ్‌లాండ్‌లో 15 మంది మరణించారు. 46 మంది గాయపడ్డారు. సరిహద్దు ప్రాంతాల నుంచి 1,38,000 మందికిపైగా ప్రజలను తరలించారు.

# భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్రకు బ్రేక్




**డెహ్రాడూన్,జూలై 26:** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు సంభవించాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. అనేక జిల్లాల్లో జనజీవనం స్తంభించిపోయింది. ఈ వర్షాలు, వరదల కారణంగా చార్‌ధామ్ యాత్రకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడటంతో కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. రుద్రప్రయాగలో శనివారం తెల్లవారుజామున 3:30గంటల ప్రాంతంలో గౌరీకుండ్ నుంచి కేదార్‌నాథ్‌కు వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి దీంతో అధికారులు ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. దీంతో కేదార్‌నాథ్ యాత్రకు తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఆ మార్గంలో రహదారిని క్లియర్ చేసే పనులు కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున నుంచి కొండచరియలు విరిగిపడటం వల్ల ఈ ప్రాంతంలో తొమ్మిది రోడ్లు మూసుకు పోయాయి.

## సంక్షిప్తంగా..

### డబ్లిన్‌లో భారతీయునిపై జాత్యహంకార దాడి

**డబ్లిన్,జూలై 26:** ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లోని టాలాట్ ప్రాంతంలో ఈ నెల 19న సాయంత్రం జరిగిన జాత్యహంకార దాడి అక్కడి భారతీయ సమాజంలో తీవ్ర భయాందోళనలను రేకెత్తించింది. అమెజాన్ ఉద్యోగి అయిన ఒక భారతీయుడి(40)పై టీనేజర్ల గుంపు కత్తులతో విచక్షణారహితంగా దాడిచేసింది. ఈ ఘటన తర్వాత దక్ష్ అనే భారతీయుడు సోషల్ మీడియాలో 'ఐర్లాండ్ ఇక సురక్షితం కాదు, ఇక్కడికి రాకండి' అని హెచ్చరిస్తూ చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఈ నెల 19న సాయంత్రం 6 గంటల సమయంలో టాలాట్‌లోని పార్క్‌హిల్ రోడ్డులో ఈ దాడి జరిగింది. బాధితుడు ఐర్లాండ్‌కు వచ్చి కేవలం మూడు వారాలు మాత్రమే అవుతోంది.



ఈ దాడిలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. రక్తస్రావంతో రోడ్డుపై పడి వున్న అతడిని చూసిన స్థానిక మహిళ జెన్నిఫర్ ముర్రే అంబులెన్స్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఇది కచ్చితంగా జాత్యహంకార దాడేనని ముర్రే పేర్కొన్నారు. బాధితుడు టాలాట్ యూనివర్సిటీ ఆసుపత్రిలో చికిత్స పొంది, ఆది వారం ఉదయం డిశ్చార్జ్ అయ్యాడు. ఈ ఘటనను గార్డా (ఐరిష్ పోలీసులు) హేట్ క్రైమ్‌గా దర్యాప్తు చేస్తోంది.


### బాలివుడ్ నిర్మాతపై సీరియల్ నటి దాడి



**ముంబయి,జూలై 26:** బాలీవుడ్ నిర్మాత కరణ్ సింగ్ చౌహాన్ పై సీరియల్ నటి రుచి గుజ్జర్ దాడి చేసింది. కరణ్ సింగ్ నిర్మించిన 'సో లాంగ్ వ్యాలీ'చిత్రం స్క్రీనింగ్ సమయంలోనే ఈ దాడి జరగడం గమనార్హం. మీడియా ప్రతినిధుల సమక్షంలో రుచి గుజ్జర్ ఆయనపైకి చెప్పు విసిరింది. తనను మోసం చేశాడని, సహ నిర్మాతగా తీసుకుంటానని రూ.24లక్షలు కాజేశాడని రుచి ఆరోపించింది. దీనికి సంబంధించి చౌహాన్ పై మోసం, నమ్మకద్రోహం, బెదిరింపుల కేసు పెట్టానని తెలిపింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రుచి గుజ్జర్ తెలిపిన వివరాల ప్రకారం కరణ్ సింగ్ చౌహాన్ ఓ టీవీ సీరియల్ నిర్మిద్దామని ప్రతిపాదించగా తాను రూ.24 లక్షలు ఇచ్చానని చెప్పింది. అయితే, రోజులు గడుస్తున్నా ఈ ప్రాజెక్టు పట్టాలెక్కక పోవడంతో తాను కరణ్‌ను నిలదీయగా సాకులు చెప్పి తప్పించుకున్నాడని ఆరోపించింది. దీంతో తన డబ్బు తిరిగివ్వాలని కోరగా బెదిరింపులకు దిగాడని రుచి తెలిపింది. ఈ క్రమంలోనే 'సో లాంగ్ వ్యాలీ' మూవీ స్క్రీనింగ్ సమయంలో నిరసన తెలిపేందుకు వచ్చినట్లు రుచి గుజ్జర్ వివరించింది. ఈ వివాదం నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని రుచి గుజ్జర్‌ను అక్కడి నుంచి తీసుకెళ్లారు. కరణ్ సింగ్‌పై నమోదైన కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### కార్గిల్ అమరవీరులకు ప్రధాని, రాష్ట్రపతి సంతాపం

**న్యూఢిల్లీ,జూలై 26:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, యుద్ధంలో ధైర్యసాహసాలతో పోరాడిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అదే సమయంలో భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించి విడుదల చేసింది. అమరవీరుల ధైర్యం, త్యాగం, దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందంటూ రాసుకొచ్చింది.జవాన్లు చేసిన త్యాగాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని మోదీ తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. మన దేశాన్ని రక్షించడం కోసం అత్యంత కఠినమైన భూభాగాల్లో అసాధారణ



ధైర్యం, దృఢ సంకల్పంతో పోరాడి ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నా. కార్గిల్ యుద్ధంలో వారి త్యాగం మన సాయుధ దళాల సంకల్పానికి నిదర్శనం. వారికి ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పోస్ట్ చేశారు. కార్గిల్‌లో మాతృభూమిని ధైర్యంగా రక్షించిన అమరవీరుల త్యాగానికి నమస్కరిస్తున్నట్లు మల్లికార్జున ఖర్గే పోస్టుచేశారు. త్రివిధదళాలకు, కార్గిల్ అమరవీరుల కుటుంబసభ్యులకు కార్గిల్ దివస్ శుభాకాంక్షలు తెలిపారు.అయితే 1999 మేజులైలో భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగింది.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/26/2025 11:53 PM Page 1



# పి4 పనులు సమర్థవంతంగా చేపట్టాలి.. ఆధార్ నమోదు వేగవంతం చేయండి

– గృహనిర్మాణాలపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జూలై 26, ప్రభాతవార్త**

పి4 పనులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పి4, ఆధార్ డ్రైవ్ స్టేటస్, స్వర్ణ ఆంధ్ర, గృహనిర్మాణాలు, ఆది కర్మయోగి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ నమోదు వేగవంతం చేయాలని,గృహనిర్మాణాలపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గం స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారులకు నియమించడం జరిగిందన్నారు. సోమవారం నుండి జిల్లాలో పి4 విజన్ యాక్షన్ యూనిట్ పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. ప్రతి శనివారం సాయంత్రం రివ్యూ సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి వారానికి ఒక్క రోజు మండలంలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను గుర్తించాలని సూచించారు. పి4 కి సంబంధించి సోమవారం 11.00 గంటలకి పత్రికా సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ లతో అన్నారు. జిల్లాలో సుమారు 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారంతా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. బంగారు కుటుంబాల దత్తతపై అవగాహన కల్పించాలన్నారు. మార్గదర్శి నమోదు పెద్ద ఎత్తున జరిగేలా అందరు సహకరించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. విద్యా, వైద్యం, రహదారులు, జీవన ప్రమాణాలు మార్గాలుగా తీసుకోవాలన్నారు. పనులకు గ్రామ స్థాయి నుండి ప్రణాళికలు సిద్ధం చేసు కోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో పి4 సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ ఒక కుటుంబానికి సోమవారం దత్తత తీసుకోవడం హర్షదాయకమన్నారు. ఆధార్ నమోదు మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ అన్నారు. అందుకు సంబంధించి ఆధార్ కిట్లు అందజేయడం జరిగిందన్నారు. ఆధార్ నమోదు కోసం ప్రణాళికలు రూపొందించుకొని నమోదు వేగవంతం చేయాలన్నారు. టార్గెట్స్ నిర్దేశించుకొని టార్గెట్స్ అధిగమించాలని సూచించారు. గృహ నిర్మాణాల పురోగతి వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే వారికి సంబంధిత డబ్బు అందజేయడం జరుగుతుందని అన్నారు. నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆది కర్మయోగి అన్నది సర్వే కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఆది కర్మయోగి నిర్వహణపై ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ముందుగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని పనుల పురోగతి పరిశీలించాలన్నారు. మండల, శాఖల వారీగా ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించి తరువాత యాక్టివిటీ నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు ప్రణాళిక రూపొందించి మరింత మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, రంపచోడవరం పిఓ కె. సింహాచలం, చింతూరు పిఓ అపూర్వ భారతి, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ హాజరైయ్యారు. కలెక్టరేట్ విసి హాలు నుండి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.లోకేష్, డ్వామా పిడి డా.విద్యాసాగర్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, సిపిఓ పి.వి.ఎల్.ప్రసాద్, పంచాయతీ రాజ్, పరిశ్రమల శాఖ, ట్రెజరీ సంబంధిత శాఖల అధికారులు, నియోజకవర్గ నోడల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు, వికలాంగులకు రేషన్ సరుకులు డోర్ డెలివరీ

**చింతపల్లి జూలై 26 ప్రభాతవార్త**

మండలంలోని తాజంకి డి.ఆర్. డిపోలో వృద్ధులు ,వికలాంగులకు ఇంటి ఇంటికి బియ్యం, సరుకులను సేల్స్ మాన్ శెట్టి చిన్నబ్బాయి తన సహచరులతో పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం నిత్యవసర సరుకులను డిఆర్ డిపోల ద్వారా వృద్ధులకు, వికలాంగులకు ఇంటికి వెళ్లి పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆగస్టునెలలో పంపిణీ చేయవలసిన నిత్యవసర సరుకులను ముందస్తుగా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులను పంపిణీ చేశారు. డిపో పరిధిలోని వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు రేషన్ సరుకులను పంపిణీ చేసినట్లు సేల్స్ మాన్ తెలిపారు. డిపో కు రాలేని వారికి ఈ డోర్ డెలివరీ ద్వారా నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 1 నుండి 15వ తేదీ వరకు నిత్యవసర సరుకులను డిఆర్ డిపోలో యధా విధిగా అందించడం జరుగుతుందని అన్నారు. నిత్యవసరాల సరుకుల పంపిణీలో భాగంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మానవతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గిరిజన రైతాంగం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టండి

– ఉద్యాన వన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త శెట్టి బిందు

**చింతపల్లి, జూలై 26, ప్రభాతవార్త**

మన్యంలోని గిరిజన రైతాంగం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఉద్యానవన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త సైంటిస్ట్ శక్తి బిందు అన్నారు. శనివారం స్థానిక పరిశోధనా స్థానంలో మూడు రోజుల నుండి జరుగుతున్న ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆమె హాజరై మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యకర పంటలు దిగుబడికి జీవ, ఘనామృతా లతో కూడిన ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరమన్నారు. ఈ పంటలను రైతులు సాగు చేయడానికి అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలను తినడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఏవో మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఈ ప్రకృతి వ్యవసాయంపై వినూత్న పద్ధతులు ఆదాయ రీతిలో శ్రీవారి తదితర పంటల విధివిధానాలను వివరించడంతో పాటు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు కుమార్ బాబు, బాబూజీ, చింతపల్లి యూనిట్ ఇన్చార్జి కొర్ర మోహన్, మానిటర్ రాజబాబు, వెంకట్ సింహాచలం, జీకే వీధి, కొయ్యూరు మండలాల వ్యవసాయ ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.



## దేవాపురం ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ అల్లంగి చిన్నమ్మలు అనారోగ్యంతో మృతి

**పాడేరు, జూలై 26, ప్రభాతవార్త**


పాడేరు మండలం దేవాపురం పంచాయతీ సర్పంచ్ గా ఎంపీటీసీగా పదవులు నిర్వహించి మారుమూల ప్రాంతమైన దేవాపురం మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం వైద్య విద్య సౌకర్యాల కొరకు కృషి చేసినటువంటి అల్లంగి చిన్నమ్మలు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అల్లంగి చిన్నమ్మలు ను కడసారి చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు,కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు హాజరై అల్లంగి చిన్నమ్మలు ఘనంగా నివాళులు అర్పించారు.అల్లంగి చిన్నమ్మలు పార్థివ దేహాన్నిదేవాపురం గ్రామంలో అంతక్రి యలు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది చేరుకున్నారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె చేసినటువంటి సేవలు గురించి కొనియాడారు.



## కొట్లగరువు గెడ్డలోకి దూసుకు వెళ్లిన లారీబోల్తా

**పాడేరు, జూలై 26, ప్రభాతవార్త**

పాడేరు మండలం కొట్లగరువు మలుపు వద్ద ప్రైవేటు లారీ అదుపు తప్పి గెడ్డలోకి దుసుకుపోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్,క్లీనర్ లకు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయట పడ్డారు. శుక్ర వారం పాడేరు నుంచి ఖాళీగా మైదానం ప్రాం తానికి వుతున్న లారీ పాడేరు విశాఖ ప్రధాన ఘాట్ రహదారి పాడేరు కు సమీపంలో ఉన్న కోట్లగరువు మలుపు వద్ద అదుపు తప్పి గెడ్డలోకి దూసుకు పోయి బోల్తా పడింది. ప్రమాద సమయంలో డ్రైవర్తోక్లీనర్ ఉండగా ఎవరికీ ఎటువంటి గాయాలు తగలకుండా సురక్షితంగా బయటపడ్డారు.





## క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీలతో పనిచేయండి

- ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి
- పెండింగ్ కేసులను తక్షణం పరిష్కరించండి
- ఎంవిపి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ శంఖబ్రత

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

నగరంలోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవడానికి స్వయంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి స్వయంగా రంగంలోకి దిగారు ..శనివారం ఎంవిపి పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. స్టేషన్ జనరల్ డైరీ లో తన విజిటింగ్ హవర్స్ ను నోట్ చేసారు. విధుల్లో ప్రతీ ఒక్కరు క్రమశిక్షణ, నిబద్ధత,



నిజాయితీలతో పని చేయాలనీ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. కేసులను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు , సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. బ్లూ కోట్స్, ట్రాకోట్స్ పని తీరు పరిశీలించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక చర్యలూ జరగకుండా పోలీసింగ్ చేయాలన్నారు. క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్ కు ఎంతో ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలన్నారు. గంజాయి రవాణా దారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియ జేశారు . ప్రజలందరూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎటువంటి సమాచారం తెలిసినా తెలియజేయమని చెప్పారు. ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా సమాచారం ఇవ్వమని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## ఎస్సి,ఎస్టి ప్రత్యేక కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసీక్యూటర్ బత్తి రాజశేఖర్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

ఎస్సి ఎస్టి ప్రత్యేక కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసీక్యూటర్ ఇంచార్జిగా బత్తి రాజశేఖర్ శనివారం ఛార్జ్ తీసుకున్నారు. రాజశేఖర్ ఎస్సి, ఎస్టి ప్రేత్యేక అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ ఉన్నారు. పదవీకాలం పూర్తయిన అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్లను తొలగిస్తూ రాష్ట్ర న్యాయ వ్యవహారాల శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖలోని ఎస్ఎస్సి కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి వి ఆర్ మూర్తి మహిళా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రంధి శ్రీనివాస్ కుటుంబ న్యాయస్థానం పబ్లిక్ ప్రాసెక్యూటర్ నీలాపు శకుంతలను పదవి కాలం పూర్తవడంతో వారి పోస్టులను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వీరు స్థానంలో త్వరలోనే కొత్తవారిని భర్తీ చేస్తామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



## వృద్ధురాలు అదృశ్యం



**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

టూటౌన్ పోలీస్ స్టేషన్లో వృద్ధురాలు మిస్సింగ్ కేసు నమోదైంది.. పోలీసుల సమాచారం మేరకు ఝార్ఖండ్‌కు చెందిన షషి అనే మహిళా తన కుమారుడు చదువు నిమిత్తమోల్డ్ పోస్ట్ దరి ఓ హాస్టల్ లో ఉంది చదువుతున్నాడు. ఈ మేరకు ఈనెల 24వ తేదీన ఆమె తన అమ్మ సిబిరియా టెట్ (74) తో కలిసి విశాఖ వచ్చి టూటౌన్ పరిదిలోని ఓ హోటల్ లో బస చేసారు.. ఈ మేరకు మరుసటి రోజు హోటల్ రూమ్ లో వాళ్ళ అమ్మ కనిపించకుండా పోయింది .. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా టూటౌన్ సిఐ ఎర్రం నాయుడు నేతృత్వంలోని మిస్సింగ్ కేసు నమోదు చేసి ఏఎస్సై దేవేళ్ళ దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధ్యాయురాలకు అభినందనలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులతో పాటు ఎరుపు రంగుల బెలూన్లతో చూడ టానికి ముచ్చటగా ఉండేటట్టు ఆంగ్లంపై పద్యాలు స్లొగన్స్ తర్ఫీదు ఇచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయిని కే. సునీతను అభినందించారు. ఈ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యవస్థాపకులు ఆంగ్ల ఉపాధ్యా యుడు వై వి రమణ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్లంపై సులభమైన రీతిలో ఇంగ్లీష్ నేర్చుకునే విధానము ఆంగ్లంపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం, ఎన్, బి ప్రసాద్, ఎన్. సాంబ శివరావు, సునీత, ప్రసన్న కుమారి పద్మ, పద్మ, శర్మ, మణికుమార్, రజిని, గ్రంథాలయ అధికారి కే జనార్ధన్ విద్యా ర్థులు పాల్గొన్నారు. రెడ్డే డే సెలబ్రేషన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రవీంద్రనాథ్ ఠాగూర్ వ్యవస్థాపకులు ఆంగ్ల ఉపాధ్యాయుడు వైవి రమణ బహుమతులు అందజేశారు.



## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నర్సులకు ఉచిత ఆన్‌లైన్ జర్మన్ భాషా శిక్షణ ఉద్యోగ అవకాశాల కార్యక్రమం

**చోడవరం, జులై 26, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఓఎంసీఏపీ టిఎన్ఎఐ సంయుక్త ఆధ్వర్యంలో నర్సుల కోసం ఉచిత ఆన్లైన్ జర్మన్ భాష శిక్షణ ఉద్యోగ నియామక కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా నైపుణ్యం అభివృద్ధి అధికారి కే గోవిందరావు శనివారం తెలిపారు. ఇది ఆసుపత్రులు, కేర్ హోమ్ లలో పనిచేస్తున్న క్లినికల్ లేదా అకడమిక్ నర్సుల కోసం ప్రత్యేకంగా రూపొం దించబడిందన్నారు. అసిస్టెంట్ నర్స్, ఏ వన్ నుండి బి2 వరకు కనీసం1 ఏడాది అనుభవం ఉండాలన్నారు. జిఎన్ఎమ్ లేదా అంతకంటే పైగా విద్య అర్హత కలిగి ఉండి గరిష్టంగా 39 ఏళ్ళు ఉండాలన్నారు. దేశం: జర్మనీలో నెలకు రూ. 2 లక్షలు నుండి రూ. 2,50, లక్షలు వరకు వేతనం అందిస్తారు అన్నారు. 7 నుండి 8 నెలలు పాటు శిక్షణ పొందవలసింది అన్నారు ఆన్‌లైన్ విధానంలో ప్రతిరోజూ తరగతుల 3 గంటలు పాటు నిర్వహిస్తారు అన్నారు. మూడేళ్ల ఒప్పంద కాల పరిమితిపై 30000 డిపాజిట్ చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సొమ్ము జర్మనీ ఉద్యోగం పొందిన తర్వాత తిరిగి చెల్లిస్తారు అన్నారు.ఉద్యోగార్థి బి2 పరీక్ష రుసుము, వీసా ఖర్చులు, విమాన టిక్కెట్లు, అనువాద ఖర్చులు భరించాల్సి ఉందన్నారు. అభ్యర్థికి పాస్‌పోర్ట్, అనుభవ సర్టిఫికెట్, విద్యార్హత పత్రాలు ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు హెచ్ టి టి పి ఎస్://నైపుణ్యం. జిఓవి.ఐఎన్/ద్వారా ఆగస్టు 6 తేదీలలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు నుంచి తరగతుల ప్రారంభమవుతాయని తెలిపారు

## బి ఎన్ రోడ్డు పిటిషన్ పై కోర్టుకు హాజరైన అధికారులు

**చోడవరం, జూలై 26, ప్రభాతవార్త**



చోడవరంలో బి.ఎన్ రోడ్డు నిర్మాణంపై చోడవరం కోర్టులో న్యాయవాదులు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన పిటిషన్ పై కోర్టు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఉన్నత అధికారులు శనివారం చోడవరం కోర్టుకు హాజరయ్యారు. దీనిపై పిటిషన్ దారులు కాండ్రేగుల డేవిడ్, ఏ. భూషణ్, భూపతి రాజులు విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఆర్ అండ్ బి అధికారులు కోర్టుకు హాజరయ్యారని తెలిపారు.జిల్లా కలెక్టర్ తరపున ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు, ఇంజనీరింగ్ అధికారులు సత్య ప్రసాద్ జిల్లా తొమ్మిదవ అదనపు కోర్టు జడ్జి ఎదుట హాజరయ్యారనీ చెప్పారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా రహదారులు చిత్రమవుతున్నాయని వాంగ్మూలం ఇచ్చారు. గుత్తేదారు ఏ యశ్వంత్, ఆర్ అండ్ బి, ఎన్ డి బి ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ లకు ఆగస్టు 23 వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు.

## పి4 ద్వారా బంగారు కుటుంబాలు ఎంపిక

**గొలుగొండ, జులై 26, ప్రభాతవార్త**




పి4 ద్వారా బంగారు కుటుంబం వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో డి బాబురావు అన్నారు. గ్రామసభలో పాల్గొని పి 4 లక్ష్యాలను వివరించారు. గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని గ్రామసభల్లో అందరికీ అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. నాగపురం, పాత కృష్ణాదేవిపేట గ్రామాల్లో బంగారు కుటుంబాలు ఎంపికపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఈ కార్యక్రమం ద్వారా గుర్తించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గ్రామసభల్లో గుర్తించిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సదుపాయాలు వనరులు సమకూర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తుందని వివరించారు ఈ కుటుంబాలను అధికంగా బలోపేతమైన కొన్ని సంస్థలు ఆర్థికవేత్తలు ఆసరాగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిన్నబ్బాయి, రఘురాం చంద్రావు, సత్యం నాయుడు తోపాటు కూటమి నాయకులు,పంచాయతీ కార్యదర్శులు గౌరీ వరహాలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదేళ్ల బాలుడిపై దాడి చేసిన పిచ్చి కుక్క

**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త**

ఐదేళ్ల బాలుడిపై ఒక పిచ్చి కుక్క విచక్షణా రహితంగా దాడి చేసింది. కశింకోట హౌసింగ్ కాలనీ వద్ద గల తన ఇంటి ముందు ఆడుకుంటుంటే హఠాత్తుగా పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. నుదురు, కనుబొమ్మలు, కంటికింద, పెదవులపై తీవ్ర గాయాలతో రక్తస్రావంతో ఉన్న బాలుడిని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తల్లిదండ్రులు తీసుకువచ్చారు. పలు గ్రామాల్లో, పట్టణంలో ఇటీవల పిచ్చికుక్కలు బాగా పెరిగిపోయాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## గోమంగి ప్రత్యేక మండలానికి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

– టిడిపి డివిజన్ నాయకులు పాంగి, పాండురంగ స్వామి

**పాడేరు, జూలై 26, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రంలో జిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రత్యేక మండలాలకై కూటమి ప్రభుత్వం ఈనెల27 వ తేదీన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి జీవో నెంబర్1378 ను ప్రభుత్వం విడుదల చేసిందని పెదబయలు మండలం గోమంగి ప్రత్యేక మండల ఏర్పాటు చేయాలని గతం నుండి డిమాండ్ ఉన్నప్పటికీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక మండలాలు ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం ఎంతో సంతోషకరమని అయితే ప్రభుత్వం గోమంగి ప్రత్యేక మండల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అనేక ఏళ్ల నుండి గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ గతంలో గత వైసిపి ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వంలో ప్రజల కోరిక తీర్చేందుకే ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆ దిశగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవలసిన బాధ్యత అధికారుల మీద ఉందని ప్రత్యేక మండల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి ఉందని, గోమంగి ప్రత్యేక మండలానికి ఏ పంచాయితీలు గోమంగి మండల పరిధిలో వస్తుందో పంచాయతీ ప్రజల అభిప్రాయ సేకరణలు భౌగోళికంగా ఏది ఏ ఏ పంచాయతీలూ చేర్చాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు మాత్రమే ఒక నిర్ణయం తీసుకొని కమిటీ వారికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని ఆంధ్ర, తెలంగాణ విభజన తరువాత గత ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కనీసం గత వైసిపి ప్రభుత్వం కనీసం ముందుకు వేయలేదని కూటమి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా అభీష్టం మేరకు గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటు ఖాయమని ఆశ భావాన్ని టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాండురంగ స్వామి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కజ్జా అచ్చిబాబు తాంగుల, మహేష్ జంపారంగి తిరుపతి కొర్ర,రాజారావు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎలమంచిలి, జులై 23, ప్రభాతవార్త**

33/11 పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి పురుషోత్తపురం (పులపర్తి) ఫీడర్ పరిధిలో పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ పులపర్తి, పి ఎన్ ఆర్ పేట ,బయ్యవరం ఏరియాల కు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.




## గోవా గవర్నర్ ప్రమాణ స్వీకారానికి స్పీకర్ అయ్యన్న హాజరు

### పారిశుద్ధ్య కార్మికుల కృషి ఫలితమే విశాఖ నగరానికి

## సఫాయిమిత్ర సురక్షిత్ షెహర్ అవార్డు

విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

-విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్



### అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఉత్తరాంధ్రకు గర్వకారణం : వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త

వెనుక బడిన ఉత్తరాంధ్రకి చెందిన అశోక్ గజపతి రాజుకి గవర్నర్ రావటం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని వీఎంఆర్డీయే చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని, ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేయడంలోనే కాదు, ఇక్కడి నాయకుల్ని ప్రోత్సహించటంలో కూడా టీడీపీ ముందు ఉంటుంది అనే విషయం మరోసారి 8వ పేజీలో

### కేటీఆర్ నన్ను కెలకొద్దు....

## [illegible]




దమ్ముంటే....తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సవాల్ -నాలుగు నెలల క్రితం ఢిల్లీలో నా ఇంటికి వచ్చావు -ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడకుంటే తీవ్ర పరిణామాలు : అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

### రైల్వే, మెట్రో రైలు ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




### భవిష్యత్‌లో మరింత సంక్షేమం : ఎమ్మెల్యే గంటా




### భారతీయం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ




### చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అపూర్వ గౌరవం




ఉత్తరాంధ్రలో అన్ని విధాలుగా మరిన్ని పెట్టుబడులు : ఎంపీ శ్రీభరత్

### ఘనంగా గీతం పట్టభద్రుల దినోత్సవం

3513 మంది విద్యార్థులకు స్నాతకోత్తర పట్టాలు అందజేత




### పెట్టుగోళ్ళపల్లి సర్పంచ్‌కి అరుదైన గౌరవం




### వాసుపల్లి....ప్రజలు నిన్ను తిరస్కరించారు




### మునగపాకలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

8లో

### రోడ్డు కోసం అల్లూరి జిల్లాలో 3 కిలోమీటర్లు

## గుర్రాలతో నిరసన యాత్ర

తక్షణమే రోడ్డు నిర్మించక పోతే ఆదివాసి దినోత్సవం రోజు పెద్ద ఎత్తున డోలీ యాత్ర చేస్తాం : గిరిజనులు హెచ్చరిక .. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంఖు స్థాపన చేసినా ప్రారంభం కాని పనులు



# గోవా గవర్నర్ ప్రమాణ స్వీకారానికి స్పీకర్ అయ్యన్న హాజరు

విశాఖపట్నం ప్రతినిధి, జులై 26, ప్రభాతవార్త

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గోవా చేరుకున్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు గోవాలోని హోటల్ తాజ్ నందు గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుతో కలిసి స్పీకర్ అయ్యన్న అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆయనతో పాటు ఉన్నారు.

# భవిష్యత్‌లో మరింత సంక్షేమం : ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం ప్రతినిధి, జులై 26, ప్రభాతవార్త

ప్రజలకిచ్చిన హామీల మేరకు భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం.. నిరుద్యోగ భృతి.. తదితర పథకాలను అందజేయడానికి చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శనివారం భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీ ఎల్లమ్మపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని ఉద్ఘాటించారు. 62 లక్షల మందికి సామాజిక పెన్షన్లు.. 67 లక్షల మందికి తల్లికి వందనం.. ఇస్తున్నామన్నారు. మరోవైపు చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు క్యూ కడుతున్నాయని పేర్కొన్నారు.

### రూ.46.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేఖవానిపాలెం పంచాయతీ పరిధిలోని రేఖవానిపాలెం, కీతినపేట, రాయపాలెంలో రూ. 46.50 లక్షలతో ప్రతిపాదించిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన చేశారు. అనంతరం రేఖవానిపాలెం నుంచి ఎల్లమ్మపేట వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, డి.ఎ.ఎన్. రాజు, యరబాల అనీల్ ప్రసాద్, గొలగాని నరేంద్ర, కొప్పల రమేష్, శ్రీకాంత్ రాజు, పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మునగపాకలో యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

## పట్టించుకోని రెవెన్యూ అధికారులు



అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణాకు మునగపాక అధికారులు గేట్లు ఎత్తేసారు. రేయింబవళ్ళు ఇసుక అక్రమ రవాణా సాగుతున్నా అధికారులు అటు తొంగి చూడ్డం లేదు. మునగపాక బైపాస్ లో అందరికి కనిపించేలా పక్క జిల్లాల నుండి టన్నుల టన్నులు గా ఇసుక తెచ్చి పర్మిషన్ లేకుండా ట్రాక్టర్లు తో అమ్ముతున్న కూడా మైనింగ్, రెవెన్యూ, పోలిస్ అధికారులు పట్టించుకోవడం లేదు అనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మండలంలో పలుచోట్ల ఇసుక రాశులు కనిపిస్తున్నాయి. పోలీసుల కళ్ల ముందే ఇసుక తరలిపోతుంది. కానీ పోలీసు, రెవెన్యూ అధికారులు ఇంత వరకూ కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు.

# కేటీఆర్ నన్ను కెలకొద్దు....

అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త

కేటీఆర్ వళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు....నన్ను కెలికితే నిజాలు బయటకు వస్తాయి జాగ్రత్త అంటూ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాజీ మంత్రి కే.టీ.ఆర్ చేసిన ఆరోపణలపై స్పందించి ఘాటు వ్యాఖ్యలు చేసారు. తెలంగాణలో రిత్విక్ కంపెనీకి 1660 కోట్ల కాంట్రాక్ట్ వర్కులకు సంబంధించి నాపై ఆరోపణ చేయడం మూర?త్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కుమ్మక్కయి నేను కాంట్రాక్ట్ పొందాను అనేది పూర్తిగా అవాస్తవం అని అన్నారు. ఇందులో నాకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆంధ్రాలో జగన్మోహన్ రెడ్డికి చెల్లెమ్మ షర్మిల తో పోరు ఉన్నట్టే తెలంగాణలో నీకు కూడా చెల్లెలిపోరుతో పూర్తిగా మతిభ్రమించి మాట్లాడుతున్నావని అన్నారు. ప్రభుత్వం ఏదైనా కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు ఎటువంటి నియమ నిబంధనలు పాటిస్తారో పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన నీకు తెలియదా అని ప్రశ్నించారు. నువ్వు నాలుగు నెలల క్రితం ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన నీవు మాట్లాడవో గుర్తుందా... కావాలంటే నువ్వు వచ్చి వెళ్లిన సీసీటీవీ పుటేజి కూడా మీడియాకు పంపిస్తానని అన్నారు. మీ ప్రభుత్వంలో చేసిన అవినీతి బయటకు రాకుండా, కవితను వదిలేయడానికి ఏర్పాట్లు చేస్తే బిజెపి పార్టీలో మీ పార్టీని కలపడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పావు అవునా? కాదా? అని అన్నారు. నేను మా పార్టీ పెద్దలతో చర్చించి మీది అవినీతి పార్టీ అని, తెలంగాణలో మీ పని అయిపోయిందని, కావున మీతో మాకు పని లేదని చెప్పడం వల్లే ఇటువంటి ఆరోపణ చేస్తున్నావని అన్నారు. గతంలో మీ పార్టీ టిడిపి తో పొత్తు పెట్టుకున్నప్పుడు 300 ఓట్ల మెజార్టీతో నువ్వు ఏ విధంగా ఎమ్మెల్యేగా గెలిచావో నన్ను చెప్పమంటావా ? అన్నారు. తుమ్మల నాగేశ్వరావు లాంటి నాయకుడిని మీ పార్టీ ఎందుకు వదిలేసుకుందని నిన్ను నేను అడిగితే మా పార్టీకి కమ్మ నా కొడుకులు అవసరం లేదని, రేవంత్ రెడ్డి గెలిచిన తర్వాత మా పార్టీలో రెడ్డిలు కూడా రేవంత్ వెనకాల వెళ్లిపోయారని, ప్రస్తుతం ఏపీలో జగన్మోహన్ రెడ్డితోనే కలిసి ప్రయాణం చేస్తున్నామని నువ్వు నాతో చెప్పావా లేదా? అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి టిడిపి పొత్తుతో పని చేస్తాయని అప్పుడు టిఆర్ఎస్ కు పుట్టగతులు ఉండవని తెలిసే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నావని అన్నారు. మీ పార్టీ పదేళ్ల పాలనలో తెలంగాణలో సుమారు 7 లక్షల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చారు? అవి ఎవరెవరికి ఇచ్చారు? అందులో తెలంగాణ వాళ్లు ఎంతమంది? ఆంధ్ర వాళ్ళు ఎంతమంది అన్నది నా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని అన్నారు. దమ్ముంటే రండి మీరు చెప్పిన చోటికి తెలంగాణ భవన్ అయినా పర్లేదు ప్రెస్ క్లబ్బు అయిన పర్లేదు , హైదరాబాదులో ఎక్కడైనా సరే నేను వస్తాను మీడియా సమక్షంలో బహిరంగంగా చర్చిద్దామని సవాల్ విసిరారు. కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్రపరిణాలములు ఉంటాయి. అనవసరంగా నన్ను కెలికితే ఇంకా మీ గురించి చాలా నిజాలు చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రోడ్డు కోసం అల్లూరి జిల్లాలో 3 కిలోమీటర్లు

పాడేరు,జూలై26,ప్రభాతవార్త:

సాక్షాత్తూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ శంఖు స్థాపన చేసిన రహదారి పనులు ఏడు నెలలు కావస్తున్నా రోడ్డు పను ప్రారంభం కాకపోవడంతో ఆయా గ్రామాల గిరిజనులు గుర్రాలతో సుమారు మూడు కిలోమీటర్లు వినూత్నంగా పాదయాత్ర చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.అంతే కాకుండా రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించకపోతే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజు పెద్ద ఎత్తున డోలీలతో నిరసన తెలియజేస్తామని గిరిజనులు హెచ్చరించారు.దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పిన్నకోట. పెద్దకోట. జీనపాడు పంచాయతీ పరిధిలో 11 గ్రామాల్లో గిరిజనులు 2,500 మంది జీవనం సాగిస్తూ ఉన్నారు.ఈ గ్రామాలకు రహదారి సౌకర్యాలు లేవు. అంతే కాకుండా గత ఏడాది డిసెంబర్ 25న బలగరువు నుండి వాజంగి మధ్య ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వయంగా కొన్ని కిలోమీటర్లు నడిచి వెళ్లారు.అంతే కాకుండా గుమ్మంతి నుండి రెడ్డిపాడు రోడ్డు నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు.అలాగే బల్లగరువు నుండి వాజంగి. పీచు మామిడి. గుమ్మంతి. కోటల గోరువు మీదిగా దాయర్తి. వయ మద్రేబు నుండి తునిసీబు గ్రామాలకు రహదార్లు నిర్మాణానికి = ఈ ఏడాది జనవరి 25వ తేదీన 12 కిలోమీటర్లు రహదారి నిర్మాణానికి రూ/-11 కోట్ల 64 లక్షల రూపాయలు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ఈ రోడ్డు మీద నుండి బాలగరువు నుండి వాజింగ్ వరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ నడిచి వచ్చి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కానీ నేటికీ 7 నెలలు గడుస్తున్న రహదారి పనులు మాత్రం ప్రారంభం కాలేదు.రోడ్డు సౌకర్యం లేక 11 గ్రామాల గిరిజనులు రేషన్ డిపోకు వెళ్లాలంటే 24 కిలోమీటర్ నుండి 44 కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లవలసిన పరిస్థితి. ఈ ప్రాంతంలో 8 ఎంపీపీ పాఠశాలలు,8 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి.వీరికి పౌష్టిక ఆహారం తీసుకుని వెళ్లాలన్న.గుర్రాల మీద తీసుకెళ్లి పరిస్థితి నెలకొని ఉంది. గత మద్రేబు గ్రామంలో కొండతామల పిలుకు కేజీ చలో అనారోగ్యంతో మరణిస్తే ఆ మృతదేహంతో ఏడు కిలోమీటర్లు నడిచి వచ్చి గ్రామానికి డెడ్ బాడీని తీసు వెళ్ళే దయనీయ దుస్థితి పరిస్థితి నెలకొంది.గత నెల కూడా బాబు మరణిస్తే భుజం మీద వేసుకొని మద్రేవు గ్రామానికి తీసుకెళ్లి పరిస్థితి. జ్వరం వస్తే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలంటే 30 కిలోమీటర్ దూరం. డోలీలు కట్టుకొని వెళ్లవలసి పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వం డోలీల నిర్మాణం చేస్తామని కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారు. నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో గిరిజనులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలనీ కోరారు. లేకపోతే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున డోలి యాత్ర కార్యక్రమం నిర్వహించాలని పివి టీజీ గ్రామస్తులు సమైక్యంగా తీర్మానం చేశామని గిరిజనులు పేర్కొన్నారు. మద్రేబు నుండి దాయర్తి వరకు దాయర్తి నుండి గుర్రాల బయలు వరకు గుర్రాలతో వినూత్నంగా నిరసన యాత్ర నిర్వహించారు. ఈ వినూత్న గుర్రాలతో నిరసన కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. గోవిందరావు. ఆధ్వర్యంలో గ్రామస్తులు గుర్రాలతో ర్యాలీ నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ రహదారి నిర్మాణంపై ప్రభుత్వ స్పందన ఈ విధంగా ఉంటుందో వేచి చూడాలి.

# పారిశుద్ధ్య కార్మికుల కృషి ఫలితమే విశాఖ నగరానికి..

విశాఖపట్నం జూలై 26 ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికుల సమిష్టి కృషితోనే భారతదేశంలో సఫాయిమిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరీలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ప్రథమ స్థానం దక్కిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం .శ్రీ భరత్ పేర్కొన్నారు. శనివారం విశాఖ బీచ్ వద్ద గల ఎ.యు. కన్వెన్షన్ నందు జీవీఎంసీ నిర్వహించిన స్వచ్ఛ అవార్డుల సన్మాన కార్యక్రమానికి వారు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ కమిషనర్ కె.ఎస్ విశ్వనాథన్, విశాఖ పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, డి.సి.సి.బి చైర్మన్ కోన తాతారావు లతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ స్వచ్ఛ అవార్డుల సన్మాన కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనే ధ్యేయంగా స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పడిందని తెలిపారు. విశాఖ నగరం దేశంలోనే జాతీయస్థాయిలో సఫాయిమిత్ర సురక్షిత్ షహేర్ అవార్డు గా ప్రథమ స్థానం దక్కిందని ,విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దిన పారిశుద్ధ్య కార్మికులకే ఈ అవార్డు దక్కుతుందని అందుకు వారందరికీ మేయర్ అభినందనలు తెలిపారు. ఈ అవార్డును ఢిల్లీ లో జరిగిన కార్యాక్రమం లో అందుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అవార్డులు పొందిన రోజే తిరుపతిలో అందరూ సమానమే అంటూ చీపురు పట్టి పారిశుద్ధ్య కార్మికులతో కలసి రోడ్లను ఊడ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నగరంలో 5800 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారని విశాఖ నగరం చాలా పెద్ద నగరం అయినందున ఉన్న పారిశుద్ధ్య కార్మికుల కు అదనంగా పారిశుద్ధ్య కార్మికుల నియామకాన్ని పెంచవలసిన అవసరం ఉందన్నారు. నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడంతో పాటు అవార్డుకు తోడ్పాటు అందించిన పారిశుద్ధ్య కార్మికులతో పాటు అధికారులు, నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ స్వచ్ఛ అవార్డుల సన్మాన కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ మంచి టెక్నాలజీని అందిపుచ్చుకొని విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జీవీఎంసీ ఒక ఉద్యమంగా చేపట్టి ప్రజల సహకారంతో నిత్యం కృషి చేస్తుందన్నారు. స్వచ్ఛత పై ప్రజల్లో అవగాహన కల్పించకపోతే పారిశుద్ధ కార్మికులు ఎంత పని చేసినా ఫలితం శూన్యం అన్నారు. విశాఖ నగరాన్ని ముఖ్యమంత్రి ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలి అనే ఉద్దేశంతో నగరానికి పలు కంపెనీలను తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పనితీరు గుర్తింపుకు ఇటీవల జరిగిన యోగాంధ్ర కార్యక్రమాల నిదర్శనమని, వారు నిత్యం విశాఖ నగరాన్ని అందంగా, పరిశుభ్రతతో తీర్చి దిద్దడంలో ప్రత్యేక శ్రద్ధను పారిశుద్ధ్య కార్మికులు కనబరుస్తున్నారని, ఈ అవార్డు పారిశుద్ధ్య కార్మికులకే అంకితం అని, వారికి ప్రత్యేక అభినందనలను తెలిపారు. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ నగరం అభివృద్ధి చెందాలంటే మరింత పరిశుభ్రత అవసరమని, పెట్టుబడులు పెట్టే సంస్థలు పరిశుభ్రత, వాతావరణం, ట్రాఫిక్, రోడ్లు, మంచినీరు మొదలైనవి చూస్తారని, అందరి సమిష్ఠ కృషితోనే దేశంలో సఫాయిమిత్ర సురక్షిత్ షహేర్ అవార్డు జీవీఎంసీ కి ప్రథమ స్థానంగా దక్కిందని, అందరూ కలిసి పని చేస్తే మరిన్ని అవార్డులు జీవీఎంసీ కి దక్కుతాయని విశాఖ జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కష్టపడి పని చేయడం వలన జీవీఎంసీ కి స్వచ్ఛతలో మొదట ర్యాంకు వచ్చిందన్నారు. నెహ్రూ బజార్ వద్ద రాత్రి 12 గంటలకు ఇంట్లో పిల్లల్ని, కుటుంబాన్ని వదిలి విశాఖ పరిశుభ్రత కొరకు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికుల సేవలను స్వయంగా గమనించానని ,వారి సేవలుఎనలేనివని, అదే సమయంలో వారికి కలిగిన ఇబ్బందులు, కుక్కలు బెడద అధికంగా ఉందని తెలుసుకుని వెనువెంటనే వాటిని నిరోధించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇంతటి స్వచ్ఛ అవార్డు ఘనత సాధించిన పారిశుద్య కార్మికులకు, జీవీఎంసీ సిబ్బందికి, నగర ప్రజలకు, ఎన్జీవోలకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు,విశాఖ పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, డి.సి.సి.బి చైర్మన్ కోన తాతారావు లు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పనితీరును ప్రశంసిస్తూ, వారి కృషి తో విశాఖ నగరానికి ఈ అవార్డు సాధనకు అభినందనలు తెలుపుతూ విశాఖ నగర స్వచ్ఛతపై ప్రసంగించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు, కార్యదర్శులకు, యు జి డి సిబ్బందికి, పలు ఎన్.జి.ఒ. లకు, శానిటరీ ఇన్ స్పెక్టర్ల ను సన్మానించి స్వచ్ఛ అవార్డులను , ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను ముఖ్య అతిథులు అందరితో కలిసి అందించారు. అనంతరం పలువురు ఎన్జీవో సంస్థలు ఏర్పాటు చేసిన పర్యావరణహితపరమైన వస్తువుల వినియోగంపై అవగాహన కొరకు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్య అతిథులు సందర్శించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి ఈ.ఎన్.వి. నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి సత్యవేణి, జోనల్ కమిషనర్లు, ఏ ఎమ్ ఓ హెచ్ లు ఇతర ప్రజాప్రతినిధులు, యు సి డి సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, కార్యదర్శులు, ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుగోళ్ళపల్లి సర్పంచ్‌కి అరుదైన గౌరవం

నక్కపల్లి, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం పెట్టు గొళ్ళపల్లి సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి కి అరుదైన గౌరవం జాతీయస్థాయిలో దక్కింది. భారతదేశ రాజధాని ఢిల్లీలో ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్రంలో పదిమంది సర్పంచులకు అవకాశం దక్కిన విషయం తెలిసినదే.! అందులో భాగంగా సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి గ్రామ పరిపాలన విషయంలో.. పారిశుద్ధ్య నిర్వహణ తదితర అభివృద్ధి విషయాల్లో ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో ప్రశాంతికి అనకాపల్లి జిల్లా తరపున ఆహ్వానం దక్కింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి కుటుంబ సమేతంగా పాల్గొనేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా అల్లు వెంకట ప్రశాంతి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇది ఊహించిన పరిణామని, గ్రామస్థాయిలో ప్రజల కోసం ఇటువంటి గుర్తింపు లభిస్తుందని ఇప్పుడే తెలిసిందని, ఇది ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఢిల్లీలో జరిగే ఆగస్టు 15 వేడుకల్లో పాల్గొనేందుకు అవకాశం దక్కించుకున్న సర్పంచ్ వెంకట ప్రశాంతి ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా పంచాయతీ అధికారి, డి ఎల్ పి ఓ ,ఎంపీడీవో, ఈవో పి ఆర్ డి లతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అపూర్వ గౌరవం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా నాయకుల భాగస్వామ్యంతో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న కృషి అభినందనీయమని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రలోని ప్రజల ఆశయాలు, అవసరాలు బాగా అర్థం చేసుకున్న నాయకత్వం చంద్రబాబుదేనని, ప్రజలు మెచ్చుకున్న నాయకులైన కింజరాపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర మంత్రిగా, అశోక్ గజపతి రాజుకి గౌరవంగా ఇచ్చిన గవర్నర్ బాధ్యతలు దీనికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. అలాగే విద్యా, వైద్య, రవాణా రంగాల్లో ముఖ్య పెట్టుబడులు ఉత్తరాంధ్రకు రాబట్టేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కృషి చేస్తున్నారని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. "సీమాంధ్ర, ఉత్తరాంధ్ర సమాన అభివృద్ధి కోసం గడచిన కొన్ని రోజులుగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తుకు మైలురాళ్లుగా నిలుస్తాయి" అని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు లభిస్తాయని, భవిష్యత్తులో పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో ఉత్తరాంధ్ర శాస్వతంగా అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుందని ఎంపీ శ్రీభరత్ అన్నారు.

# అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి ఉత్తరాంధ్రకు గర్వకారణం ..

7వ తరువాయి ..

స్పష్టమైందని తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజు కి గవర్నర్ గా పదవి రావటం, కింజరపు రామ్మోహన్ నాయుడు ని కేంద్ర విమానయాన మంత్రిని చేయటం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడు ని ఎంపీ గా చేయటం టీడీపీ కే సాధ్యమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను ధారాదత్తం చేసిన అశోక్ గజపతి రాజుని గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని, నీతి నిజాయితీ లకు చిరునామాగా ఉన్న అశోక్ గజపతి రాజుని అక్రమ కేసులు పెట్టి వేధించటంతో పాటు అనేక రకాలుగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్సీపీ హయాంలో ఉత్తరాంధ్ర ను దోచుకోవటమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదని, ఇక్కడి ప్రజల అభివృద్ధి ని పట్టించుకోలేదని తెలిపారు. కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని , ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన టిసి ఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖ తరలివస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ లో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్ర కు ఒక్క ఏడాదిలోనే సాధించామని తెలిపారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి చూపుతున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# వాసుపల్లి....ప్రజలు నిన్ను తిరస్కరించారు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త

వాసుపల్లి ఖబడ్దార్..మోసానికి బ్రాండ్ అంబాసిడర్ నువ్వే...ప్రజలు నిన్ను తిరస్కరించిన బుద్ధి రాలేదా అని కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ ఫైర్ అయ్యారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు మాట్లాడారు. విశాఖ మాజీ సౌత్ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, 36 వ వార్డు జనసేన నాయకుడు మాసిపోగు రాజు అన్నారు. వార్డు పరిధిలోని సున్నపు వీధిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాసుపల్లి చేసిన మోసాలు కంటే ఎవరు అన్ని మోసాలు చేయరని వాసుపల్లె మోసానికి పెద్ద బ్రాండ్ అని పేర్కొన్నారు. ఆయన రాజకీయాలు ప్రారంభించిన నాటినుండి కూడా ఊసరవెల్లి ఏ విధంగా రంగులు మారుస్తుందో అలాగే వాసుపల్లి గణేష్ కుమార్ కూడా తన సొంత ఎజెండా కోసం సొంత అవసరాలు నిమిత్తం సొంత వ్యాపారాల కోసం పార్టీలు మారుతూ తన ఆనవాయితీ కొనసాగిస్తున్నారని అన్నారు. తన ప్రసంగాలలో దళితులు అంటే ప్రేమ ఉన్నట్టు ప్రలాభాలు పలికే వాసుపల్లి గణేష్ కుమార్ తనకి అసలు దళిత అంటేనే ఇష్టం ఉండదని దానికి నిదర్శనం మేమే అని రాజు దంపతులు పేర్కొన్నారు.కేవలం ఓ దళిత మహిళ అని చిన్న చూపు చూస్తూ లేనిపోని అబండాలు మోపుతూ అసత్య ప్రచారాలు వాసుపల్లి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలేజీలో చదివి పేద విద్యార్థుల రక్తాన్ని జలగల పీల్చి కాలేజీలను సంపాదించి, ఆస్తుల్ని కాపాడుకోవడానికి వాసుపల్లి పార్టీ మారినట్లు నేను నా ఆస్తుల్నికాపాడుకోవాడానికి పార్టీ మారలేదని, నాకు ఎటువంటి ఆక్రమ ఆస్తులు లేవని పార్టీ మారింది కేవలం నా వార్డు ప్రజల అభివృద్ధి కొరకె అని స్పష్టం చేశారు. అనంతరం వార్డు కార్పొరేటర్ మాసిపోగు జోన్స్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజాదరణ కోల్పోయిన ఓ నాయకుడని, అది జీర్ణించుకోలేకపోవడంతో అసత్యాలకు తెరతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ దళిత మహిళలని చిన్న చూపుతో వార్డులో తనకున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తెలిపారు. తాము ఆస్తులు కోసం పార్టీలు మారలేదని కేవలం వాసుపల్లి గణేష్ కుమార్ చేసిన సర్వీసు ఆయన వ్యక్తిత్వం నచ్చకే తాము వైసీపీని వీడామని తామే కాకుండా మిగిలిన కార్పొరేటర్లు వైసీపీ వీడిన వారంతా కూడా వాసుపల్లి కారణం చేతనే పార్టీని వీడారని పేర్కొన్నారు. తాము నాలుగేళ్లు వైసీపీలోనే ఉన్నామని పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వార్డ్ అభివృద్ధికి ఎన్నో విధాలుగా ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ మేయర్ గాని అప్పటి శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ గాని స్పందించే వారు కాదన్నారు ప్రచారాలు తప్ప అక్కడ అభివృద్ధి లేదని ఎవరికైనా సాయం చేస్తే దానికి ఊరంతా ప్రచారం చేసుకునే మనసత్వం కలిగిన నేతగా నియోజవర్గంలో వాసుపల్లి పేరు పొందారని తెలిపారు. కానీ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలకు అతీతంగా సేవలు చేస్తున్నారని ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేదల కోసం అనేక సంస్కరణలు చేస్తున్నారని, అదేవిధంగా నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి తాము జనసేన తీర్థం పుచ్చుకున్నామన్నారు. కలిసి పనిచేసిన నాలుగు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేయలేకపోయామని దానివల్ల వార్డులో ప్రజల చేత మాటలు కూడా పడే పరిస్థితులకు వచ్చామన్నారు. కానీ ఓటమి పార్టీ అధికారులకు వచ్చిన తర్వాత అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత వంశీకృష్ణ శ్రీనివాస్ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారని తాము పార్టీలోకి వచ్చిన మూడు నెలల్లోనే మూడు కోట్ల రూపాయలు పైనే అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామంటే వంశీకృష్ణ శ్రీనివాస్ నాయకత్వ లక్షణాలు ఆయన నియోజవర్గం మీద ఉన్న ఆసక్తి దీనికి ఉదాహరణగా చూడాలంటూ పేర్కొన్నారు. తక్షణమే వాసుపల్లి గణేష్ కుమార్ తమపై చేసిన అసత్య ప్రచారాలను వెనక్కి తీసుకోవాలని తమకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో కుటమి నాయకులు పాల్గొన్నారు.

# భారతీయం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త

కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా ఏర్పాటుచేసిన "భారతీయం" కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. శనివారం పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో యాక్మి ప్రతాప్ మరియు సైనిక సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భారతీయం పేరిట జరిగిన 26 వ కార్గిల్ విజయ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ అతిథిగా పాల్గొని, కార్గిల్ విజయం వెనుక సైనికుల యొక్క పరాక్రమాన్ని అమరులైన వారి త్యాగాన్ని వివరించి యుద్ధం లో పాల్గొన్న వారికి మరియు అసువులు బాసిన వారి కుటుబసభ్యులను సత్కరించి, వివిధ పాఠశాలల నుంచి విచ్చేసి ప్రదర్శనలు చేసిన విద్యార్థులను, యాజమాన్యాన్ని అభినందించి వారికి మెమెంటోలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకాబత్ర బాగ్చి, సైనిక్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, విశాఖ వెలీ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే, మెట్రో రైలు ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

విశాఖపట్టణం ప్రతినిధి, జూలై 26, ప్రభాతవార్త

జిల్లా పరిధిలో చేపట్టనున్న విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు, సాధారణ రైల్వే లైన్ల విస్తరణ, ఇతర పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో మెట్రో రైల్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, ఇతర అవసరాలకు కోసం చేపట్టాల్సిన భూసేకరణ, నోటిఫికేషన్ల జారీ, ఇతర అంశాలపై సమీక్షించారు. విశాఖపట్టణం–గోపాలపట్టణం 3, 4వ లైన్, పెందుర్తి–సింహాచలం నార్త్ స్టేషన్ మధ్యలో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ నిర్మాణం, వడ్లపూడి జంక్షన్, గాజువాక–కణితి రోడ్డు, దువ్వాడ–సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై చర్చ జరిగింది. ఎంత మేరకు భూమి అవసరం ఇప్పటి వరకు ఏం చర్యలు చేపట్టారు అనే అంశాలపై ఆరా తీసిన కలెక్టర్ మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్–1లో భాగంగా మూడు కారిడార్లలో చేపట్టనున్న పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై చర్చించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఫారం–2 నోటిఫికేషన్ల ప్రక్రియను వేగంగా చేయాలని, నివేదికలను నిర్ణీత సమయంలో సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రభావిత కుటుంబాల పునరావాసం, పునర్నిర్మాణ పథకానికి సంబంధించి నిర్వహించాల్సిన సామాజిక సర్వేపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. స్ట్రక్చరల్ అవసరాలకు అనువైన ప్రయివేటు భూమి 9 ఎకరాల 22 సెంట్లు సేకరణపై వ్యూహాత్మకంగా వ్యవహరించాలని, నిబంధనలను అనుసరించి ముందుకెళ్లాలని సూచించారు. కాలపరిమితిని దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, టూరిజం అధికారి మాధవి, పలువురు తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతం పట్టభద్రుల దినోత్సవం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 26, ప్రభాత వార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పట్టభద్రుల దినోత్సవాన్ని (గ్రాడ్యుయేషన్‌డే) ను శనివారం ఘనంగా నిర్వహించారు. విశాఖ ప్రాంగణం నుంచి 2024%–%25 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 3377 మంది పట్టభద్రులకు డిగ్రీలను, 136 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్‌లను (పిహెచ్‌డి), అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు 48 మంది విద్యార్థులకు బంగారు పతకాలను పట్టభద్రుల దినోత్సవంలో అందజేశారు. ఉత్తమ పరిశోధనలకు గాను ఈసిఇ విభాగం అధిపతి డాక్టర్ పి.భరణి చంద్ర కుమార్ అవార్డు అందుకోగా, జీవ శాస్త్ర విభాగం నుంచి డాక్టర్ పి.శాంతిలత ఉత్తమ పరిశోధకురాలిగా అవార్డు అందుకున్నారు. పట్టభద్రుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన బోష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం అధిపతి, సంస్థ ఉపాధ్యక్షుడు ఎన్.నారాయణ్ మాట్లాడుతూ దేశంలో యువ నైపుణ్యాలకు అవకాశాలకు మధ్య 80 శాతం అంతరం ఉందన్నారు. ప్రతి తరంలో సాంకేతికత మారుతున్న విధంగా ప్రస్తుత తరంలో కృత్రిమమేధ కొత్త అవకాశాలకు తలుపులు తెరిచిందని పేర్కొన్నారు. కేవలం ఇంజనీరింగ్ మాత్రమే కాకుండా ఫార్మశీ, లా, వైద్య రంగాలలో కృత్రిమ మేధ వినియోగం పెరుగుతోందన్నారు. ప్రపంచంలో యువతరం అధికంగా గల భారత దేశం రానున్న రోజులలో కీలక పాత్ర పోషించనున్నదని తెలిపారు. పరిశ్రమలు, కార్పొరేట్ రంగం, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు నేటితరం పరిష్కారం చూపాలని అందుకు నూతన సాంకేతికతపై పట్టు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ విలువలతో కూడిన బోధనతో పాటు అత్యున్నత స్థాయి పరిశోధకులను ప్రోత్సహించడం తమ లక్ష్యం అని తెలిపారు. ర్యాంకింగ్‌ల కోసం అడ్డ దారులు తొక్కకుండా నిజాయితీ గల విశ్వవిద్యాలయంగా విద్యార్థుల సమాజ ప్రగతి కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడిరచారు. కృత్రిమ మేధ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగాలు పెద్ద ఎత్తున కోల్పోతున్నా అంతే స్థాయిలో నూతన అవకాశాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. యువతరం ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్త అవకాశాలను అందుకుని ఉద్యోగాలను సృష్టించే దిశగా ఆలోచన చేయాలన్నారు. సంపాదించడం ఒక్కటే లక్ష్యంగా కాకుండా సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇచ్చే బాధ్యత గల నవతరం దేశానికి అవసరమని పిలుపునిచ్చారు. గీతం ప్రో%–%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ ప్రపంచ ర్యాంకింగ్‌లో గీతం స్థానం క్రమేపి పెరుగుతోందన్నారు. గడిచిన ఏడాదిలో గీతం నుంచి 90 శాతం మంది ఉద్యోగాలు సాధించారని, 120 పైగా స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయని తెలిపారు. గీతం అధ్యాపకులు సహితం 25 కు పైగా పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని వారి పరిశోధనలకు 208 పేటెంట్‌లు పొందారని వివరించారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడానికి రూ. 100 కోట్ల రూపాయల మేర స్కాలర్‌షిప్‌లను అందించామని తెలిపారు. పట్టభద్రుల్కైన విద్యార్థులను అభినందించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా అధ్యతన జరిగిన పట్టభద్రుల దోనోత్సవంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్. గంగాధరరావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు సంప్రదాయంగా నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవ నడకలో (అకడమిక్ ప్రోసెషన్) లో పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, PALADUGU RADHA KUMARI, W/O CHERUKURI VIJAYA KUMAR, previously called as CHERUKURI RADHA KUMARI resident of 9-19-36/9, F-501, VINAYAGAR WEST AVENUE, CBM COMPOUND, VISAKHAPATNAM-530003, Now changed my name from CHERUKURI RADHA KUMARI to PALADUGU RADHA KUMARI. Hence forth I, will be called as **PALADUGU RADHA KUMARI** for all purpose.
(Ro.15976)

★ I, ARNIPALLI SRAVANTHI W/O VANGAPANDU GOPINATH previously called ANEPALLI SRAVANTHI R/O 3-53/2, MAIN ROAD, K. SEETHANAGARAM, PARVATHIPURAM MANYAM, now changed my name from ANEPALLI SRAVANTHI to ARNIPALLI SRAVANTHI Henceforth I will be called as **ARNIPALLI SRAVANTHI** for all purposes.
(Ro.No.16093)

★ I, ALLAM APPA RAO S/O ALLAM RAJU NAIDU previously called ALLEAM APPA RAO R/O GUNNEMPUDI, BUTCHAYYAPETA, ANAKAPALLI, now changed my name from ALLEAM APPA RAO to ALLAM APPA RAO Henceforth I will be called as **ALLAM APPA RAO** for all purposes.
(Ro.No.16126)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ప్రపంచంలో మొదటి ఇంటర్ కాంటినెంటల్ కార్డియాక్ రోబోటిక్ సర్జరీ విజయవంతం

జగదాంబ, జులై 26, ప్రభాతవార్త

ప్రపంచ వైద్య రంగంలో ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో నిర్వహించిన సొసైటీ ఆఫ్ రోబోటిక్ సర్జరీ వార్షిక సమావేశంలో స్వదేశీగా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా రెండు క్లిష్టమైన ఇంటర్‌కాంటినెంటల్ రోబోటిక్ టెలీ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలు దాదాపు పది వేల కిలోమీటర్ల దూరం ఉన్న రెండు దేశాల వైద్య బృందాలను అనుసంధానించాయి. మొదటి శస్త్రచికిత్సగా గ్యాస్ట్రిక్ బైపాస్ ను, ఐఆర్సీఏడీ ఇండియా అధ్యక్షుడు, మోహక్ బేరియాట్రిక్స్ అండ్ రోబోటిక్స్ (ఇండోర్) వ్యవస్థాపకుడు డాక్టర్ మోహిత్ భండారి సుమారు 44 నిమిషాల్లో పూర్తి చేశారు. రెండో శస్త్రచికిత్సగా రోబోటిక్ అట్రియల్ సెప్టల్ డెఫెక్ట్ క్లోజర్‌ని, ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డా.సుధీర్ శ్రీవాస్తవ విజయ వంతంగా నిర్వహించారు. డా.హుసామ్ మినిమలీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఉపాధ్యాయులపై బోధ నేతర పనులు భారం తగ్గించాలి..



విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

ఉపాధ్యాయులపై బోధ నేతర పనులు భారం తగ్గించి, బదిలీ అయిన ఉపాధ్యాయులందరికీ జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు విశాఖ జిల్లా డీఈఓ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరావు మాట్లాడుతూ బదిలీలు గడిచి నెల రోజులు అయినప్పటికీ వేలాది మంది ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలనే స్పృహ అధికారులకు లేకపోవడం చాలా దారుణమని ఇది ఉపాధ్యాయుల పట్ల అధికారుల నిర్లక్ష్య పూరిత వైఖరిని తెలియజేస్తున్నదని అన్నారు. ఉపాధ్యాయులపై బోధ నేతరపనులు భారం పూర్తిగా తగ్గించాలని, ఉపాధ్యాయులు సెలవులు వినియోగిం చుకునే స్వేచ్ఛ లేకుండా ఆంక్షలు విధించడం కూడా సరైన చర్య కాదని, ఆప్షనల్, లోకల్ సెలవులు వినియో గించుకోవడంపై ఉన్న ఉన్నతాధికారులు ఆంక్షలు విరమించుకోవాలని అన్నారు. యుటిఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేడ్కర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు బోధన కంటే బోధ నేతర పనులకే ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుందని అన్నారు. ముఖ్యంగా యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్, శిక్షణ తరగతులు, విద్యార్థుల కిట్ల అప్లోడింగ్ ఇలా అనేక కార్యక్రమాలు ఉపాధ్యాయులను బోధనకు దూరం చేశాయని, ఇవి కాక ప్రతిరోజు ఏదో ఒక సమాచారం విద్య శాఖ యాప్‌లో అప్లోడ్ చేయమంటుందని అన్నారు. ఇవి కాక ఇటీవల ఉపాధ్యాయులకు ఏమాత్రం సంబంధం లేని పీ4 వంటి విషయాలు కూడా ఉపాధ్యాయులపై మోపుతున్నారని, ప్రతి పనిని అర్జెంటుగా గంటల్లో పూర్తి చేయాలనే అధికారులు దాదాపు 25 వేల మంది ఉపాధ్యాయులు రెండు నెలలుగా జీతాలు లేకున్నా పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని అన్నారు. ఈ నేపథ్యంలో బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని ఉపాధ్యాయులకు రెండు నెలలుగా చెల్లించవలసిన జీతాలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాం .లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ధర్నాకు హాజరైన వారందరూ మోకాలుపై నించొని నిరసన తెలియజేయడం జరిగింది. జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి టి.అప్పారావు,జిల్లా సహాధ్యక్షులు ఎన్ ప్రభాకర్, కోశాధికారి కె రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రియాజ్ అహ్మద్,టి.జగన్, జిల్లా ఎడిట్ కమిటీ సభ్యులు విజయ కుమారి, గాజువాక మండల శాఖ అధ్యక్షులు ఇమంది ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్ నూకరాజు, భీమిలి మండల శాఖ అధ్యక్షులు సంతోష్, పెందుర్తి మండల శాఖ అధ్యక్షులు జి.అప్పలరాము, చిన గదిలి గౌరవాధ్యక్షులు ఎన్ ప్రసాద్, ఆనందపురం బాధ్యులు వై భాస్కర్, ప్రసాద్, సీనియర్ నాయకులు ఉషారాణి, విజయ్ కుమార్, హక్, మురళి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఆహారపు నియమాలు తప్పని సరిగా పాటించాలి

పద్మనాభం, జూలై 26, ప్రభాతవార్త



మండలంలో భద్రయ్యపేట గ్రామంలో ఉన్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా ఆహారపు అలవాట్లను పాటించాలని విశాఖ కెజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్, మెడిసిన విభాగ అధిపతి దేశరాజు రాధాకృష్ణ రోగులకు సూచించారు. శనివారం బిజెపి రాష్ట్ర వైద్య విభాగ కన్వీనరు రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో భద్రయ్యపేట గ్రామంలలో నిర్వహించిన మల్టీస్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరానికి రాదాకృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడుతూ గ్రామంలో తాగునీటిలో హెవీ మెటల్స్ ఉన్నాయా లేదా అని రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. నీటి అడుగు భాగంలో తెల్లగా సున్నంలాగ తట్టు తేలుతుందని, వయస్సు పైబడిన వారు మోకాళ్ల, కీళ్లు, వెన్నునొప్పులకి తరుచుగా పెయిన కిల్లర్స్ వాడడం మంచిది కాదని అన్నారు.ఆరోగ్య సమస్యల పట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యలను సంప్రదించి పరీక్షలు చేసుకొని మందులు వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ అనిత, మెడిసిన్ అసిస్టెంట్ ఎంవిఈ రామునాయుడు, మరో వైద్యులు ప్రతిమ, మండల బిజెపి అధ్యక్షురాలు నాగమణి, నాయకులు కృష్ణారావు, గౌరిరెడ్డి, సోమేశ్వరరావు, వెంకటరావు, శ్రీను పాల్గొన్నారు.

## అనంత పద్మనాభస్వామి కొండపై సిమ్మెంటు బెంచీలు ఏర్పాటు చేసిన ఎంపీపీ



పద్మనాభం, జూలై 26, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో కొండపై వేంచేసి యున్న అనంత పద్మనాభస్వామి కొండపై ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం శనివారం ఎంపీపీ రాంబాబు సిమ్మెంటు బెంచీలను ఏర్పాటు చేసారు. రాంబాబు తండ్రి సత్యం, కంటుబోతు నారాయణరావు తల్లి రాజ్యం (గొనమ్మ నాయుడు) జ్ఞాపకార్థం రాంబాబు, నారాయణ రావులు ఆలయం సమీపంలో ఉన్న పార్కింగ్ స్థలం, ఘాట్ రోడ్డులో ఉన్న శంఖు, చక్ర, నామాల వద్ద ఈ బెంచీలను ఏర్పాటు చేశారు.

## జన్మ భూమి ఋణం తీర్చుకోవాలి! : సీపీ డా.శంఖ బ్రత భాగ్చి

జగదాంబ, జులై 26, ప్రభాతవార్త



కళావేదిక కల్చరల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ 31వ వార్షికోత్సవ వేడుకల లో భాగంగా "భారతీయ సైనికా నీకు వందనం- అభినందనం" అన్న శీర్షికతో శనివారం పౌరగ్రంథాలయంలో వివిధ హోదాలలోని సేవలు చేసిన అర్వై మంది సైనిక అధికారులను విశాఖ మహానగర పోలీస్ కమీషనర్ డా.శంఖబ్రత భాగ్చి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ "జననీ జన్మభూమిచ్చ స్వర్గాదపి గరీయసి" అని శ్రీరాముడు అన్నారని పేర్కొన్నారు. జన్మనిచ్చిన మాతృ మూర్తి, జన్మభూమి ఋణం తీర్చుకోవాలని ప్రతి ఒక్కరూ భాధ్యతగా తమ విధులను నిర్వహించాలన్నారు, దేశభద్రతకై సైనికులు ప్రాణాలను సైతం త్యాగం చేయటం సైనికులకే చెల్లిందని వారిని సత్కరించిన కళావేదిక కృషి అభినందనీయమన్నారు. కళావేదిక గౌరవ అధ్యక్షులు డా.కమల్‌బైద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జిల్లా సైనిక సంక్షేమ అధికారి డా.సత్య ప్రసాద్, విశాఖమహానగర్ సంఘ్ చాలక్ పి.వి. నారాయణరావు, కళావేదిక వ్యవస్థాపకులు డా.నండూరి రామకృష్ణ, కార్యదర్శి డా.బి.రజని, వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ కె.ద్వారకానాథ్, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సిహెచ్.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయోత్సవ ర్యాలీ

విశాఖపట్నం జూలై 26 ప్రభాతవార్త



అఖిల భారత మాజీ సైనిక బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో 26వ కార్గిల్ విజయోత్సవ ప్రదర్శన ఘనంగా జరిగింది. సుమారు 500 మంది సైనికులు ప్రాణ త్యాగం చేసి మన దేశ సార్వ భౌమాధికారం నిలబెట్టారు. వారికి నివాళి అర్పించు ఉద్దేశంతో సుమారు 50 మంది మాజీ సైనికులు కుటుంబ సభ్యులతో హాజరైన ఈ కార్యక్రమంలో పది మంది యువత పాలు పంచుకోవడం ముఖ్య విషయం. భావి భారత పౌరులు ఇటువంటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతైనా అవసరం. దేశానికి అసలైన కథానాయకులు సైనికులు అని యువత గుర్తించిన నాడు దేశాభిమానం పరిఢవిల్లుతుంది. 1999, మే 3 నుండి పాకిస్తాన్‌తో కార్గిల్ యుద్ధం మొదలై 1999, జూలై 26 నాడు ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకుని అఖిల భారత మాజీ సైనిక బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో 26వ కార్గిల్ విజయోత్సవ ప్రదర్శన (ర్యాలీ) విశాఖ రామకృష్ణా బీచ్ లోని కాళీమాత గుడి నుండి అమరవీరుల స్మారక స్థూపం వరకు ఘనంగా జరిగింది. సుమారు 500 మంది సైనికులు ప్రాణ త్యాగం చేసి మన దేశ సార్వభౌమాధికారం నిలబెట్టారు. వారికి నివాళి అర్పించు ఉద్దేశంతో సుమారు 50 మంది మాజీ సైనికులు కుటుంబ సభ్యులతో హాజరైన ఈ కార్యక్రమంలో పది మంది యువత పాలు పంచుకోవడం ముఖ్య విషయం. ఈ ప్రదర్శనలో సమాఖ్య కేంద్ర ప్రధాన కార్యదర్శి కాంతారావు, డిప్యూటీ, ఎ.వి.జి.రాజు శ్రీధర్ నాయక్, నాగులు శ్రీనివాసరావు పాల్గొని భావి భారత పౌరులు ఇటువంటి కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతైనా అవసరం. దేశానికి అసలైన కథానాయకులు సైనికులు అని యువత గుర్తించిన నాడు దేశాభిమానం పరిఢవిల్లుతుందని తెలియజేశారు.

## ఘనంగా 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి జన్మదిన వేడుకలు



గాజువాక,జులై 26,ప్రభాతవార్త

మాజీ ఎంబిసి చైర్మన్, జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకిగోవిందరెడ్డి 55వ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకి గోవింద రెడ్డి యువ సేన ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, వార్డ్ ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి కాకి గోవింద రెడ్డికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసారు. అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగావార్డులో పలుసేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు చీరలు పంపిణీ, విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు అందజేశారు. ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ పిల్లలు అభిమానుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తనపై ఉంచిన నమ్మకానికి, ప్రేమ అభిమానాలకు ఎల్లపుడు కృతజ్ఞతగా ఉంటానని అన్నారు. ఇలాగే తనను ఎప్పుడు ఆదరించాలని ఊపిరి ఉన్నంతవరకు,ఆ భగవంతుడు శక్తిని ఇచ్చినంతవరకు ప్రజా సేవకే అంకితమవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కొయ్య ప్రసాద్ రెడ్డి, పలువురు నేతలు,కాపు తుంగ్లాం,తుంగ్లాం వివిధ సంఘాల సభ్యులు,కెజీఆర్ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జవాన్ అంధోనిరాజు, జనసైనికుడు సతీష్‌లకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



జమ్మూకాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన జ్ఞానాపురం చెందిన ఆర్మీ ఉద్యోగి అంధోని రాజు పార్థివదేహానికి దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం ఉదయం వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా దేశ సేవకు ఎంతో శ్రమించిన జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం 34వ వార్డు జనసైనికుడు ఉమ్మడి సతీష్ ఆకాల మరణానికి చింతిస్తూ ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అత్యంత పిన్న వయసులో చనిపోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. సతీష్ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలిపారు.

## మంచి పనులుచేసి జీవితాన్ని స్థారకం చేసుకోవాలి

### టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరాం



విశాఖపట్నం, జూలై26, ప్రభాతవార్త

మన నివసిస్తున్న సమాజం కోసం కొన్ని మంచి పనులు చేసి మన జీవితాలను సార్థకం చేసుకోవాలని రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరాం పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఉషోదయ జంక్షన్ వద్ద తన కార్యాలయంలో విశాఖ నగర టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బ్యారెడ్డి పోతనరెడ్డి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నెక్కంటి సత్తిబాబుల జన్మదినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనం నివసిస్తున్న సమాజం కోసం కొన్ని మంచి పనులు చేసి మన జీవితాలను సార్థకం చేసుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు పొందు తామన్నారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. 17వ వార్డు టీడీపీ యువ నాయకుడు చిన్నపిల్లి నరేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు దేముడు, తారక్, యశోద్, శాంతారావు పాల్గొన్నారు.

## 10 నుంచి ఇన్విటేషనల్ ఏపీ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్

### పోస్టర్ ఆవిష్కరించిన నిర్వాహకులు

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త



సూపర్ కిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 10న ఇన్విటేషనల్ ఏపీ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ 2025 పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ చైర్మన్ పొట్నూరి శ్రీనివాస్ పట్నాయక్ తెలిపారు. ఈనేపథ్యంలో పోస్టర్ ను నిర్వహకులు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా క్లబ్ చైర్మన్ పి.శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ ఏయూ బాక్సింగ్ హాలులో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌సీజీ క్యాన్సర్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఐపీహెచ్ ప్రసాద్, క్లస్టర్ హెడ్ డాక్టర్ ఆదిత్య కౌరా, క్యాన్సర్ విభాగం హెడ్ ఎస్ భరణికుమార్, కిక్ బాక్సింగ్ అంతర్జాతీయ రెఫరీ జి.ఆనందబాబు, పోటీల చీఫ్ ఆర్గనైజర్ సీహెచ్ ప్రసాదరావు, ఆర్గనైజర్ సీహెచ్ ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక



పద్మనాభం, జూలై 26,ప్రభాతవార్త

పద్మనాభం మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికను ఉపాధ్యాయులు శనివారం ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడిగా బోని చిన్నారావు, అధ్యక్షులుగా ఎంవివిఎస్ రెడ్డి, ఆర్‌వి నారాయణ, ఉపాధ్యక్షులుగా జి.భాస్కరరావు, మహిళా అధ్యక్షురాలుగా జె.కమలాదేవి, ప్రధాన కార్యదర్శిగా జి.సంజయబాబు, కోశాధికారిగా ఎ.త్రినాధలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులతో టిఆర్ అంబేద్కర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వంతో యుటిఎఫ్ పోరాటం చేస్తుందని అన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి!

### సహాయ కార్యదర్శి జె.వి.ఎస్.ఎం

జగదాంబ, జులై 26, ప్రభాతవార్త




ఎస్సీ,ఎస్టీల కోసం ప్రత్యేకంగా చేసిన చట్టాలు రోజురోజుకు నిర్వీర్య మవు తున్నాయని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్య నారాయణమూర్తి ధ్వజ మెత్తారు. నగరంలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన డిహెచ్ పిఎస్ జిల్లా ఐదవ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోరాటాలతోనే ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఆ చట్టంతోపాటు ఇప్పుడు చట్టాలను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్రం పట్టించుకోవట్లేదని దుయ్యబట్టారు. సిపిఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు కె.లోకనాథం మాట్లాడుతూ రాజ్యాంగం మీద నమ్మకం లేని వారు నేడు దేశాన్ని పాలిస్తున్నారని, రాజ్యాం గానికి ఉన్న గౌరవం జాతీయ జెండాపై ఉండాలని, కాని దాని స్థానంలో కాషాయం జెండా ముందు పెడు తున్నారని విమర్శించారు. బి హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వి.ప్రభాకర్, కె.సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో దళితులకు రావలసిన వాటా దామాషా ప్రకారం రావడంలేదన్నారు. సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు, ప్రొఫెసర్ అర్జున్, ప్రొఫెసర్ సూరప్పుడు, భీమ్సేన వార్ అధ్యక్షులు కె.చిన్నారావు తదితరులు ప్రసంగించారు.

## తల్లికి వందనంలో ఎస్సీలకు వివక్ష సరికాదు -విదసం డిమాండ్

జగదాంబ, జులై 26, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనంలో ఇంటర్ విద్యార్థులు అందరికీ 13 వేల రూపాయలు చెల్లించి ఎస్సీ బిడ్డలకు 8 వేల 500 మాత్రమే చెల్లించడం 4 వేల 500 రూపాయలు కోత విధించడం సరికాదని తక్షణమే మిగిలిన బకాయిలు ఎస్సీల తల్లుల ఖాతాలో జమ చేయాలని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు ఒక ప్రకటనలో డిమాండు చేసారు. గత ప్రభుత్వం లో అమ్మ వడి చెల్లింపుల్లో ఎలాంటి వివక్ష, తేడాలు లేకుండా అందరితో సమానంగా ఎస్సీ ఎస్టీ పిల్లలకు కూడా అమ్మవడి చెల్లించారని కూటమి సర్కారు సంవత్సరం తిరక్కుండానే దళితుల పథకాల్లో కోతలు ప్రారంభించడం తీవ్ర నిరాశకు గురిచేసిందని వెంకట రావు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం వాటాతో సంబంధం లేకుండా రాష్ట్రమే పూర్తిగా తల్లికి వందనం నిధులు విడుదల చేసి బకాయి నిధుల వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా 62వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు జన్మదిన వేడుకలు



గాజువాక, జులై 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెదేపా వార్డ్ శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం వార్డ్‌లో జరిగిన ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, వార్డ్ ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి మాలినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా మాలినాయుడు మాట్లాడుతూ అభిమానుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తనపై ఉంచిన నమ్మకానికి, ప్రేమ అభిమానాలకు ఎల్లపుడు కృతజ్ఞతగా ఉంటానని అన్నారు. ఇలాగే తనను ఎప్పుడు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, వివిధ సంఘాల సభ్యులు, మాలినాయుడు యువసేన సభ్యులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైల్వే, మెట్రో రైలు ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, జూలై 26 ప్రభాతవార్త



జిల్లా పరిధిలో చేపట్టనున్న విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు, సాధారణ రైల్వే లైన్ల విస్తరణ, ఇతర పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో మెట్రో రైల్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, ఇతర అవసరాలకు కోసం చేపట్టాల్సిన భూసేకరణ, నోటిఫికేషన్ల జారీ, ఇతర అంశాలపై సమీక్షించారు. విశాఖపట్టణం-గోపాలపట్టణం 3,4వ లైన్, పెందుర్తి-సింహాచలం నార్త్ స్టేషన్ మధ్యలో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ నిర్మాణం, వడ్లపూడి జంక్షన్, గాజువాక-కణితి రోడ్డు, దువ్వాడ-సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై చర్చ జరిగింది. ఎంత మేరకు భూమి అవసరం ఇప్పటి వరకు ఏం చర్యలు చేపట్టారు అనే అంశాలపై ఆరా తీసిన కలెక్టర్ మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-1లో భాగంగా మూడు కారిడార్లలో చేపట్టనున్న పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై చర్చించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఫారం-2 నోటిఫికేషన్ల ప్రక్రియను వేగంగా చేయాలని, నివేదికలను నిర్ణీత సమయంలో సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రభావిత కుటుంబాల పునరావాసం, పునర్నిర్మాణ పథకానికి సంబంధించి నిర్వహించాల్సిన సామాజిక సర్వేపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. స్ట్రక్చరల్ అవసరాలకు అనువైన ప్రయివేటు భూమి 9 ఎకరాల 22 సెంట్లు సేకరణపై వ్యూహాత్మకంగా వ్యవహరించాలని, నిబంధనలను అనుసరించి ముందుకెళ్లాలని సూచించారు. కాలపరిమితిని దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని హితవు పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, టూరిజం అధికారి మాధవి, పలువురు తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పారిశుధ్య పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 26 ప్రభాతవార్త

విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో రాత్రిపూట పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ప్రజారోగ్య అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-4 పరిధిలో పూర్ణ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో అర్ధరాత్రి పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర పరిశుభ్రత దృష్ట్యా రాత్రి పారిశుధ్య పనులను తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ నెల 23వ తేది బుధవారం అర్ధరాత్రి డైమెండ్ పార్కు, శంకరమఠం పరిసర ప్రాంతాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగినదని కమిషనర్ తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి పరిశీలనలో కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వారు నిత్యం నిర్వహిస్తున్న విధి విధానాలను, విధులకు సంబంధించి అందుతున్న పనిముట్లు, యూనిఫామ్ లు, ఇతర సౌకర్యాలు గురించి, అలాగే రోడ్లను శుభ్రం చేసి పోగు చేసిన వ్యర్థాలను క్లాప్ వాహనాలు ద్వారా తరలించే ప్రక్రియను కమిషనర్ పారిశుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. రాత్రిపూట విధి నిర్వహణలో వీధి కుక్కలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, తద్వారా విధులకు ఆటంకం ఏర్పడుతుందని, వాటి నుండి కాపాడేలా రక్షణ కల్పించాలని కమిషనర్‌కు పారిశుద్ధ్య కార్మికులు విజ్ఞప్తి చేయగా కమిషనర్ స్పందిస్తూ.. వీధి కుక్కలను విధులకు ఆటంకం లేకుండా రక్షణ కల్పించే చర్యలు వెంటనే చేపడతానని, భయభ్రాంతులకు గురికాకుండా చిత్తశుద్ధితో నిత్యం విధులు నిర్వహిస్తూ రోడ్లను, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దాలని వారికి కమిషనర్ సూచించారు. నగరంలో నిత్యం రాత్రి పూట పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల విధులకు వీధి కుక్కలు ఆటంకం కలిగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, వెంటనే వీధి కుక్కలను పట్టివేసి తగిన చర్యలు చేపట్టి తరలించాలని, వీధి కుక్కలను పట్టి వేసే కార్యక్రమాన్ని రాత్రిపూట కూడా నిర్వహించాలని సిటీ వెటర్నర్ అధికారి డా.ఎన్.కిషోర్ కుమార్‌కు కమిషనర్ అర్ధరాత్రి ఆదేశించారు. అలాగే నగర ప్రజలకు వీధి కుక్కల వలన ఆటంకాలు ఏర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని కూడా ఆయనకు ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం శనివారం ఉదయం పూర్ణా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వీధి కుక్కలను పట్టి వేసి, వాటికి వ్యాక్సినేషన్ వేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగినదని, రాత్రి సమయాలలో కూడా ప్రజలకు, పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందులు కలగకుండా వీధి కుక్కలను పట్టి వేసి తగిన చర్యలు చేపడుతున్నామని సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ స్పందిస్తూ తెలిపారు.

## 84వ వార్డులో సుమారు రూ.1.32కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, జూలై 26, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనకాపల్లి జోన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, వార్డ్ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీల బాబులతో కలిసి అనకాపల్లి జోన్ 84వ వార్డు పరిధిలోని సాలాపువాని పాలెం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనకాపల్లి అభివృద్ధికి శ్రీకారం చుట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం చేపడుతుందని తెలిపారు. 84వ వార్డు లోని సాలాపువానిపాలెంలో సీసీ రోడ్లు, సీసీ కాలువలు, ఆర్‌సిసి కల్వర్టులు, 5 కెఎల్ వాటర్ ట్యాంకు, పైప్ లైన్‌లు నిర్మాణానికి జీవీఎంసీ నిధులు సుమారు రూ.132.02 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అనంతరం అనకాపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి నియోజవర్గంలో పేదరిక నిర్మూలన, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా 84 వార్డులోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తదుపరి పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గం పరిధి ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, 84వ వార్డు పరిధిలో కోట్లాది రూపాయలు జీవీఎంసీ నిధులు వెచ్చించి ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను, అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, జోనల్ కమిషనర్ చక్రవర్తి జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజనీరు శేఖర్, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.






## నేడు పిఎసిఎస్ అధ్యక్షుల ప్రమాణస్వీకారం.. ఘనంగా ఏర్పాట్లు.!

**- హోం మంత్రి "అనిత" రాక.. జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు..**



**నక్కపల్లి, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గం లో ఉన్న పిఎసిఎస్ నూతన చైర్మన్ల ప్రమాణస్వీకారం ఆదివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో జరుగుతుందని డిసిసిబి చైర్మన్ కోన తాతారావు పాల్గొంటారని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేసే విషయంలో పెద్ద ఎత్తున కృషి చేయాలని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం మంత్రి అనిత ఆదేశాలు మేరకు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ అనకాపల్లి ఎం.పి సిఎం రమేష్,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బొత్తుల తాతయ్యబాబు,డీసీసీబీ చైర్మన్ కోనతాతారావు,డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ జిల్లాలో ముఖ్య నాయకులు ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొంటారని వారు చెప్పారు. ఈ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు చించెలుపు పద్దు, అమలకంటి అబద్ధం, వరహాలు, జానకి శ్రీనివాసరావు ,పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు పంపిణీ



**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త**

తిమ్మరాజుపేట జడ్పీహెచ్ హైస్కూల్ లో తోస ఆధ్వర్యంలో విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు పంపిణీ చేశారు. 7,8,9,10వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు అందచేసారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందచేసారు. కాఫీ రైటింగ్ బుక్స్, ఇతర స్టేషనరీ అందచేసారు. తోస కన్వీనర్ కాండ్రేగుల వెంకట అప్పారావు అధ్యక్షతన ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ జే శ్రీ రావు చే వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగలక్ష్మీ కృష్ణారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, సెక్రటరీ దాడి దుర్గారావు, ట్రెజరర్ మల్ల అప్పలనాయుడు, సభ్యులు వెంకటరెడ్డి నాయుడు, జగన్, దివాకర్, నాగమాణిక్యాల నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ అప్పారావు పాల్గొన్నారు. అలాగే స్కూలు ఆవరణలో సీసీ కెమెరాలు నిమిత్తము ఎస్ కే వి ఆర్ కుమార్ 15 వేల రూపాయలు అందచేసారు. అలాగే స్కాలర్ షిప్ లకు నగదు రూపంలో సహకరించిన మల్ల లక్ష్మీనారాయణ, ఎస్ టి వి రాజేశ్వరరావు, ఎస్వీఆర్ నాయుడు, కే మోహన్, ఈ. రవి వర్మ, డాక్టర్ బి.వి లక్ష్మణరావు, వై వెంకటరమణ, ఎం అప్పలనాయుడు, పొట్నూరు ప్రదీప్ కుమార్, తదితరులకు తోసా కమిటీ ధన్యవాదాలు తెలిపింది.

## ఎమ్మెల్యేల సమక్షంలో ఘనంగా మల్లు నాయుడు జన్మదిన వేడుకలు



**చోడవరం, జూలై 26, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం చోడవరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలప్రసాదరావు, చోడవరం నియోజకవర్గ ముఖ్య నాయకులు గేదెల సత్యనారాయణ, గోకివాడ కోటేశ్వరరావు, ఎంవివి సత్యనారాయణ, దేవరపల్లి వెంకట అప్పారావు, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి చిన్న, మండల పార్టీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పసందైన విందు భోజనంలో పాల్గొన్నారు.

## జడ్జిని మర్యాదపూర్వక కలిసిన సీఐలు



**చోడవరం, జూలై 26, ప్రభాతవార్త**

చోడవరం సైన్త్ ఏడీజే కోర్ట్ జడ్జ్ అయిన ఎం హరినారణ ని శనివారం చోడవరం, కొత్తకోట,పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసి, న్యాయవ్యవస్థ పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు.

## డ్రగ్స్ వినియోగం జీవితానికి ప్రమాదకరం



**చోడవరం, జూలై 26, ప్రభాతవార్త**

డ్రగ్స్ వినియోగం జీవితానికి ప్రమాదకరమని స్థానిక ఎస్సై బి జోగారావు శనివారం చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం మానవ జీవితంపై కలిగించే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యత మోటార్ వాహన చట్టాలలోని ముఖ్యాంశాలపై సమగ్రంగా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను నేరాల నుంచి దూరంగా ఉండాలని, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఎన్నో సందేహాలను అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## మత్స్యకార సంఘంలో వివాదంపై.. ఇరువర్గాలపై బైండోవర్



**గొలుగొండ జులై 26, ప్రభాతవార్త**

రావణాపల్లి రిజర్వాయర్లో చాప పిల్లల పెంపకం పై తలెత్తిన వివాదం లో స్వదేశీ మత్స్యకార రెండు వర్గాలుగా విడిపోయింది. గత వారం అవలో చేప పిల్లలు విడుస్తానంటూ చైర్మన్ కు వ్యతిరేకంగా మాజీ చైర్మన్ వర్గీయులు ప్రయత్నించిన సంగతి అందరికీ తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం సమస్యలు పరిష్కారం వేదికలో తహసిల్దార్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇరువర్గాలపై బైండవర్ నమోదు చేశారు. ఆరు నెలలపాటు అవలో ఎటువంటి చర్యలకు పాల్పడవద్దని వివాదాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆదేశాలను ధిక్కరిస్తే తదుపరి చర్యలు ఉంటాయని అంతవరకు సమన్వయం పాటించాలన్నారు. అధ్యక్షుడు నక్కా రమణ, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఇరువర్గాలు పోలీస్ సూచనలు, తహసిల్దార్ ఆదేశాలను ఆచరించాలన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి అందరూ సహకరించాలి..

**- సమిష్టి కృషి తోటే ఏదైనా సాధ్యమవుతుంది**
**: కలెక్టర్ విజయకృష్ణన్**
**- పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి వీలవుతుంది: ఎమ్మెల్యే సుందరపు**








**ఎలమంచిలి, జులై 26, ప్రభాతవార్త**

నియోజకవర్గం అచ్చుతాపురం మండలంలో గల ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం ప్లాస్టిక్ వాడకంపై జరిగే అనర్థాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ కవర్లను వినియోగించడానికి పూర్తిగా నిషేధించాలని అప్పుడే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించగలమని అన్నారు. ఇది అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే సాధ్యమవుతుందని ఒక్క అధికారులు లేక నాయకులు చెబితే సాధ్యపడదని ప్రజలు తమంతట తామే ప్లాస్టిక్ కవర్లను వాడకం మానివేసి ఇంటి వద్ద నుండే బయటికి వచ్చేటప్పుడు గుడ్డ సంచులను తెచ్చుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం కూడా ఉందని దీనిని మనం అందరం ప్రత్యక్షంగా చూస్తున్నామని అలాంటప్పుడు ప్లాస్టిక్ కవర్లను వాడకాన్ని మానివేస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. అనకాపల్లి జిల్లాలోని ఎలమంచిలి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్లాస్టిక్ కవర్లో వాడకాన్ని నిరోధించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. సి ఎస్ ఆర్ నిధులతో 40 రిక్షాలు సమకూర్చిన లైఫ్ సైన్సెస్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వేస్ట్ మేనేజ్మెంట్లో ద్వారా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడటానికి వీలవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ తో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని సాధారణ ఏరియాలో 42 సరిపోయినప్పటికీ జగన్నాధపురం వంటి కొండ వారు ప్రాంతాలలో ఎక్సాలు లాగడం ఇబ్బందిగా ఉంటుంది కనుక ఆప్రాంతాలకు అవకాశం ఉన్నంతవరకు ఇవి ఆటోలు కానీ ట్రాక్టర్లు కానీ ఇప్పించాలని కోరారు. మోసయ్యపేట గ్రామస్తులు డ్రైనేజీ నిర్మాణ సమస్య వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటికే గ్రామాల్లో కూడా పనులు ప్రారంభించామని అన్నారు. ఈ సిఎస్ఆర్ నిధులతో 40 నిమిషాల సమకూర్చిన కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థినీలు..నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త**



విద్యార్థినీలు సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఉమెన్ ఎస్ఐ పి. రాములమ్మ అన్నారు. శనివారం అనకాపల్లి శ్రీ ఆదినారాయణ మహిళా డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు బల్లా నాగభూషణం నిర్వహించిన వ్యాసరచన పోటీలో భాగంగా ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోస్ అప్రిషియేషన్ సర్టిఫికెట్స్, మెడల్స్ ను విద్యార్థినీ లకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ అనేది స్కూల్ డేస్ నుంచే నేర్చుకోవాలని, అక్కడ నుంచే మనం మన కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత రోజుల్లో మహిళ పైన జరుగుతున్న నేరాలు, ఘోరాలు గురించి తెలుసుకుని అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ జోలికి పోవద్దని, అపరిచిత వ్యక్తులు నమ్మి మోసపోవద్దని, ఆన్లైన్ లోన్ యాప్స్ డౌన్లోడ్ చేయొద్దని, సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 19 30 కి టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని, మన వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ అనవసరంగా ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, కార్యక్రమ నిర్వహకులు బల్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మాదిరిగానే ఏపీలో క్రైస్తవ సర్టిఫికెట్లను రద్దు చేయాలి

**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త**




హిందువులు,బౌద్ధులు, సిక్కు మతాలవారు కాకుండా ఎస్సీల నుండి క్రైస్తవ మతం స్వీకరించిన వారిని గుర్తించి వారు తీసుకున్న ఎస్సీ సర్టిఫికెట్లను రద్దు చేయాలని హిందూ షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోని గణేష్ డిమాండ్ చేశారు, స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించి మతాచారాలు పాటిస్తూ హిందువులుగా తప్పుడు మార్గంలో ఎస్సీ సర్టిఫికెట్లను పొందుతున్నారని, దానితో నిజమైన ఎస్సీలు ఉద్యోగ, ఉపాధి, విద్యకు, రాజకీయాలకు దూరం అవుతున్నారని అన్నారు, నేడు మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. అదే మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను గౌరవించి ఇచ్చిన జీవోలను అమలుపరచి దళితుల హక్కులను పరిరక్షించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మైలపల్లి పోతురాజు, ప్రతినిధులు దొమ్మేసి సత్యారావు, వాడల సంజీవరావు, కసిపల్లి మానిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ పార్క్‌కు భూములు ఇచ్చేది లేదు..

**జానకయ్యపేట రైతులు స్పష్టీకరణ.!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం సిహెచ్ ఎల్ పురం, రెవెన్యూ జాన కయ్య పేట గ్రామంలో 191 ఎకరాల 77 సెంట్లు భూమి బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు భూ సేకరణకు ప్రభుత్వం మే 27వ తేదీన 6ఏ నోటీస్ పత్రికలు ద్వారా ప్రచురించడం జరిగిందని,దీని నిరసిస్తూ ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళన చేపట్టిన జానకయ్య పేట రైతులు శనివారం రాతపూర్వకంగా భూములు ఇవ్వమని నక్కపల్లి తహసిల్దార్ నరసింహామూర్తికి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి మాట్లాడుతూ జానకయ్యపేటలో అందరూ చిన్న, సన్నకారు రైతులని ఈ భూమిని నమ్ముకుని కుటుంబాలు పోషించుకుంటున్నారని, కొంతమంది గొర్రెలు మేకలు ఈ భూముల్లో మేపుకొని జీవనోపాధి పొందుతున్నారని, ఇటువంటి గ్రామంలో 191 ఎకరాల 77 సెంట్లు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణ చేపడితే వీరంతా జీవనోపాధి కోల్పోయి తీవ్రంగా నష్టపోతారని ,వెంటనే ప్రభుత్వం ఈ భలవంతపు భూసేకరణ ఆపాలని, ఇచ్చినటువంటి నోటీసును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు తమ భూములు ఇవ్వబోమని అభ్యంతరాలు తెలుపుతున్నప్పటికీ అవేమీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా ఆగస్టు ఆరవ తేదీన బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు పై చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణ సామాజిక పర్యావరణ నివేదికలో ఈ గ్రామం యొక్క 191 ఎకరాలని చేర్చి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం కొరకు పూనుకోవడం చట్ట ఉల్లంఘణ అవుతుందని, ఇది రైతులను నిలువునా మోసం చేసి చట్టాలను ఉల్లంఘించినట్టని తెలిపారు. రెవెన్యూ అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం లో రాష్ట్రంలో ఏ నియోజకవర్గం లో లేని విధంగా అభివృద్ధి, పరిశ్రమలు పేరు తో పేద రైతులు వద్ద నుండి భూ దోపిడీ చేసి వేల ఎకరాలు పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతున్నారని తెలిపారు. ఇది ఎలా అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వై.తాతబాబు,ఎం.బాబ్జీ, ఎం.క్రృష్ణ, ఎం.రమణ, డి.సత్తిబాబు, కె.అప్పలరాజు, డి.రామక్రృష్ణ, సిహెచ్.వెంకటేష్, పి.సత్తిబాబు, కె.నానాజీ, సి.హెచ్.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు భూములు ఇచ్చేది లేదు.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**




మండలంలోని సిహెచ్ ఎల్ పురం రెవెన్యూ పరిధి లో ఉన్న జానకయ్యపేట గ్రామానికి చెందిన భూములు ఏపీఐఐసీ బల్క్ డ్రగ్స్ కు సేకరించేందుకు సిద్ధం అవ్వడం దారుణమని, ఎట్టి పరిస్థితుల భూములు ఇచ్చే ప్రసక్తి లేదని కోరుతూ శనివారం మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు ఆధ్వర్యంలో కురందాసు అప్పలరాజు, చందక నానాజీ, దేవర అప్పలరాజు, కురం దాసు నానాజీ, దేవర రామకృష్ణ, దేవర సత్తిబాబు, మామిడి కృష్ణ తదితరులు రైతులు తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఆయన జిల్లా అధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

## మండలవిద్యాశాఖాధికారులను సత్కరించిన ప్రధానోపాధ్యాయులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నక్కపల్లి మండలం ఉన్న ప్రధానోపాధ్యాయులు మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తో పాటు,ఇటీవల అదనపు విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన ఉద్దండపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రుత్తల నాగన్నదొరలను పాఠశాలల పనివేళల అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవవరం హైస్కూల్ హెచ్.ఎమ్. వేమగిరి నూకరాజుతో పాటు పలువురు హెచ్.ఎమ్‌లు ఎంఈవోల సేవలను కొనియాడారు. అనంతరం నూతనంగా వచ్చిన హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల అభివృద్ధి ప్రణాళికలు, పాఠశాలలో మోళికంగా ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చించారు.ఈ ఏడాది వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించడంతో పాటు ప్రతీ పాఠశాలలో మంచి ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలని ఎంఈ వో కే.నరేష్, నాగన్నదొరలు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ,శ్రీలక్ష్మీ, ఎస్.జయశ్రీ, వరలక్ష్మి, పి.విజయ, బషీర్ ఖాన్, లక్ష్మీ, గొడిచర్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, సీ.ఆర్.పీలు దాకారపు అప్పారావు, దేవి,జ్యోతి, అప్పలనాయుడు, శేఖర్, గంగేశ్వరరావు,శివలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సత్కారం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ముకుందరాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు పంపన బోయిన వెంకటరావులను ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొన్నబత్తుల నాగరాజు, ఉపాధ్యా యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభలో చైర్మన్ హరికృష్ణ, వియ్యపు శ్రీనివాసరావు, దార్ల నాగరాజు, బుద్దాల శ్రీను, ఉపాధ్యాయులు రంగబాబు, నానాజీ, సతీష్,శివ, విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామపెద్దలు, సభ్యులు పాల్గొని ఘనంగా సత్కరించారు. గత రెండు సంవత్సరాల లో ఎంతో అంకిత భావంతో పని చేసి మోడల్ స్కూల్ రావడంలో తనదైన మార్గంలో కృషి చేసి పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించడం లో కీలకపాత్ర వెంకటరావు పోషించారని చైర్మన్ అన్నారు. ఇంతటి గొప్పవ్యక్తి నీ గౌరవించుకోవడం మా గ్రామానికే గర్వకారణం అని గ్రామ సర్పంచ్ వియ్యపు శ్రీనివాసరావు కొనియాడారు.

## క్షత్రియ కళ్యాణ మండపానికి సహకరించండి..

**- ఎంపీ సీఎం రమేష్‌కు వినతి.!**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని డిఎల్ పురం గ్రామంలో క్షత్రియ కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయా లని కోరుతూ శనివారం అనకాపల్లి ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కు క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ నాయకత్వంలో విశ్రాంతి ఉపాధ్యాయులు బుద్ధరాజు దశరథరాజు, వి. సూర్యనారాయణ రాజు ,వర్మ, నాగరాజు తదితరులు కలిసి ఉన్న వారిలో ఉన్నారు.

## 25 మంది హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతి

**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త**

అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో 1990 బ్యాచ్ 25 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లకు బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఉమ్మడి జిల్లా 1990 బ్యాచ్‌కు చెందిన అనకాపల్లి జిల్లా మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పనిచేస్తున్న 25 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐ (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్) హోదాలో పదోన్నతి కల్పించడమై జిల్లా పోలీసు శాఖ గర్వపడుతుందన్నారు. వీరిలో 16 మంది అనకాపల్లి జిల్లా పోలీస్ యూనిట్ కు, 9 మంది అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని పదోన్నతి పొందిన సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులను అభినందిస్తూ మాట్లాడుతూ – "పదోన్నతి అనేది కేవలం గౌరవం మాత్రమే కాదు, బాధ్యతల భారంకూడా. కొత్త హోదాలో మరింత నిబద్ధతతో, క్రమశిక్షణతో, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆశిస్తున్నాను. మీరు తమ పనితీరును నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను మెరుగుపరచాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. జీవితాంతం సేవలందించిన వారి కృషికి ఇది ప్రతిఫలంగా నిలుస్తూ, ఈ పదోన్నతులు ఇతర సిబ్బందికి కూడా ప్రేరణగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బీమా భాయ్ పదోన్నతి పొందిన సిబ్బంది పాల్గొన్నారు.



Main tab page 62_Main tab page 62.qxd 7/26/2025 11:52 PM Page 1






# రీసర్వే మరింత వేగవంతం కావాలి.. సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదు






**- పిజిఆర్ఎస్ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు**

**పాడేరు, జూలై 26, ప్రభాతవార్త**

రీసర్వే మరింత వేగవంతం కావాలని, సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులకు స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, రికార్డుల క్రమబద్ధీకరణ, రీ సర్వే, పిజిఆర్ఎస్ తదితర అంశాలతో సహా కీలక కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు చేపడుతున్న రెవెన్యూ తదితర పనులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం సర్వేసెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, మండల సర్వేయర్లు, సర్వే డీటీలు రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ పార్సెల్ మ్యాప్ సక్రమంగా ఉండాలని, సర్వేలో ప్రభుత్వ భూముల నిర్ధారణపై దృష్టి సారించాలని, సొంత ఇల్లు లేని పేదవారు ఉండరాదని తేల్చిచెప్పారు. అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేసేందుకు గుర్తించాలని అన్నారు. ఏజెన్సీ పరిధిలో ఉన్న సమస్యలపై సమీక్షించారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం జిల్లాస్థాయిలో సమీక్షలు చేపడుతుందన్నారు. రీసర్వేను సమన్వయంతో వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇళ్ళు లేని వారిని గుర్తించి వారికి ఇళ్ళు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ సభలలో పలు సమస్యలు వచ్చాయని, వాటిని పరిగణలోకి తీసుకోవడం జరిగిందని, శతశాతం రీసర్వే జరగాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 2027 డిసెంబర్ మాసాంతానికి రీసర్వే శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారని వివరించారు. గ్రామ స్థాయిలో పనుల పురోగతికి విఆర్ఓలు కీలకమని, రీసర్వే నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ విషయమై పలువురు తహసీల్దార్లు రీసర్వే నిర్వహణలో తలెత్తిన సమస్యలను వివరించగా, పలు సూచనలు చేస్తూ, దిశా నిర్దేశం చేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన వినతుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ పరిష్కారాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన గ్రీవెన్స్ పిటిషన్ లలో తిరస్కరించిన అన్ని పిటిషన్ లనూ ఆడిట్ చేసి,నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని, దరఖాస్తు దారునికి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సర్వే ట్రైనింగ్ అకాడమీ జె డి, ఎస్టిఎ సిహెచ్. వి ఎస్ ఎన్ కుమార్, సెంట్రల్ సర్వే ఆఫీస్ ఆర్డిడి, సిఎస్ఓ కేజియా కుమారి, డిప్యూటీ డైరెక్టర్ డిఎల్బిఎల్ కుమార్, ఐఓఎస్, ఎస్టిఎ ఎస్. నాగేశ్వర రావు ఉన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జేసి డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, ట్రైని కలెక్టర్ కె, సాహిత్, డిఆర్ఓ కె.పద్మలత, ప్రత్యేక ఉపకలెక్టర్ ఎం.వి,ఎస్.లోకేశ్వరరావు తహసీల్దార్లు, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో వైద్యశిబిరాలు

**రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త**




రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి చొరవతో లాగరాయి పి. హెచ్. సి పరిధిలో కింద్ర, లాగరాయి, గడుఓకుర్తి ప్రాంతాల్లో డా. శరత్ చంద్ర పర్యవేక్షణలో శనివారం వైద్య శిబిరాలను నిర్వహించారు. కింద్ర లో యం. ఎల్. హెచ్. పి బాగ్యలక్ష్మి 38 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి బాగ్యలక్ష్మి, ఏ. ఎన్. యం. లు వరహాలు, రాఘవ, హెల్త్ అసిస్టెంట్ రామిరెడ్డి పాల్గొన్నారు. గడుఓకుర్తిలో డా. శరత్ చంద్ర పర్యవేక్షణలో 47 మంది రోగులకు యం. ఎల్. హెచ్. పి. సుష్మ వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి. సుష్మ, ఏ. ఎన్. యం. కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ రాజబాబు, ఆశలు రాఘవ, దేవి, వెంకటలక్ష్మి, జి. సుభద్ర, వెంకటలక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు. లాగరాయిలో ఏ. ఎన్. యం. లు నాగలక్ష్మి, లక్ష్మమ్మ లు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

## తస్సార్ సిల్క్‌కేంద్రాన్ని పరిశీలించిన గిరిజన సంక్షేమ కార్యదర్శి

**- చింతూరు ఐటీడీఏలో అధికారులతో సమీక్షా సమావేశం**

**చింతూరు జూలై 26 ప్రభాతవార్త**



చింతూరు ఐటీడీఏ పరిధిలోని కూనవరం మండలం పైడిగూడెం లో ఉన్న తస్సార్ సిల్క్ ఉత్పత్తి కేంద్రాన్ని, శిక్షణ కేంద్రాన్ని, గిరిజన సంక్షేమ కార్యదర్శి మల్లి కార్జున నాయక్ సందర్శించారు. చింతూరు ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ తో కలిసి ఆయన తస్సార్ కేంద్రాన్ని పరిశీలించి, పట్టు గూడుల నుండి పట్టు దారాన్ని తీయటం, పట్టు వస్త్రాల తయారీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సిల్క్ దారాన్ని తీస్తు, వస్త్రాల తయారీ పై శిక్షణ పొందుతున్న మహిళలతో వారికి అందుతున్న శిక్షణ, జీవ భృతి గురించి అడిగి తెలుసుకున్నారు. . ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ 2021లో పట్టు కాయల నుండి దారం తీయటం కోసం 50 మందికి శిక్షణ ఐటిడిఏ చింతూరు ద్వారా ఇవ్వటం జరిగిందని, 2025 ఏప్రిల్ నుండి పట్టు దారం నుండి వస్త్రం తయారీ శిక్షణను 50 మందితో ప్రారంభించడం జరిగిందని ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ అధికారి కమిషనర్ కు తెలిపారు. వస్త్రం తయారీ తర్వాత దాని కి ప్రింటింగ్, డైయింగ్,మరియు డిజైన్ వర్క్స్ కొరకు మరో గోదాం ఏర్పాటు చేయటం జరుగుతుంది అని తెలిపారు. గిరిజన సంక్షేమ కార్యదర్శి శిక్షణ కేంద్రం ను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారికి ఈ శిక్షణ కు సంబంధించిన కొన్ని సూచనలు చేశారు. అనంతరం చింతూరు ఐ టీ డి ఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమ కార్యదర్శి వివిధ శాఖల అధికారుల తో రివ్యూ సమావేశం నిర్వహించారు. చింతూరు మండలంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ను సందర్శించి ఎనిమిదోవ తరగతి విద్యార్థుల తో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పి ఓ అపూర్వ భరత్, ఏ పి ఓ జగన్నాథ రావు, ఐటిడిఏ ఈ ఈ మురళి, డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ పుల్లయ్య, డి డి రుక్మాదయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,జూలై 26, ప్రభాతవార్త**




పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజక వర్గం గరుగుబిల్లి మండలం కొంకిడివరం పంచాయతీ గ్రామంలో కురుపాం నియోజక వర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరీ ఆధ్వర్యంలో లో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు,జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలు స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని కొంకిడివరం గ్రామంలో మహిళలు పెద్దలు ఘన స్వాగతం పలికారు వారి కోరిక ఊరికి రహదారి సౌకర్యం కల్పించమని చెప్పినారు రహదారి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మహిళలు చిన్నపిల్లలతో గ్రామమంతా కలియతిరిగి ఎమ్మెల్యే మార్క్ చూపించారు. కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళగా చేసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక శాసన సభ్యులు జగదీశ్వరి కురుపాం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక మండల పార్టీ అధ్యక్షులు అక్కెన మధుసూదనరావు, స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిటిడి బోర్డ్ డైరెక్టర్ లావణ్య, ఎంపిపి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నాయకులు తవిటి నాయుడు, పురుషోత్తం నాయుడు, ముదిలిబాబు విజయవాడకుకం, అంబటి రాంబాబు, సింహాచలం, దొంకాడ రామకృష్ణ, పి వెంకట్ నాయుడు, జి సుదర్శన్ రావు, డి వెంకట్ నాయుడు, రంజిత్ కుమార్, భుజంగరావు, కొండయ్య, శేఖర్, జగదీష్, శంకర్రావు, బూత్ ఇంచార్జ్ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సాంప్రదాయ పద్ధతిలో పర్యాటకులకు విడిది సౌకర్యం

**- గిరిజనులకు ఆర్థికంగా ప్రోత్సాహం - గిరిజన పర్యాటక అభివృద్ధి మేనేజర్ జి దాసు**

**చింతపల్లి, జూలై 26, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లో సాంప్రదాయ పద్ధతిలో వసతి సౌకర్యం కల్పించడంతో పాటు గిరిజనులకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పర్యాటక శాఖ మేనేజర్ గరికన దాసు అన్నారు. శనివారం మండలంలో గల పర్యాటక ప్రాంతాలైన లంబసింగి, తాజంగి పంచాయతీలలో పలు గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన మారేడుమిల్లి, లంబసింగి, అరకు ప్రాంతాల్లో ట్రైబల్ హోమ్ స్టే పేరిట ప్రాచీన గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో విడిది చేయడానికి ఏర్పాట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాయని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రాంతాలైన చీకటి మామిడి, రింగుడు మెట్ట, లంబసింగి, బంతి బయలు ,భీమనాపల్లి లబ్బంగి తాజంగి రిజర్వాయర్ తాజాగా ఎంపిక చేసిన గ్రామాలలో ఐదు నుండి పది గృహాలను గుర్తించి గృహ యజమానుల ఆసక్తి మేరకు హోం స్టేలుగా మార్పు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజనుల ఆసక్తి మేరకు విడిది గృహంలో పర్యాటకులకు అన్ని మా మోలిక సౌకర్యాల కల్పనకు ఒక్కొక్క ఇంటికి రెండు నుండి మూడు లక్షల వ్యయం చేయనున్నట్లు ఆయన తెలిపారు . ఈ వసతి గృహంలో వచ్చే ఆదాయం గృహ యజమానులకు వర్తిస్తుంది అన్నారు. గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కొంతమేర సహాయ పడాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే మారేడుమిల్లిలో సర్వే పూర్తి అయిందని అరకు లో ఈ సర్వేను సోమ మంగళవారాల్లో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యాటక సీజన్ నాటికి ఈ హోం స్టేలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ ఆర్కిటెక్ నిషిత గోయల్, డి ఈ పి. రాము, లంబసింగి రిసార్ట్ మేనేజర్ అప్పలనాయుడు, లంబసింగి, తాజంగి సర్పంచులు కొర్ర శాంతి కుమారి, వంతల మహేశ్వరి, వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కుర్రా రఘునాథ్, దేపూరి గిరి, నూకరాజు, సరమండ నాగరాజు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి నూతన విగ్రహావిష్కరణ

**పాడేరు, జూలై 26, ప్రభాతవార్త**





పాడేరు శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి సమేత రాజరాజేశ్వరి (గిరి కైలాష్)ఆలయంలో నూతనంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి నూతన విగ్రహావిష్కరణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి డాక్టర్ తమర్భ నరసింగరావుఆలయ ప్రధాన అర్చకులు రామం,ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం విగ్రహ ఆవిష్కరణ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఉప సర్పంచ్ భూరెడ్డిరామునాయుడు దంపతులు,వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్,మాజీ జడ్పీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, ఆలయ ప్రధాన కార్యదర్శి ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతులు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ఆలయ ఉపాధ్యక్షులు రామారావు భాగ్యలక్ష్మి, వంతెన్న రాజబాబు గాయత్రి, కోమ్మోజు వెంకటరమణ దంపతులు, సిద్ధనాతి కొండలరావు, బొడ్డు ముకుందరావు, మాడగల ధర్మారావు వెంకటలక్ష్మి దంపతులు,కీముడు ప్రభాకర్ రావు దంపతులు, కొట్టగుల్లి కొండాజి దంపతులు, శెట్టి నాగరాజు,పి రవిశంకర్, రామకృష్ణ, ఉడా త్రినాధరావు, ఆకాశపు సోమరాజు, శ్రీనాథ్ శ్రీనివాస్, యాదగిరి శ్రీనివాస రావు, విజయలక్ష్మి హార్డ్వేర్ లలిత రామ్, కొణతాల సతీష్, విజయ్‌కుమార్, కోన శ్రీను,సాధనాల ఈశ్వరమ్మ, బొడ్డేటి వరలక్ష్మి, స్వరూప,లకే రత్నా భాయ్, పతి త్రిమూర్తులు, అంబటి జదీష్,మాగాపు మోహన్ అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ దివాస్ గంజాయిపై అవగాహన కల్పించిన పోలీసులు


**అరకులోయ, జూలై 26, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో "కార్గిల్ విజయ దివాస్" కార్యక్రమం జరిగింది. అలాగే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు "గంజాయి పై పోలీసులు అవగాహన" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 26 న "కార్గిల్ విజయ్ దివాస్" జరుపుకుంటామని, ఎందరో జవానుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా, ఇండియన్ ఆర్మీ సాధించిన విజయానికి గుర్తుగా ఈ దినాన్ని జరుపుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థులందరూ గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని, అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి జిల్లా డిఎస్పి సహబాద్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ, గంజాయి ఏ రూపంలో అయినా వినియోగించిన,రవాణా చేసిన, పండించిన, శిక్ష అనుభవించాల్సి వస్తుందని, గంజాయి రవాణాలో ఎక్కువగా ఆదివాసి యువత చిక్కుకుంటున్నారని, దీని వలన 5 నుంచి 20 సంవత్సరాలు వరకు శిక్ష ఉంటుందని తెలిపారు. యువత రేపటి సమాజానికి ముఖ్యం. కాబట్టి యువత గంజాయి బారిన పడకుండా ఉండాలని, ప్రతి ఒక్కరూ విద్యా నైపుణ్యాలను నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కాగా కార్గిల్ ప్రాంతాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించినప్పుడు కార్గిల్ యుద్ధం జరిగిందని, 1999 జూలై 26న యుద్ధాన్ని ముగించుకొని, విజయాన్ని సాధించి రావడం వలన జూలై 26 న కార్గిల్ విజయ దివాసు గా జరుపుకుంటామని చెప్పారు. అలాగే అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేయడానికి యువత పోలీసుశాఖ కు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు పి నాగబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా సీఐ హిమగిరి పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారుల సమస్య పరిష్కారంకై... 28న ఛలో ఐటీడీఏ విజయవంతం చేయండి

**రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త**





మండలంలో రహదారుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని గిరిజనులు విజయవంతం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల కార్యదర్శి కొండ్ల సూరి బాబులు శనివారం ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఇటీవల రహదారులు నిర్మించాలంటూ గిరిజనులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముట్టడించిన నేపథ్యంలో వారం రోజుల్లో ఆయా గ్రామాల గిరిజనులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఉన్నతాధికారుల హామీతో గిరిజనులు ఆందోళన విరమించారని లోతా రామారావు అన్నారు. నెల రోజులు కావస్తున్న అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడంతో అమ్మిరేకుల, డి మల్లవరం,బొరుగుపల్లి, జడ్డంగి నుండి వనకరాయి, పాకవెల్తి, జమ్మిసావిడి నుండి సింగంపల్లి, కింద్ర కాలనీ నుండి ముంజవరపాడు వెళ్లే గిరిజన గ్రామాల రహదార్లు పూర్తి స్థాయిలో నిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆయా గ్రామాల గిరిజనులతో రంపచోడవరం ఐటీడీఏ ఆవరణలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ధర్నా, ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరుగుతు న్నట్లు రామారావు,సూరిబాబు అన్నారు. కార్యక్రమాన్ని గిరిజనులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## చినుకు పడితే చిత్తడే అరకు వారపు సంత మైదానం దుస్థితి

**డుంబ్రిగుడ రూరల్, జూలై 26, ప్రభాతవార్త**



మండలం లోని అరకు వారపు సంత మైదానం చినుకు పడితే చిత్తడే అనే చందంగా అనే విధంగా తయారైంది. అన్నేక ప్రాంతాల నుంచి గిరిజనులు పండించిన కాయగూరలు, ఇతర సామాగ్రిను విక్రయానికి తీసుకొస్తే వర్షాకాలంలో విక్రయానికి ఎటువంటి అవకాశం లేకుండా బురదలో విక్రయాలు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. వారపు సంత మైదానంలో బురదను తొలగించి సీసీ మైదానం ఏర్పాటు చేయాలని అనేకసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంత మైదానంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని వ్యాపారులు, గిరిజనులు కోరుతున్నారు .

## జిసిసి డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**అరకు రూరల్, జూలై 26, ప్రభాతవార్త**

అరకులోయ జిసిసి లో పనిచేస్తున్న డైలీ వేజ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని శనివారం జిసిసి డ్రైవర్లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 తుఫాను ప్రకృతి విలయతాండవం నుండి కరోనా మహమ్మారి విపత్కర సమయాల్లో కూడా డిసిసి డ్రైవర్లు చిత్తశుద్ధితో విధులు నిర్వహించినట్లు తెలిపారు. కరోనా కాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా, గిరిజన ప్రాంతంలో కొండ, వాగు, రోడ్లు సక్రమంగా లేని ప్రాంతాలకు కూడా నిత్యవసర సరుకులను మండల కేంద్రం నుండి చివరి ప్రాంతంలో ఉన్న డి ఆర్ డిపో ఎఫ్.పి షాప్ డీలర్ల కు సమయానికి చేరవేసామని తెలిపారు. కరోనా కాలంలో ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహించామని , మాకు ఎటువంటి ప్రభుత్వ భీమ సౌకర్యం లేకపోయినా, విధి నిర్వహణలో నిస్ఫూర్తితో ఊపిరి పీల్చుకొని ఉన్నామని తెలియజేశారు. జిసిసి అధికారులు, ప్రభుత్వాలు మారినా, డ్రైవర్ల జీవితాలు మాత్రం మారడం లేదని వాపోయారు. జి సి సి డ్రైవర్ల సంక్షేమం కోసం ఎన్నో దఫాలుగా జిసిసి అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని అన్నారు. కనీసం డ్రైవర్లకు చెల్లిస్తున్న గౌరవ వేతనం నుండి ఈపీఎఫ్ వాటా ఈఎస్ఐ సదుపాయాలు జిసిసి కార్యాలయం నుండి నేరుగా జమ చేయాలని పలుమార్లు విన్నతి సమర్పించిన అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా జిసిసి అధికారులు తక్షణ చర్యగా ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ సదుపాయాలను జిసిసి యే నేరుగా మా వాటాను ఈపీ ఎఫ్ జమ చేయాలని, అలాగే జిసిసి ఉన్నత కార్యాలయం లో పనిచేస్తున్న డ్రైవర్లకు జీసీసీ ద్వారా ఈపీఎఫ్, ఈఎస్ఐను నేరుగా జమ చేస్తున్నట్లు జిపిసిఎంఎస్‌ను సైట్ కార్యాలయం వద్ద విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లకు కూడా జిసిసి నేరుగా ఈపీఎఫ్ ఈఎస్ఐ జమ చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిసిసి డైలీ వేజ్ డ్రైవర్ల యూనియన్ ఏ.పీ అధ్యక్షులు త్రినాథ్, ఉపాధ్యక్షులు ఎన్ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుంట సీమలో బాబు షూరిటి మోసం గ్యారంటి కార్యక్రమం

**- ఎంపీపీ బాకా ఈశ్వరి**

**డుంబ్రిగుడరూరల్, జూలై 26, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిల బట్టుకోలేక పోతే ప్రజాలు ఎలా జీవిస్తారని ఎంపీపీ బాకా ఈశ్వరి, జడ్పీటీసీ జానకమ్మ అన్నారు. ఈసందర్భంగా మండలంలోని బాబు ష్యూరిటి మోసం గ్యారంటి కార్యక్రమంలో భాగంగా శనివారం గుంటసీమ, రంగిలిసింగి పంచాయతీ ల్లో ఎంపీపీ బాకా ఈశ్వరి ఆధ్వర్యంలో బాబు గ్యారంటీ, మోసం గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి సర్కరు మోసాలను ఎండగడదామని వైఎస్ఆర్సీపీ మండల నాయక లకు పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు 143 వాగ్దానాలు ఇచ్చి వాటి అమలులో ఘొరంగా విఫలమైన కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గ ఎడుస్తున్న ఇచ్చిన హామిలో 4 వేలు పించన్ తప్ప ఏ ఒక్క హామి నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్సీపీ ఓటమి కారణమైన కూటమి ప్రభత్వం ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రతీ గడపగడప వెళ్లి వివ రించాలన్నారు. కార్యకర్తలకు ఏసమస్య వ చ్చినా తన దృష్టికి తీసుకు వస్తే పార్టీ అధినేత జగన్ మోహన్ రెడి దృష్టికి తీసుకు వెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్వార్థ రాజకీయాలు విడనాడీ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్ ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపె లక్ష్యంగా పని చేయాలన్నారు. అమలు చేసిన దాఖాలాలు లేవన్నారు. తల్లికి వందన అరకొరగా తల్లుల ఖాతలో జమ చేశారన్నారు. నిర ద్యోగులకు భృతి ఇస్తానని చ్చిన మాట ప్రకారం అమలు చేయలేదని గడిచిన ఏడాదిలో 36 వేల రూపాయిలు ప్రభుత్వం నిరుద్యోగులకు బ కాయి ఉందన్నారు. మండల, గ్రామ స్థాయిలో నాయకులు ఇంటింటికి వెళ్ళి చంద్రబాబు, పవన్ అమలు చేయలేని హామిలపై ప్రజలకు వివరించాలన్నిరు. తండ్రికి తగ్గ తనయుడిలా వైఎస్ జగన్ పాలనలో వైయస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలను కొనసాగించి మరలా అనేక కొత్త పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం, సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు, గణపతి, విజయదశమి, సీనియర్ నాయకులు బాక సింహచలం, తుమనాథ్, శంకర్, ఎంపిటిసి రామారావు, సీనియర్ నాయకులు గుజెలి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోల్పోతున్న ఆదివాసీలు పుస్తకంతో గిరిజన తెగలు మధ్య చిచ్చు..

**- మండల వాల్మీకి సంఘ నాయకులు వజ్రపు అప్పారావు, రాళ్లగడ్డ అర్జున్**

**రాజవొమ్మంగి, జూలై 26, ప్రభాతవార్త**





రిటైర్డ్ ఉద్యోగి టి. బాబూరావు నాయుడు వ్రాసిన " ఉనికి కోల్పోతున్న ఆదివాసీలు" అనే పుస్తకం వలన గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టేలా ఉందని రాజవొమ్మంగి మండల వాల్మీకి సంఘ అధ్యక్షులు వజ్రపు అప్పారావు, జిల్లా వాల్మీకి సంఘ ప్రధాన కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన పత్రికా పత్రికా ప్రకటనలో వివరాలు ఇలా ఉన్నాయి. ఈవిషయంపై అప్పారావు మాట్లాడుతూ ఆ పుస్తకంలో వాల్మీకి తెగను కించపర్చే విధంగా ప్రస్తావన ఉన్నట్లు ఆరోపించారు. ఎప్పటి నుండో కలిసి మెలసి జీవిస్తున్న గిరిజన తెగలు మధ్య ఈర్ష్య స్వభావాలను రేకెత్తించడం సరైన పద్దతి కాదని అన్నారు. రాష్ట్రంలో 34 గిరిజన తెగలు ఉండగా కేవలం నాలుగు తెగలను. ప్రస్థావించడం హాస్యాస్పదంగా ఉందని అర్జున్ అన్నారు. అల్లూరి జిల్లాలో. వాల్మీకి తెగ వారు లక్ష దాటి ఉంటే కేవలం 547మంది అని చెప్పడంలో అంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. గతంలో రంపచోడవరం పి. ఓ గా పని చేసి వాల్మీకి తెగ ఉందని తెలిసి కూడా ఇలా ప్రస్థావించడం పై ఖంస్తున్నామని అప్పారావు, అర్జున్ అన్నారు. తక్షణం ప్రభుత్వం ఈ పుస్తక ముద్రణ నిలుపుదల చేయాలని కోరుతున్నారు. వాల్మీకి తెగ వారికి క్షమాపణ చెప్పకపోతే ర్యాలీలు, ఉద్యమాలను చేపడతామని అర్జున్ వెల్లడించారు.



## 26 పశువులకు రక్త నమూనాలు సేకరణ

వేపాడ, జూలై26, ప్రభాతవార్త

మండలంలోని బాణాది గ్రామంలో 26 పశువులకు రక్త నమూనాలు సేకరించడం జరిగిందని మండల పశువైద్యాధికారిణి కోరాడ గాయత్రి తెలిపారు. శనివారం బాణాది గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వ హించారు. అలాగే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, ప్రభావం, సమర్థత, ఫలితదాయకతను పరీక్షించేందుకు రక్త నమూనాలను సేకరించినట్లు ఆమె తెలిపారు. అనంతరం వర్షాకాలంలో పశువులు, గొర్రెలు, మేకలు, యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశుగ్రాస పెంపకం వలన కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## పిల్లల అక్రమ రవాణాలను అడ్డుకోవాలి..



చీపురుపల్లి, జూలై 26, ప్రభాతవార్త

ప్రస్తుతం సొసైటీలో జరుగుతున్న పిల్లల అక్రమ రవాణాలను ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని విజయనగరం జిల్లా బెజ్జిపురం యూత్ క్లబ్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ జి.ఝాన్సీ రాణి పిలుపునిచ్చారు. శనివారం చీపురుపల్లి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రైల్వే పోలీస్ అధికారులు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 15 నుండి 30వ తేదీ వరకు ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద యూత్ క్లబ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఒక్క పిల్లలు తప్పించు కోకుండా పిల్లల అక్రమ రవాణా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్పిఎఫ్ ఎస్ఐ బి.శ్రీధర్, హెచ్ సిఎల్ఎన్ రావు, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ సిహెచ్ పద్మ, వి.పద్మ, పాల్గొన్నారు.

## కెల్ల సొసైటీ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తాను.. చైర్మన్



గుర్ల, జూలై 26, ప్రభాతవార్త

కెల్ల వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి తనవంతు కృషి చేస్తానని కె విమలరాణి తెలిపారు. శనివారం ఆమె సొసైటీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి రామ్ మల్లిక నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొని అభినందించారు. రైతులకు విశేషంగా సేవలు అందించాలని సూచించారు. శాసన సభ్యులు కిమిడి కళావెంకటరావు నాయకత్వంలో ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పని చేయాలని సొసైటీని మరింత ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హాయంలో కెల్ల సొసైటీ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. కె.త్రిమూర్తులురాజు, పిల్ల అప్పలనాయుడు, దాసరి శివప్రసాద్, సొసైటీ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొని ఆమెకు అభినందనలు తెలిపారు.

## ఓపెన్ స్కూల్ వినియోగించుకోండి : ఎంఈఓ సత్యనారాయణ

కురుపాం, జూలై 25, ప్రభాతవార్త



పాఠశాలలలో చదువుకునే అవకాశం లేని బాల బాలికలకు, వయోజనలకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం అద్భుత అవకాశం లభిస్తుందని కురుపాం మండల విద్యాశాఖ అధికారి ఎన్.సత్య నారాయణ తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానానికి సంబంధించి కరపత్రలను ఆవిష్కరించారు. దూర విద్యా కేంద్రం కోఆర్డినేటర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట శంకర్రావు, పాఠశాల ఉపాధ్యాయులు బమిడిపాటి వెంకట రమణమూర్తి, ఆకుల జగదీశ్వరరావు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



శృంగవరపుకోట, జూలై 26, ప్రభాతవార్త

మండలంలో తిమిడి గ్రామంలో శ్రీవీరాంజనేయ స్వామి వారి ఆలయానికి సంబంధించి దూప దీప నైవేద్యం కింద నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయమని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఎన్నో అర్జీలు పెట్టుకున్నామని అయినా వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృషి మేరకు ఆలయాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అలాగే ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు ఆలయ అర్చకులు సత్తిబాబు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి పాలనపై ప్రజలు తిరుగుబాటు



దత్తిరాజేరు, జూలై 26, ప్రభాతవార్త

గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చంద్రబాబు పేరు చెప్తేనే ప్రజలు మాపై విరుచుకు పడుతున్నారని ఎంపీపీ సింహాద్రి అప్పల నాయుడు జడ్పిటీసి సభ్యులు రౌతు రాజేశ్వరి అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం శనివారం విజయరాంపురం షికారు గంజి రామచంద్రపురం ఎస్.చింతలవలస గ్రామాల్లో పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయరాంపురం గ్రామంలో ముందుగా పైడితల్లి అమ్మవారి గుడిలో కొబ్బరికాయ కొట్టి తల్లి ఆశీస్సులు తీసుకొని గడపగడపకు వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలు ప్రజలకు వివరించారు. చంద్రబాబు ధనికుల కోసం తప్ప పేదవారిని పట్టించుకోవడం లేదన్నారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పల నాయుడు మిత్తి రెడ్డి రమేష్ నాయుడు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు సర్పంచులు గొర్లు సింహాచలం సుంకరి వెంకటరమణ బేత శ్రీదేవి కంది పద్మావతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరు వారాల ఉపాధి హామీ పథకం కూలి డబ్బులు అందక కేసలి నిర్వాసిత గ్రామస్తులు ఆవేదన

పాచిపెంట, జూలై 26, ప్రభాతవార్త



ఆరు వారాలుగా పనిచేసిన ఉపాధి కూలీలకు ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలని కేసలి గ్రామం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఉపాధి కూలీలు యూనియన్ గురువులు ఆకుల వెంకట రావు ఎజ్జల నారాయణరావు మాట్లాడుతూ పెద్ద గెడ్డ జలాశయంలో సర్వం కోల్పోయిన నిర్వాసిత గ్రామం ఎటువంటి ఆధారం లేక ఉపాధి కూలీలు పని చేసిన ఆరు వారాలకు సంబంధించి బిల్లులు చెల్లించకపోవడం తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధి హామీ బకాయి ఉన్న ఆరువారాల డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పని చేసిన 14 రోజులకే డబ్బులు చెల్లించాలని చట్టంలో ఉన్న నిబంధనలను అతిక్రమించి బిల్లులు సక్రమంగా చెల్లించక పోవడం కూలీలు ఆవేదనకు గురవుతున్నారన్నారు. వామపక్షాల నాయకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా పోరాడి సాధించుకున్న ఉపాధి చట్టాన్ని సక్రమంగా అమలు చేసి వలస నివారణ చర్యలు చేపట్టాలని బకాయి పడిన డబ్బులు వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు కూలీలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సన్మానం



మక్కువ, జూలై 26, ప్రభాతవార్త

పి 4 కార్యక్రమంలో భాగంగా శనివారం మక్కువ మండలం నంద గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.శ్రీకాంత్ 03 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నందుకు పి 4 ఉత్తమ మార్గదర్శిగా పంచాయతీ కార్యదర్శిని సాలూరు నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ డ్వామా పీడీ కె రామచంద్రరావు, ఎంపీడీవో డిడి స్వరూపరాణి చేతుల మీదుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్ సూర్యనారాయణ, ఎంఈఓ శ్యామ సుందర రావు, సిడిపిఓ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## వీర సైనికుల సేవలు మరువలేనివి



గజపతినగరం,జూలై 26, ప్రభాతవార్త

కార్గిల్ యుద్ధంలో మన వీర సైనికుల సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్ర నాయకులు డొగ్గ దేవుడు అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం శనివారం స్థానిక సాయి సిద్ధార్థ కళాశాలలో బిజెపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గిల్ యుద్ధ సమయంలో మన వీరసైనికుల పోరాటాలు, త్యాగాలు విద్యార్థులకు వివరించారు. ఈ యుద్ధంలో విజయోత్సవాన్ని ఒకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఏపీకొండలు,ప్రధాన కార్యదర్శి కే.తవుడు, ఉపాధ్యక్షులు వి.సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి మోసాలు ప్రజలు గమనిస్తున్నారు..



చీపురుపల్లి, జూలై 26, ప్రభాతవార్త

ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం చీపురుపల్లి మండలం గొల్లలపేట గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపుమేరకు గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు బెల్లాన వంశీ పతివాడ రాజారావు దన్నాన జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

## నార్మల్ ప్రసవంతో తల్లి బిడ్డ క్షేమం

దత్తిరాజేరు, జూలై 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిండు గర్భిణీ మగ బిడ్డకు జన్మనిచ్చింది మండలంలోని చుక్క పేట గ్రామానికి చెందిన సీర నాగమణికి నెలలు నిండి పురిటి నొప్పులు రావడంతో ఆర్థిక స్తోమత లేక దత్తిరాజేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉదయం డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ సత్యవతి ఆమెకు మందులిచ్చి చికిత్స అందించారు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి వెంకటరమణ గర్భిణికి రక్త పరీక్షలు, వైద్యం చేయించి ఆమెకు మందులు ద్వారా నార్మల్ ప్రసవం ద్వారా 3 కేజీల 600 గ్రాముల మగ బిడ్డ పుట్టడమైనది. నాకు ప్రథమ కాన్పు అవడంతో నేను ఎంతో భయపడ్డాను డాక్టర్ వెంకటరమణ సిబ్బంది నాకు ధైర్యాన్ని కల్పించి నార్మల్ డెలివరీ చేశారన్నారు

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం..

### ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి -జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



గరుగుబిల్లి, జూలై26, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం కొంకిడివరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, ఆంధ్రప్రదేశ్ జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలు స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి.. స్థానిక మండల పార్టీ అధ్యక్షులు అక్కిన మధుసూదన రావు, స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ లావణ్య, ఎఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నాయకులు తవిటి నాయుడు, పురుషోత్తం నాయుడు, ముదిలిబాబు విజయవాంకుశం, అంబటి రాంబాబు, సింహాచలం, డొంకాడ రామకృష్ణ, పి.వెంకట్ నాయుడు, జి.సుదర్శన్ రావు, డి.వెంకట్ నాయుడు, రంజిత్ కుమార్, భుజంగరావు, కొండయ్య, శ్రీకర్, జగదీష్, శంకర్రావు, బూత్ ఇంచార్జ్ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌పై రేషన్ డీలర్ల ఫిర్యాదు

మెరకముడిదాం, జూలై 26, ప్రభాతవార్త



మండలంలో అన్ని ప్రజా పంపిణీ షాపులకు పౌరు సరఫ రాల సంస్థ పేదలకు పంపిణీ చేసే బియ్యం, ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి 50 కేజీల బస్తాకు సుమారుగా ఒక కేజీ బియ్యం తరుగు రావడంతో డీలర్లు లబోదిబోమని అంటు న్నారు. పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేస్తామని ఎన్డీఏ ప్రభుత్వం హామీ ఇచ్చారు. కానీ ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి బస్తాకి 1 కేజీలు చొప్పున తరుగుదల రావడంతో డీలర్లు చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ కుకి మెరకముడిదాం రేషన్ డీలర్లు వెళ్లి ఖచ్చితంగా తూకం వేయమని అడిగితే మాకు ఎండి ఇచ్చిన తూకం కాటాతో తోస్తాము నచ్చకపోతే వెళ్లిపోండి అని డీలర్లకు సమాధానం ఇవ్వడంతో చీపురుపల్లి ఆర్డీవోకి, నరకముడుదం తహసిల్దార్ విజయనగరం జిల్లా డీలర్ ఉపాధ్యక్షులు శ్రీను మెరకముడిదాం మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు జయసింహ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ భారీ లోటును భర్తీ చేసుకోవాలంటే రేషన్ డీలర్లు తూకల్లో అక్రమాలకు పాల్పడాల్సిందే కదా అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చినీయాంశ మాయ్యాయి. ఎంఎల్ఎస్ పాయింట్లల్లో తప్పనిసరిగా తూకం వేసిన తర్వాతే రేషన్ దారులకు బియ్యాన్ని తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే ఈ తరుగు సమస్యకు పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం : పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ



నెల్లిమర్ల, జూలై 26, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ అన్నారు. బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం రాజాపు లోవ గ్రామానికి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ వారికి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజేష్ వర్మ, రాజేష్ మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోదీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశం నలుమూలల ఇతర పార్టీల నుంచి బిజెపిలోకి వలసలు ముమ్మరంగా సాగుతున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీ-4 కార్యక్రమంలో మూడు కుటుంబాలు దత్తత



సాలూరు, జూలై 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన సీఎం నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మండలంలో అవకాశం ఉన్నవారు అలాగే ఉద్యోగులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. అందులో భాగంగా శనివారం జిల్లేడువలస గ్రామపంచాయతీ సెక్రటరీ కె.శ్రీనివాసరావు మూడు పేద కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్‌ను పీ-4 ఉత్తమ మార్గదర్శిగా గుర్తించి నోడల్ ఆఫీసర్ కె.రామచంద్రరావు ఇంకా ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి చేతులు మీదుగా దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. డి.ఈ. చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గరివిడి గత వైభవ భవిష్యత్ ప్రణాళిక సమావేశం నేడు



గరివిడి జూలై26, ప్రభాతవార్త

గరివిడి గత వైభవాన్ని నిలబెట్టే క్రమంలో ఏర్పడిన రీ యూనియన్ ఆఫ్ గరివిడి భవిష్యత్ ప్రణాళిక సమావేశం ఆదివారం గరివిడిలో నిర్వహిస్తున్నట్లు రీ యూనియన్ ఆఫ్ గరివిడి సంస్థ ప్రతినిధి, విశ్వ భారత్ సేవా ట్రస్ట్ చైర్మన్ బలివాడ రమేష్,రీ యూనియన్ ఆఫ్ గరివిడి ప్రతినిధి కంబాల శివ తెలిపారు. గరివిడి పూర్వ వైభవాన్ని నిలబెట్టే క్రమంలో విశ్వభారత్ సేవా ట్రస్ట్, గరివిడి పురప్రముఖులతో కలసి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం గరివిడిలో అభివృద్ధి, సంక్షేమంతోపాటు కళా, సాంస్కృతిక, విద్యా, వైద్య రంగాల్లోపూర్వ వైభవాన్ని సంతరించేందుకు గాను ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో గరివిడి ప్రముఖులు పాల్గొనాలని వారు కోరారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా నమూనా ఎన్నికల నిర్వహణ

విజయనగరం, జూలై 26, ప్రభాతవార్త




ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థులలో నింపేందుకు ఓటు హక్కు ఉపయోగాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు పాఠశాల స్థాయి నుండే ఎన్నికల ప్రక్రియ నేటితరం విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్త కరంగా ఉండగలదని పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రింగ్ రోడ్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యార్థి ఎన్నికలు శనివారం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థి సంఘం తరపున నాయకుని ఎన్ను కోవడం కోసం, క్రీడల, సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహణకొరకు నాయకుల ఎంపిక కోసం ఎన్నికలను నిర్వ హించారు. ఏ.సీ.ఓ.వెంకటరమణ, పాఠశాల వైస్.ప్రిన్సిపాల్ ఎం.విక్రమ్, డీన్ సూర్యచంద్ర, సత్యనారాయణ(ఐ.పి.ఎల్), హరికృష్ణ(సి.బ్యాచ్), పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది చంద్రబాబే

దత్తిరాజేరు, జూలై 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధితోపాటు నాయకులకు గౌరవం దక్కే విధంగా పదవులు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యమని మండల టిడిపి అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ అన్నారు స్థానికు విలేకరులతో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియమించడం కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర విమానయాన మంత్రిని చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీ చేయడం తెలుగుదేశం పార్టీ చంద్రబాబుకే సాధ్యమన్నారు గత వైసిపి ప్రభుత్వంలో నీతి నిజాయితీలకు నిలబద్దంలో ఉన్న అశోక్ గజపతిరాజు పైన అక్రమ కేసులు పెట్టి వేధించే వారిని గత ఐదేళ్ల వైసిపి నాయకులు ఉత్తరాంధ్రం దోచుకునే వారిని ఇప్పుడు చంద్రబాబు పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరకు యువత ఉద్యోగుల కొరకు ఎన్నో కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సృజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారన్నారు ఉత్తరాంధ్ర జిల్లాలపై ప్రజలపై చంద్రబాబు చూపిస్తున్న ప్రేమ ఆదరణ అభిమానానికి నిదర్శనం అన్నారు



## పారిశుధ్యంపై అవగాహన

కొత్తవలస, జూలై 26, ప్రభాతవార్త

కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కురుస్తున్న వర్షాలు, వాతావరణం మార్పు వలన ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, వైద్యధికారి డా.డి.సీతల్ వర్మా తీలేపారు. వర్షా కాలంలో నీటి నిల్వ వలన దోమలు వ్యాప్తి జరుగుతుందని, దోమలు వలన ప్రధానంగా డెంగీ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు సంక్రామిస్తాయి అన్నారు. ప్రధానంగా వీటిలో మంచినీటిలో పుట్టే దోమలు వలన డెంగు వ్యాధి వస్తుందిని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పలకొండ, సన్యాసినాయుడు బేబీరాణి, నిర్మల, సూరిదేముడు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొని యువకుడు మృతి



తెర్లాం జూలై 26, ప్రభాతవార్త

మండలంలో కూనయవలస గ్రామానికి చెందిన గిడిజాల చందు (24) ప్రమాదశాస్తు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీకొని మృతి చెందిన సంఘటన. అందుకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చందు తన బావ ను ఆమిటి గ్రామంలో దిగబెట్టేందుకు బైక్‌పై 22న వెళ్లి తిరిగి ఇంటికి చేరక పోవడంతో 24న చందు కనిపించడం లేదని స్థానిక స్టేషన్ లో పిర్యాదు చేయడమైనది. ఈరోజు స్థానిక వెంకటేశ్వర కళాశాల సమీపంలో రోడ్డు ప్రక్కన కాలువ లోచందు మృతదేహం పై బైక్ పడి ఉండడం గుర్తించదమైనది. ప్రమాదవశాస్తూ ఈ ఘటన జరిగి ఉంటుందంటున్నారు. ఆయన భార్య స్వాతి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాగర్‌బాబు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బాడంగి సిహెసికి తరలించారు.

## మూలపేట పోర్టును సందర్శించిన డీజి ప్రతాప్



సంతబొమ్మాళి, జూలై 26, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలం మూలపేట గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులను రాష్ట్ర విపత్తులు స్పందన, అగ్నిమాపక శాఖల డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ శనివారం పరిశీలించారు. ముందుగా సముద్రపు ఒడ్డున నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. పోర్టు జనరల్ మేనేజర్ శంకర్‌తో పోర్ట్‌కు సంబంధించిన పురోభివృద్ధి విషయాలను అడిగి తెలుసుకున్నారు. విపత్తులు సంభవించేటప్పుడు తగిన సూచనలు సలహాలు ఫైర్ విభాగానికి చెందిన అంశాలను తెలియజేశారు. పోర్ట్ అధికారులు, టెక్కలి, పలాసకు చెందిన అగ్నిమాపక కేంద్రాలకు చెందిన అధికారులు నౌపడ ఎస్సై నారాయణస్వామి పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం

విజయనగరం, జూలై 26,ప్రభాతవార్త ప్రతినిధి



గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు గోవా రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర శాసన సభ స్పీకర్ అయ్యన్న, రాష్ట్ర మంత్రులు లోకేష్, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు టీడీపీ నాయకులు , అభిమానులు హాజరయ్యారు.

## ఘనంగా జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం

జలుమూరు, జూలై 26, ప్రభాతవార్త



జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ ఆవరణలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగినది. చైర్మన్గా తర్ర బలరాం, వైస్ చైర్మన్గా డొక్కా వెంకటరమణ, డైరెక్టర్లుగా తర్ర లచ్చుము, వైశ్యరాజు జగదీశ్వరరావు, అందవరపు ధర్మ రాజు, లక్ష్మీపురం గడ్డయ్య, కోనారి రెయ్యమ్మ, సింగిపురం షణ్ముఖరావు, నందన మహేశ్వరరావు, వరుదు జ్యోతి, టెంకలక్ష్మి, యజ్జల సుశీల, కూన కరుణ,గార ఉషారాణి, రేగాన రమణమ్మ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలి

నెల్లిమర్ల, జూలై 26, ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చు కోవాలని హెచ్ఎం కామేశ్వరి చెప్పారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం లెప్రసీ బాధితుల అంగవైకల్యం నివారణకు రూ.5215 విరాళం అందించారు. ఈ మొత్తాన్ని లెప్రా సొసైటీ ఫండ్రైసింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణకు హెచ్ఎం కామేశ్వరి అందజేశారు. కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియోథెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్రకు అత్యున్నత గౌరవం : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విరేష్ దేవ్

కురుపాం, జూలై25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రకు గౌరవం, నాయకులకు గుర్తింపు కల్పిం చడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ చంద్రదేవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తాజాగా జరిగిన రాజకీయ పరిణామాలు దీన్ని మరింత బలపరచాయని ఆయన పేర్కొన్నారు. వెనబడిన ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ పదవి రావడం ఎంతో గర్వకారణమని ఆయన నీతి, నిజాయితీలకు నిలువుటద్దంలా నిలిచిన నాయకుడుని, గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన కుట్రలు, అవమానాలు ప్రజలే గమనించారన్నారు. ఇప్పుడు ఆయనకు వచ్చిన గౌరవం, చంద్రబాబు నైతికతకు నిదర్శనమనిన్నారు. అలాగే కింజరపు రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానాయాన మంత్రిగా ఎంపిక చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన కలిశెట్టి అప్పలనాయుడు ఎంపీగా ప్రోత్సహించడం టీడీపీ నాయకత్వం ఉన్నప్పుడే సాధ్యమని ఆయన గుర్తుచేశారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పాలనలో ఉత్తరాంధ్ర నాయకులను అవమానించడమే కాదు, ఇక్కడి పరిశ్రమలను కూడా తరలించి అభివృద్ధిని అడ్డగించారు. విశాఖ ఐటీ సెజ్, భోగాపురం ఎయిర్ పోర్ట్, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్, విశాఖ స్టీల్‌ప్లాంట్, రైల్వే జోన్ వంటి కీలక పథకాల పునరుద్ధరణకు చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉత్తరాంధ్ర ప్రజలు ఋణపడి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం ద్వారా ఇక్కడి సాగునీటి అవసరాలను తీర్చే దిశగా ముందుకు వెళ్తున్నాం. ఇది సీఎం ఉత్తరాంధ్రపై ఉన్న అభిమానానికి నిదర్శనమని ఆయనతెలిపారు.

## రహదారిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు..



చీపురుపల్లి జూలై 26, ప్రభాతవార్త

చీపరుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారు రహదారిని ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తే వారి పైన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు హెచ్చరించారు. శనివారం చీపురుపల్లి రాజాం ప్రధాన రహదారికి అనుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్న పలువరు వ్యాపారస్తులు రహదారిని ఆక్రమించడానికి ఆయన పరిశీలించారు. రహదారి భద్రత దృశ్య ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని సూచించారు. విజయనగరం నుండి చీపురుపల్లి మీదుగా రాజం వెళ్లే రోడ్డులో రహదారుల్ని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న పలు దుకాణాల వద్ద వాణిజ్య వస్తువులను తొలగించారు. ట్రాఫిక్ నియంత్రణ దృశ్య రోడ్లను క్లియర్ చేసి రహదారి భద్రతా నియమాలు పాటించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్యంలో చేరి దేశానికి సేవ చేయండి.. సెంచూరియన్‌లో కార్గిల్ దినోత్సవం



నెల్లిమర్ల, జూలై 26, ప్రభాతవార్త

విద్యార్థులు పైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి పిలుపునిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో కార్గిల్ విజయ్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. 1999 కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారతదేశం సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి ఏటా కార్గిల్ విజయ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. రిజిస్ట్రార్ డా.పల్లవి మాట్లాడుతూ భారత సైనికుల ధైర్యసాహ సాలు, త్యాగాలను గౌరవించడానికి కార్గిల్ విజయ్ దివస్‌ను ప్రతి ఏటా జరుపుకుంటున్నామని వివరించారు. డీన్ డా.శ్రీనివాసరావు, లెఫ్టినెంట్ డా.ఎ.సతీష్, డిప్యూటీ రిజిస్ట్రార్ డా.ఆర్.ఎస్.వర్మ, ఎన్.సి.సి. విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు న్యాయం జరగాలి..



శృంగవరపుకోట, జూలై26, ప్రభాతవార్త

జిందాల్ నిర్వాసితులకు న్యాయం జరగాలని జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ డా.సంపత్ కుమార్ తెలిపారు. మండంలోని బొడ్డవర ప్రాం తంలో జిందాల్ భూనిర్వాసితులు గత నెల రోజులుగా చేస్తున్న నిరసనలకు ఆయన సంఘీభావం తెలిపారు. జిందాల్ న్యాయపోరాటానికి మాపూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రక టించారు. రైతుల పట్ల, పేద గిరిజన హరిజన రైతుల పట్ల నిలబడిన ఎమ్మెల్సీ రఘురాజును అభినందించారు. 70 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం గిరిజన హరిజనలు ఇంకా పోరాడాల్సి వస్తుందన్నారు. నేటికీ 18 ఏళ్ళు కావస్తున్నా జిందాల్ పరిశ్రమ ఏర్పాటు చేయలేదని అందువలన తిరిగి రైతులకు భూములు అప్పగించాలని న్యాయంగా రావాల్సిన సొమ్మును ఇవ్వకుండా నిరక్షరాస్యులైన జిందాల్ నిర్వాసితులను కంపెనీ మోసం చేసిందని ఆయన ఆరోపించారు. నిర్వాసితులకు న్యాయం చేసే వరకు వారికి అండగా ఉంటామని తెలిపారు.

## అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుంది



గుర్ల,జూలై 26 ప్రభాతవార్త

అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే కళా వెంకటరావు తెలిపారు. శనివారం చింతపల్లి పేట గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలను సాగిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాగిస్తుందని ప్రజలు నమ్మకంతో ఉన్నారన్నారు. తెదేపా ప్రభుత్వం హయాంలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. మండల నేతలు వెన్ని సన్యాసినాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్, చనమల్లు మహేష్కే, త్రిమూర్తుల రాజు, సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ ఏవోగా నారాయణరావు

కోటబొమ్మాళి, జూలై 26, ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారిగా ఏపిపిఆర్ఎంఈఏ సంఘం జిల్లా అధ్యక్షుడు కిల్లారి నారాయణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణరావు ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఏవోగా పనిచేసిన మంగరాణి గత నెల30న ఉద్యోగ విరామణ చెందడంతో ఆమె స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.

27-7P g7exHMNWJQE.qxd:27-7P g7exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1



# రాష్ట్రంలో పదేళ్లపాటు స్వేచ్ఛాజీవితాన్ని కోల్పోయాం

## ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

### వర్సిటీల్లో అధ్యాపకుల నియామకం చేపడతాం

### ఘనంగా ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవాలు



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జ్ఞాపికను అందజేస్తున్న ఓయు వీసి ప్రొ కుమార్ మొలగరం, ప్రొ కాశీం తదితరులు

**హైదరాబాద్ (తార్నాక), జూలై 26 ప్రభాతవార్త :** సాధించుకున్న తెలంగాణలో పదేళ్లలో స్వేచ్ఛాజీవితాన్ని కోల్పోయామని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేర్కొన్నారు. ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పాల్గొని మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రారంభం నుంచి ఉన్నతమైన చరిత్రను కలిగి ఉందని, ఇది తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుందన్నారు. ఉన్నతవిద్యను స్కిల్‌బేస్డ్ నాలెడ్జ్ సెంటర్‌గా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తయారుచేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని అన్నారు. అడ్వాన్స్ ట్రైనింగ్ సంస్థల ద్వారా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించి యువతను ఉద్యోగులుగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల నియామకం చేయబోతున్నామని అన్నారు. ప్రతి బిడ్డకు ఉద్యోగం వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ భాషగా ఉన్న ఇంగ్లీష్ భాషలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ప్రపంచంతో పోటీపడేవిధంగా విద్యా వ్యవస్థను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేద బతుకులు మారాలంటే విద్యను నిరక్ష్యం చేయవద్దని, బాగా చదివి తెలంగాణ, దేశ అభివృద్ధిలో భాగం అవ్వాలని సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్యంపై దృష్టిసారించిందన్నారు. రాష్ట్రంలో 104 యంగ్ ఇండియా స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలను ప్రారంభిస్తున్నామని అన్నారు. దీని వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. పబ్లిక్ యూనివర్సిటీలలో ఉన్న అన్ని ఖాళీలను భర్తీచేస్తున్నట్లు ప్రకటించారు. ఆడిటోరియం నిర్మాణం కోసం అవసరమైన చర్యలు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రకటించారు. కార్యక్రమానికి చీఫ్ ప్యాట్రన్ గా వ్యవహరించిన ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ ఓ.యూ ఆర్ట్స్ కళాశాల చాలా చైతన్యవంతంగా పనిచేస్తుం దన్నారు. నిరంతరం విద్యార్థులతో అకడమిక్, కల్చరల్ కార్యక్రమాలతో నిండుగా కొనసాగుతుందని అన్నారు. గత ఎనిమిది నెలల్లో కళాశాలలో గుర్తించదగ్గ మార్పులు వచ్చాయని, దీనికి కారణమైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం, సిబ్బంది అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం మాట్లాడుతూ కళాశాల వార్షిక రిపోర్టును ప్రవేశపెట్టారు. ఆర్ట్స్ కాలేజిలో ప్రతిభావంతమైన విద్యార్థులు ఉన్నారని, ప్రభుత్వం నిర్వహించే అనేక ఉద్యోగ నోటిఫికేషన్లలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులే ఎక్కువగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓ ఎస్ డి ప్రొ. ఎస్. జితేందర్ నాయక్, యూజిసి డీన్ ప్రొ. బి. రావణ్య, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ప్రొ. సయద్ తలాత్ సుల్తాన, వైస్ ప్రిన్సిపాల్స్ డా. కొండా నాగేశ్వరరావు, డా. బాలు నాయక్, డా. పి. స్వాతి, డా. సి. ఎస్. స్వాతితో పాటు వివిధ శాఖల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద యెత్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. టీచింగ్ అండ్ నాట్ టీచింగ్ స్టాఫ్ చేసిన అంత్యాక్షరి కార్యక్రమం విద్యార్థులను ఉర్రూతలూగించాయి.

# జిల్లాకు రూ.కోటి చొప్పున రూ.33 కోట్లు విడుదల

### వర్షాలు, వరదలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 26:** రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రతి జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులను కేటాయించింది. తాజాగా ఆ నిధులను విడుదల చేస్తూ జిఓ జారీ చేసింది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు జిల్లాకు ఒక కోటి రూపాయల చొప్పున రూ.33 కోట్లను విడుదల చేసింది. ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించేందుకే ఈ అత్యవసర నిధులు అవసరపడుతాయని ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా విపత్తుల సమయంలో వాడుకునేందుకు కలెక్టర్లకు అత్యవసర నిధిని కేటాయిస్తామని జిల్లా కలెక్టర్లతో సీఎం సమీక్షలో ఇటీవల హామీఇచ్చారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని సీఎం రేవంత్ ఇప్పటికే ఆదేశించారు.



మంద కృష్ణమాదిగను శాలువాతో సత్కరిస్తున్న నాయకులు

# అలయ్ బలయ్ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జూలై 26, ప్రభాతవార్త:** కూకట్‌పల్లిలోని బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్స్‌లో మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీల అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దళిత, బహుజన, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న దళిత నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, మంద కృష్ణ మాదిగని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మంద కృష్ణ దశాబ్దాలుగా దళితుల వర్గీకరణ, హక్కుల కోసం చేపట్టిన ఉద్యమాలు తెలుగు రాష్ట్రాల్లో చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రపతి చేతులు మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఉన్న అతిపెద్ద కోవర్టు రేవంత్‌రెడ్డి

### పోలీసులు రేవంత్‌కు కట్టుబానిసలుగా పనిచేస్తున్నారు

### బిఆర్‌ఎస్వీ సదస్సులో కెటిఆర్ ప్రసంగం




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 26:** తెలంగాణ పోలీసులపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం మల్లాపూర్‌లో విఎన్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్వీ సదస్సులో కేటీఆర్ ప్రసంగించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని ఆరోపించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా?. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్‌ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. చంద్రబాబునాయుడుకు పెద్ద కోవర్టు అయిన రేవంత్‌రెడ్డి గోదావరి నీళ్లను ఆంధ్రకు అప్పగిస్తున్నారని, బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని కెటిఆర్ ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. సముద్రంలో కలిసే గోదావరి మిగులు జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నోరు విప్పాలి. తెలంగాణ వాటా తేలుస్తూ స్పష్టమైన ప్రకటన చేయాలని డమాండ్ చేశారు. కాళేశ్వరం,ఫోన్ టాపింగ్ అంటూ బిఆర్‌ఎస్ మీద కాంగ్రెస్,బిజెపి ఒక్కటై కుట్రలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు.

# ఎర్రగడ్డ-హైటెక్‌సిటీ ప్రధాన రహదారి సమస్యను పరిష్కరిస్తాం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూలై 26, ప్రభాతవార్త:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రజా ప్రతినిధులుగా తమపై ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఎర్రగడ్డలోని బ్రిగేడ్‌లో జరిగిన సమావేశంలో అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో జనప్రియ మెట్రో పాలిస్, వాసవి, కలపతరు బ్రిగేడు, మోతీనగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ, పాండురంగానగర్, అవంతినగర్ తోట, కళ్యాణ్‌నగర్ వెంచర్3, రాజీవ్‌నగర్, బీఎస్టీ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాలు పాల్గొన్నాయి. ఎర్రగడ్డ నుంచి హైటెక్ సిటీ ప్రధాన రహదారి పనులు చేపించాలంటూ జేఏసీగా ఏర్పాటు చేయటం జరిగిందని అందరి తరఫున సమావేశం ఏర్పాటు చేసి కేంద్రమంత్రి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అడుగుతున్న ప్రధాన సమస్య రహదారి సమస్య అని ఈ విషయమై జూన్ 3వ తేదీనే మూడు రోడ్లకు సంబంధించి తమ దృష్టికి వచ్చిందని వాటిని ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని అందుకు అవసరమయ్యే ఎస్టిమేషన్ కూడా పూర్తయ్యిందని దాదాపు రూ.90 లక్షల వరకు నిధులు అవసరం ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ఎర్రగడ్డ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే రహదారిలో 7 స్థలాలు సంబంధించి సేకరణ చేయాల్సి ఉండగా అందుకు వారు అంగీకరించకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతుందని వెంటనే అందుకు సంబంధించిన స్థల సేకరణ పూర్తి చేయాలని శేరిలింగమ్‌పల్లి జోనల్ కమిషనర్‌కు, డిప్యూటీ కమిషనర్‌కు సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్‌కు సూచించారు. ఈ ప్రాంతంలో 4,200 ప్లాట్లు ఉన్నాయని వారంతా ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తారని సమస్యలు పరిష్కరించాలంటూ అడిగే హక్కు వారికి ఉంద ని వాటికి పూర్తి చేసే బాధ్యత మనపై ఉందన్నారు. వాటర్ వర్క్స్, డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నగరంలో వీధి దీపాల సమస్య అధికంగానే ఉందని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీలో నిధుల కొరత ఉన్నమాట వాస్తవమని తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తన వంతుగా పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. శేరిలింగమ్‌పల్లి జోనల్ కమిషనర్ హేమంత్, డిప్యూటి కమిషనర్ రజినీకాంత్‌రెడ్డి వాటర్‌వర్క్ జీఎం ప్రభాకర్, ఎలక్ట్రికల్ డీఈ బీమానయక్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ వెంకటనరసింహారావు, బ్రిగేడ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు వాసవి బృందావనం అధ్యక్షులు జీ.హనుమంతరావు, చేకూరి హనుమంతు నాయుడు, ఉదయ్‌కుమార్, సీతారామయ్య, పాస్ మూర్తి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలోని బ్రిగేడ్‌లో సమస్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వినతిప్రతం అందజేస్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు.

# కెటిఆర్.. అనవసరంగా నా జోలికి రావొద్దు

### అలా చేస్తే నిజాలు బయటకొస్తాయి..

### తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్

### నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తీవ్ర పరిణామాలు: అనకాపల్లి ఎంపి సిఎం రమేష్



శనివారం క్యాంపు కార్యాలయంలో మీడియాలో మాట్లాడుతున్న అనకాపల్లి ఎంపి సిఎం రమేష్

**అనకాపల్లి, జూలై 26, ప్రభాతవార్త :** 'కెటిఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు.. నా జోలికి వస్తే నిజాలు బయటకు వస్తాయి జాగ్రత్త' అంటూ అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాజీమంత్రి కెటిఆర్ చేసిన ఆరో పణలపై స్పందించి ఘాటు వ్యాఖ్యలు చేసారు. తెలంగాణలో రిత్విక్ కంపెనీకి 1660 కోట్ల కాంట్రాక్ట్ వర్కులకు సంబంధించి నాపై ఆరోపణ చేయడం మూర్ఖత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కుమ్మక్కయి నేను కాంట్రాక్ట్ పొందాను అనేది పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఇందులో నాకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆంధ్రాలో జగన్మోహన్ రెడ్డికి చెల్లెమ్మ షర్మిలతో పోరు ఉన్నట్టే తెలంగాణ లో నీకు కూడా చెల్లెలి పోరుతో పూర్తిగా మతిభ్ర మించి మాట్లాడుతున్నావని అన్నారు. ప్రభుత్వం ఏదైనా కంపె నీలకు కాంట్రాక్ట్ ఇచ్చేటప్పుడు ఎటువంటి నియమ నిబంధనలు పాటిస్తారో పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన నీకు తెలియదా అని ప్రశ్నించారు.

నువ్వు నాలుగు నెలల క్రితం ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన నీవు మాట్లాడవో గుర్తుందా.. కావాలంటే నువ్వు వచ్చి వెళ్లిన సీసీటీవీ పుటేజి కూడా మీడియాకు పంపిస్తానని అన్నారు. మీ ప్రభుత్వంలో చేసిన అవినీతి బయటకు రాకుండా, కవితను వదిలేయడానికి ఏర్పాట్లు చేస్తే బిజెపి పార్టీలో మీ పార్టీని కలపడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పావు అవునా? కాదా? అని అన్నారు. నేను మా పార్టీ పెద్దలతో చర్చించి మీది అవినీతి పార్టీ అని, తెలంగాణలో మీ పని అయిపోయిందని, మీతో మాకు పని లేదని చెప్పడం వల్లే ఇటువంటి ఆరోపణ చేస్తున్నావని అన్నారు. గతంలో మీ పార్టీ టిడిపితో పొత్తు పెట్టుకు న్నప్పుడు 300 ఓట్ల మెజార్టీతో నువ్వు ఏవిధంగా ఎమ్మెల్యేగా గెలిచావో నన్ను చెప్పమంటావా అని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు లాంటి నాయ కుడిని మీ పార్టీ ఎందుకు వదిలేసుకుందని నిన్ను నేను అడిగితే మా పార్టీకి కమ్మ నా కొడుకులు అవసరం లేదని, రేవంత్‌రెడ్డి గెలిచిన తర్వాత మా పార్టీలో రెడ్డిలు కూడా రేవంత్ వెనకాల వెళ్లిపోయారని, ప్రస్తుతం ఎపిలో జగన్మోహన్‌రెడ్డితోనే కలిసి ప్రయాణం చేస్తున్నామని నువ్వు నాతో చెప్పావా లేదా? అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి టిడిపి పొత్తుతో పని చేస్తాయని అప్పుడు టిఆర్‌ఎస్‌కు పుట్టగతులు ఉండవని తెలిసే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నావని అన్నారు. మీ పార్టీ పదేళ్ల పాలనలో తెలం గాణలో 7 లక్షల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చారు? అవి ఎవరెవరికి ఇచ్చారు? అందులో తెలంగాణ వాళ్లు ఎంతమంది? ఆంధ్రవాళ్లు ఎంతమంది అన్నది నా దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. దమ్ముంటే రండి మీరు చెప్పిన చోటికి తెలంగాణభవన్ అయినా పర్లేదు ప్రెస్ క్లబ్బు అయినా పర్లేదు, హైదరా బాద్‌లో ఎక్కడైనా సరే నేను వస్తాను మీడియా సమక్షంలో బహిరంగంగా చర్చిద్దామని సవాల్ విసిరారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్రపరిణాలుంటాయి. అనవసరంగా నా జోలికి వస్తే ఇంకా మీ గురించి చాలా నిజాలు చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.




మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న మర్రి శశిధర్‌రెడ్డి

# తక్కువ ఖర్చుతో చతుర్వేద జలవివాదాన్ని పరిష్కారించుకోవచ్చు: మర్రి శశిధర్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 26. ప్రభాతవార్త:** అతి తక్కువ ఖర్చుతో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ హనుమంతరావు రూపొందించిన చతుర్వేద జల వివాదాన్ని అనుసరిస్తే వివాధాలు పరిష్కారం అవుతాయని, మూడు పంటలకు సాగునీటి సౌకర్యం రైతులకు కల్పించవచ్చునని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'రివర్ వాటర్ డిస్ట్రిబ్యూటర్ ్ర ప్యాక్ట్స్' అనే అంశంపై నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. తాగు, సాగు నీటి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టు పూర్తి కావడానికి లక్షా 20 కోట్ల ఖర్చు అవుతుందని, చతుర్వేద విధానం ద్వారా ఈ ఖర్చును తగ్గించి ప్రాజెక్టును నిర్మించవచ్చునని, ఈ విషయంపై తాను ఎపి సిఎం ఎన్.చంద్రబాబునాయుడికి లేఖ రాస్తానని తెలిపారు. ఆదే విధంగా కోడంగల్ లిఫ్ట్ పథకంపై సిఎం రేవంత్‌రెడ్డికి కూడా లేఖ రాస్తానన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్టుకు ఎపి ప్రభుత్వం 81 వేల 1000 కోట్ల రూపాయల అంచనా వేసిందని, ఆది పూర్తి అయ్యేనాటికి లక్షా 20 కోట్లకు పెరుగుతుందన్నారు. దీనికోసం 54 వేల ఎకరాల భూసేకరణ, అందులో 15 వేల 300 ఎకరాలు అటవీ ప్రాంతం ఉందన్నారు. 30 లక్షల ఎకరాలకు నీరు అందించడానికిగాను ఎకరానికి లక్ష రూపాయల ఖర్చుతో ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని, అయితే చతుర్వేద జల విధానం ద్వారా కేవలం 4 వేల రూపాయల ఖర్చుతో ఈ ప్రాజెక్టును నిర్మించవచ్చునన్నారు. చతుర్వేద విధానాన్ని రాజస్తాన్ ప్రభుత్వం అనుసరించి మంచి మంచి ఫలితాలను సాధించిందని, వర్షపు నీరు ఒక్క చుక్క కూడా వృదా కాకుండా రైతులు పంటలు పండించుకుంటున్నారని, ఈ విధానాన్ని తెలుగు రాష్ట్రాలు అనుసరిస్తే రైతులకు మేలు జరుగుతందని మర్రి శశిధర్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విరాహత్‌ఆలీ, రాంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంతానం కోసం వస్తే వేరొకరి వీర్యంతో ఐవిఎఫ్!

### డిఎన్‌ఎ టెస్టులో వెలుగుచూసిన మోసం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన దంపతులు

### సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** వివాహం జరిగి ఏళ్లు గడుస్తున్న సంతానం కలగకపోవడంతో ఐవీఎఫ్ పద్ధతిలో పిల్లల కోసం సికింద్రాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌ను ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాల ద్వారా సంతానం పొందాలనే ఆశతో వచ్చిన ఆ మహిళ ఐవీఎఫ్ విధానంలో గర్భం దాల్చి ఇటీవల మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆ బాలుడు తరచూ అనారోగ్యం పాలవుతుండటంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ ఉన్నట్లు తేలింది. దంపతులిద్దరి కుటుంబాలకు క్యాన్సర్ చరిత్ర లేకపోవడంతో అనుమానం వచ్చి మరోసారి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు వచ్చి వైద్యులను సంప్రదించారు. అక్కడ వాళ్లు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి డీఎన్ఏ పరీక్షలు చేయించుకున్నారు. దీంతో సదరు మహిళ భర్త వీర్యంతో కాకుండా మరో వ్యక్తి నుంచి వీర్యకణాలు సేకరించి, ఐవీఎఫ్ పద్ధతిలో పిండాన్ని అభివృద్ధి చేసినట్లు గుర్తించారు. ఈ క్రమంలో బాధిత దంపతులు తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ సదరు సెంటర్‌ను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో పోలీసులు వైద్యాధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారని అన్నారు. ఫెర్టిలిటీ క్లినిక్ పై వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. అక్రమంగా ఐవీఎఫ్ చికిత్స చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ జిల్లా వైద్య అధికారులు ఈ అంశంపై లోతుగా సమగ్రంగా విచారణ చేస్తున్నారని, ఫెర్టిలిటీ క్లినిక్‌కు అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై కూడా దర్యాప్తు జరుగుతుందన్నారు. విచారణ పూర్తయిన అనంతరం పూర్తి విషయాలు వెల్లడిస్తామని, అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తూ వీలైనంత త్వరగా ఈ గొలుసు కట్టును చేధిస్తామని డీసీపీ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ఆగని ఎటిఎం దోపిడీలు..

### పోలీసులకు సవాల్ విసురుతున్న ఉత్తరాది నేరగాళ్లు

### పక్కారెక్కీ.. సిసి కెమెరాలపై నలుపు రంగు స్ప్రేచేసి అనవాలు దొరక్కుండా వ్యూహాలు

**హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎటిఎంల దోపిడీలు ఆగడం లేదు. ఉత్తరాది నేరగాళ్లు పక్కాగా రెక్కీ నిర్వహిస్తూ కాపలాలేని ఎ టిఎంలను ఎంచుకుని, అక్కడి సిసి కెమెరాలపై ముసుగులు ధరించిన దోపిడి దొంగలు నలుపు రంగు స్ప్రే చల్లడం ద్వారా తమ ఆనవాళ్లు లభించ కుండా చూస్తున్నారు. ఆరు నెలల వరకు కర్నాటకలో వరుసగా ఎటిఎంలను దోపిడి చేసిన నేరగాళ్లు కొన్ని నెలలుగా తెలంగాణలోని ఎటిఎంలను టార్గెట్ చేస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎటిఎంల దోపిడికి ఉత్తరాది నేరగాళ్లే కారణమని పోలీసులకు ఆధారాలు లభించినా చాలా కేసుల్లో ఇప్పటి వరకు దొంగలు పట్టుబడక పోవడం గమనార్హం.

గత జనవరి నెలలో కర్నాటకలో గంటల వ్యవధిలో రెండు చోట్ల ఎటిఎంలను దోచుకుని అడ్డువచ్చిన ఒక గార్డును కాల్చి చంపిన ముఠా అనంతరం బిహార్‌కు పారిపోతూ హైదరాబాద్‌లోని అఫ్జల్‌గంజ్‌లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఆపరేటర్‌పై కాల్పులకు దిగడం తెలిసిందే.

ఈ కాల్పుల్లో గాయపడ్డ వ్యక్తి కోలుకున్నా దొంగలు మాత్రం ఇప్పటి వరకు పట్టుబడలేదు. ఈ ఘటన తరువాత రాష్ట్ర పోలీసులతో పాటు ఇతర రాష్ట్రాల పోలీసులు కూడా ఎ టిఎంలను దోచుకునే దొంగలపై దృష్టి సారించారు. ఓవైపు దొంగల కోసం పోలీసులు గాలిస్తున్న దశలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఇంకో ఎ టి ఎంను నేరగాళ్లు లూటీ చేశారు. మహేశ్వరంలోరి రావిర్యాలలో పాత తరహా భద్రత వ్యవస్థ కలిగిన ఎస్‌బిఐ ఎటిఎంను నలుగురు దుండగులు కా రులో వచ్చి నాలుగు నిమిషాల వ్యవధిలో దోచుకున్నారు. ఈ సందర్భంగా సిసి కెమెరాలపై నల్లటి స్ప్రే చల్లి, కరెంటు తీగలను కట్ చేశారు.

ఈ సందర్భంగా 30 లక్షల రూపాయలను దుండగులు లూటీ చేశారు. దీని తరువాత శివార్లలోని మైలార్‌దేవుపల్లిలో మరో ఎటిఎంను దోచుకునేందుకు యత్నించారు. అయితే ఈ ఎటిఎంను లూటీ చేసే క్రమంలో దుండగులు కట్టర్‌ను వాడగా కరంట్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగా యి. దీంతో దుండగులు ఎటిఎంను వదిలి పారిపోయారు. దీని తరువాత గత మే నెల 31వ తేదీన సూర్యాపేట్ జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఎస్ బిఐ ఎటిఎంపై దుండగులు దాడిచేసి 20 లక్షల రూపాయలను దోచుకున్నారు. ఈ ఘటనలో ఎటిఎం యంత్రాన్ని నేరగాళ్లు కాల్చివేశారు. తాజాగా ఆదిలాబాద్ పట్టణంలో ఎస్‌బిఐకే చెందిన మరో ఎటిఎంను ధ్వంసం చేసి అందులోని 14 లక్షల రూపాయలను దోచుకున్నారు. దీంతో పాటు రాష్ట్ర ంలోని మరో రెండు చోట్ల ఎటిఎంలపై దుండగులు దాడులకు దిగారు. రాష్ట్రంలో ఎటిఎంల దోపిడి జరిగిన అన్నిచోట్ల దుండగులు ముందుగా అక్క డి సిసి కెమెరాలపై నలుపు రంగు స్ప్రే చల్లి తమ ఉనికి తెలియకుండా జాగ్రత్త పడ్డారు. దీంతో పాటు ముసుగులు ధరించి, చోరీ నంబర్ ప్లేట్ కలి గిన కారులో ప్రయాణించినట్లు పోలీసులు గుర్తించారు. కొన్నిచోట్ల ఎటిఎంలను దోచుకునే సమయంలో దుండగులు సమీపంలోని బంగారు నగల దుకాణాలను టార్గెట్ చేయడం గమనార్హం. ఆదిలాబాద్‌లో తాజాగా జరిగిన ఎటిఎం లూటీకి ముందు నేరగాళ్లు సమీపంలోని నగల దుకాణాన్ని దో చుకునేందుకు యత్నించారు. అయితే ఆ దుకాణం షట్టర్ తాళాలు గట్టిగా వుండడంతో దొంగల ఆటలు సాగలేదు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఎటి ఎంల దోపిడీ వెనుక ఉత్తరాది నేరగాళ్ల ముఠాల హస్తం వుందని పోలీసులకు ఆధారాలు లభి ంచాయి. అయితే వీరంతా అంతరాష్ట్ర నేరగాళ్లు కావడం, నిరంతరం సంచరిస్తుండడంతో పట్టుకోవడం కష్టంగా మారుతోంది. మరోవైపు ఎటిఎంల వద్ద ఆయా బ్యాంకుల యాజ మాన్యాలు కనీస భద్రత కూడా తీసుకోవడం లేదనే విమర్శలు వున్నాయి.

నిబంధనల ప్రకారం ఎటిఎంల వద్ద సెక్యూరిటీ గార్డులు వుండాలి. కానీ మెజారిటీ ఎటిఎంల వద్ద ఎవరూ వుండడం లేదు.

ఇలాంటి పరిస్థితుల్లో జనసమ్మర్థం కలిగిన చోట, పోలీసు స్టేషన్లు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద వీటిని ఏర్పాటు చేయాల్సి వున్నా దీని గురించి బ్యాంకుల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. ఆఖరుకు ఎటిఎంలపై ఎవరైనా దాడిచేసే వెంటనే సమీప పోలీసు స్టేషన్లను అప్రమత్తం చేసేందుకు వీలుగా అలారం వ్యవస్థలు కూడా ఎక్కడా వుండడం లేదు. ఇవన్నీ ఎటిఎంలను దొంగలు విచ్చల విడిగా దోచుకునేందుకు ఉపయోగపడుతున్నాయి.

# మొదటి సర్టిఫైడ్ చాక్లెట్ టేస్టర్

చాక్లెట్ రుచి ఎలా ఉంటుంది అంటే, 'తియ్యగా'... అనేస్తాం మనం. కానీ, పూనమ్ చోరియాను అడిగితే దాని అసలు రుచింటో చూడండి, నాణ్యత ఏంటో ఇట్టే చెప్పేస్తారు. అదెలా అంటారా? మనదేశంలోనే మొట్టమొదటి సర్టిఫైడ్ చాక్లెట్ టేస్టర్ ఈవిడే మరి. తను కథ ఏంటో, ఈ భిన్నవృత్తిని ఎలా ఎంచుకోవాలో తెలుసుకుందామా!


పూనమ్

చెన్నైలో పుట్టిన పూనమ్ చోర్డియాకు చిన్నప్పటి నుంచీ చాక్లెట్లంటే చాలా ఇష్టం. కళ్లు మూసుకు కూడా ఏ బ్రాండ్ ఏంటో చెప్పేసేది. ఆ నైపుణ్యాన్ని కుటుంబ సభ్యులు సరదాగా చూసేవారట. కానీ, పూనమ్ మాత్రం దాన్ని సీరియస్‌గా తీసుకుని కెరియర్‌ని నిర్మించుకోవాలనుకుంది. చదువయ్యాక నితిన్ చోర్డియాతో వివాహమైంది. ఆపై ఇద్దరూ కలిసి యూరప్ వెళ్లారు. ఇద్దరికీ స్వతహాగా చాక్లెట్ల మీద ఉన్న ఇష్టంతో దాని గురించి మరింతగా తెలుసుకోవడం మొదలుపెట్టారు. స్విట్జర్లాండ్, బెల్జియం వంటి దేశాల్లో ఉన్న బీన్ టు బార్ చాక్లెట్ టెక్నాలజీతో పాటు వాటి రుచి, టెక్చర్ స్థానంలో పూనమ్ని బాగా ఆకర్షించింది. దాంతో చాక్లెట్ తయారీని వ్యాపారంగా ఎంచుకోవాలను కున్నారు. ఇందులో భాగంగానే యూకే ఇంటర్నేషనల్ ఇన్ డిగ్రీ ఆఫ్ చాక్లెట్ అండ్ కోకో టెస్టింగ్‌లో చేరారు. అక్కడ కోర్సు పూర్తి చేసి భారతదేశపు మొట్టమొదటి మహిళా సర్టిఫైడ్ చాక్లెట్ టేస్టర్గా గుర్తింపు పొందారు. లాగని వాటి రుచి చూడటం మాత్రమే కాదు... నాణ్యమైన ముడిసరకు సేకరించడం, చాక్లెట్ తయారుచేయడం, అత్యుత్తమ ఎంపిక చేయడం, ప్రిజర్వేషన్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్... ఇలా వివిధ దశల్లో టేస్టర్ పూనమ్ పనిచేస్తున్నారు.

**సొంత బ్రాండ్..** మనదేశంలో చాక్లెట్ డిమాండ్‌కి తగినట్లు తయారీ లేకపోవడం గమనించాక 2015లో చెన్నైలో 'కోకోశాల' పేరుతో శిక్షణ సంస్థను స్థాపించారు. ఇది ఆసియాలోనే తొలి బీన్ టూ బార్ చాక్లెట్ స్కూల్. ఇక్కడ చిన్న వ్యాపారులు, హోమ్ బేకర్లు, ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు చాక్లెట్ తయారీ టెస్టింగ్, సెన్సరీ అనాలిసిస్ వంటి శిక్షణలు అందిస్తున్నారు. ఇప్పటి వరకూ వేలమందికి శిక్షణ ఇచ్చారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో అనేక వర్క్‌షాప్‌లు ఉన్నాయి. హ్యాండ్‌మేడ్ చాక్లెట్... పూనమ్ తన సొంత బ్రాండ్ ఎన్కాంటే చాక్లెట్స్ ద్వారా హ్యాండ్‌మ్యాడ్ క్రియేటివ్ చాక్లెట్స్‌ని రూపొందించడం. కాఫీ ఇన్ఫ్యూజ్ చాక్లెట్లు, ఫ్లోరల్, ఫ్రూటీ నోట్స్, తేనె, దాల్చిన చెక్క.... వంటి పదార్థాలతో తయారుచేసిన ప్రత్యేకమైనవి ఎన్నో ఉన్నాయి. వీటికి విదేశాల్లోనూ డిమాండ్ ఉంది. ఆపై భర్తతో కలిసి పర్యావరణహిత చాక్లెట్ కోక్ట్రైట్ బ్రాండ్ తీసుకొచ్చారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి జీరోవేస్ట్ బీన్ టు బార్ చాక్లెట్ బ్రాండ్. ప్యాకేజింగ్ కోసం కోకో ఫ్యాస్, రీసైకిల్డ్ కాటన్ ఉంచబడింది. □

# సింగిల్ మేక్ రేసింగ్ ఛాంపియన్ షిప్‌ను నెలకొల్పింది..

ప్రశాంతత, నిదానం సంగీత సాధకుల లక్షణం, దూకుడు, వేగం రేసర్ల స్వభావం. ఈ రెండింటిలోనే ఉండటం అరుదే. అలాంటి అమ్మాయే 21 ఏళ్ల స్రవంతికా లక్ష్మి... స్వయంగా రేసర్ కావడమే కాదు, 'రెవిటాప్ కప్' పేరుతో సింగిల్ మేక్ రేసింగ్ ఛాంపియన్ షిప్‌ను నెలకొల్పిన యువ రేవర్లవీ ప్రోత్సహిస్తోంది. ఈమెది కోయంబత్తూరు. తండ్రి శ్యామ్ కుమార్, తల్లి సంగీత, ఐదేళ్ల వయసు నుంచే సంగీతాన్ని అభ్యసించింది.

ఏడెనిమిదేళ్ల క్రితం వరకూ సంగీతమే ఆమె ప్రపంచం. గాయకుడు ఉన్నికృష్ణన్ అంటే ఎంతో ఇష్టం. ఆయన కచేరీ ఎక్కడున్నా వెళ్లేది. ఆమెలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించింది ఆయనే. అలా చిన్నవయసులోనే కోయంబత్తూరు, చెన్నైలో ఎన్నో కచేరీలు చేసింది. విదేశాల్లోనూ ప్రదర్శనలిచ్చింది. 2017లో ఓసారి హైదరాబాద్ వచ్చిన ఆమెను కార్టింగ్ ట్రాక్ ఆకర్షించింది. అలా మోటార్ స్పోర్ట్స్ పట్ల ఇష్టాన్ని పెంచుకుంది. తండ్రి ప్రోత్సాహంతో ఎస్ఎమ్ఎస్‌ఐ (ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియా) అధ్యక్షుడైన అక్బర్ ఇబ్రహీం దగ్గర శిక్షణ తీసుకుని, ఏడాది తిరక్కుండానే 2018లో జాతీయ గోకార్టింగ్ పోటీల్లో పాల్గొనండి. 2018లో రోమ్‌లో జరిగిన ప్రపంచ మోటార్ స్పోర్ట్స్ క్రీడల్లో భారతదేశానికి ప్రాధాన్యమిచ్చింది. స్థానిక జాతీయ, అంతర్జాతీయ స్థాయుల్లో అనేక రేసింగ్ స్పోర్ట్స్‌లో పాల్గొని విజేతగానూ నిలిచాడు. లాక్ డౌన్ సమయంలో మోటార్స్పోర్ట్స్ పాల్గొనే మహిళలకి మార్షల్ ఆర్ట్స్ ప్రాణాయామం, ధ్యానం, భావోద్వేగ సమన్వయం... వంటి వాటిలో శిక్షణ ఇచ్చింది. తాజాగా లెవిటాప్ కప్ని నెలకొల్పి మోటార్స్పోర్ట్స్‌లో పోటీలను నిర్వహిస్తోంది స్రవంతిక. ఈ కప్ జేకే నేషనల్ రేసింగ్ ఛాంపియన్‌లో భాగంగా ఉంటుందట.



**పక్కటెముక విరిగినా..** మోటారుస్పోర్ట్స్ అంటేనే ప్రమాదాలతో సహజీవనం. వాటికి భయపడ కూడదు. నేనూ ఎదురుదెబ్బలెన్నో తిన్నా. ఓసారి పక్కటెముకకి గాయమైంది. అలాగే 'రోటాక్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్'లో పాల్గొన్న ప్పుడు లక్ష్యం మరో ఐదు అడుగుల దూరంలో ఉండగా నా కారు ఇంజన్ అయిపోయింది. దిగి వెహికల్ని ముందుకు తోసుకెళితే మూడోస్థానంలో వచ్చేదాన్ని. ఆ విషయం నాకు తెలియదు. చీఫ్ స్టీవార్డ్ పక్కనే ఉన్న నాన్నకు తెలుసుగానీ నియమాల ప్రకారం ఆయన చెప్పలేదు. అలా అనుభవాల నుంచే ఎన్నో నేర్చుకున్నా. మరీ ఒత్తిడిగా ఉన్నప్పుడు పాటలు పాడుకుంటాఖి అంటోంది యువ రేసర్. రేసింగ్ ధనవంతుల క్రీడ అనుకుంటారంతా. కానీ నైపుణ్యాలున్న యువతకి ఉంది అందుకే ఈ లెవిటాస్. దీనికోసం ఒకేలాంటి 18 మారుతి సుజుకి ఇగ్నిస్ రేస్ కార్లు తీసుకున్నాం. ఒక్కో సీజన్‌లో ఎనిమిది రేసులతో ఈ క్యాప్ నిర్వహించ బోతున్నాం.



కోయంబత్తూరులోనే కారి మోటార్ స్పీడ్‌వేలో ఈ రేస్‌లు జరుగుతాయి. తయారీ సంస్థ మద్దతు లేకుండా ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో కంపెనీ మేక్ రేసింగ్ నిర్వహించడం దేశంలోనే తొలిసారి. ఇవి రేస్ సిరీస్ మాత్రమే కాదు, లెవల్ కార్టింగ్‌కి అగ్రస్థాయి రేసింగ్ పోటీలకు మధ్య అంతరాన్ని తగ్గించే పోటీ, అలాగే రేసింగ్ డ్రైవర్లుగా, అధికారులుగా మహిళలకు మరిన్ని అవకాశాలు సృష్టించాలన్నదే నా లక్ష్యం అంటోన్న స్రవంతికను చూస్తుంటే భవిష్యత్తు అమ్మాయిలదే అనిపించడం లేదూ! □

# కెరియర్ మారుతున్నారా?

ఇదివరకు అమ్మాయిలు స్థిరత్వం, ఉద్యోగ భద్రత కోరుకునేవారు. కానీ ఇప్పటివాళ్లంతా ఇందుకు భిన్నంగా ఉన్నారు. నచ్చకపోతే ఎంత పెద్ద ఉద్యోగాన్ని వదిలేయడానికి వెనకాడటం లేదు. ఈ ఎదురయ్యే ఒత్తిడిని తట్టుకోవాలంటే.. చదువవ్వగానే ఏదోక పనిలో చేరాలని లక్ష్యంగా పెట్టుకునేవారు గతంలో అమ్మాయిలు. వాళ్ల నైపుణ్యాలకు తగిన రంగం కాకపోయినా ఉద్యోగంలో చేరిపోయేవారు. కానీ విద్యావంతులు ఇప్పటి వరకు జాబ్ దొరికే వరకు ప్రయత్నిస్తు న్నారు.. పైగా వృత్తి, ప్రవృత్తి అంటూ ఏకకాలంలో రెండు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అలానే కోరి, చేరిన ఉద్యోగం నచ్చకపోతే... మానేసి వేరేదీ చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆర్థికంగా, మానసికంగా ఇంకొకరిమీద ఆధారపడుతున్నారు. దాంతో ఒత్తిడీ, ఆందోళన, ప్రతికూల ఆలోచనలు. వీటన్నింటిని అధిగమించాలంటే... చేస్తున్న పని మానేసే ముందు, పక్కగా ఈ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.



★ ఉద్యోగంలో చేరాక మనం చేసే ప్రతి పని జీవిత పాఠాల్ని నేర్పుతుంది. నచ్చక మానేసినా పాత పనిలో ఎదురైన సమస్యలన్నీ మీకు అనుభవాలే వాట భర్తీ తీసుకుని వేరేదానిలో ఇవేవీ పునరావృతంకాకుండా చూసుకోండి.

★. కొత్త ఉద్యోగం వెతుక్కునే అవసరం మీ రెజ్యూమెది ప్రధానపాత్ర మీ నైపుణ్యాలనీ, గతానుభవాలనీ ప్రస్తావిస్తూ దీన్ని తయారు చేసుకోవాల్సిన బాధ్యత మీదే. చాలామంది రెజ్యూమె, సివి తయారీకి ఆన్‌లైన్ మీద ఆధారపడుతుంటారు దీనివల్ల విషయాలు మిస్ అయిపోతుంటాయి. కొన్ని కంపెనీలైతే... లేని అర్హతల్ని ప్రస్తావిస్తుంటాయి. మీ వృత్తిగత ఉనికికి చేటే మీ రెజ్యూమెను మీరే చేసుకోవడానికి ప్రయత్నించారు.

★. ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు విషయపరిజ్ఞానం మీద దృష్టి పెట్టండి. కంపెనీ వివరాలు, వృద్ధి, బ్రాంచ్‌ల వంటి విషయాల్ని తెలుసుకుంటే పనిపట్ల మీకున్న ఆసక్తి వాళ్లకు అర్థమవుతుంది. తొందరగా ఉద్యోగమూ దొరుకుతుంది.

★ ముఖ్యంగా ఓ ఆరు నెలల ఉద్యోగం దొరకకపోయినా మీ వ్యక్తిగత ఖర్చుల కోసం ఎవరి మీద ఆధారపడకుండా ఉండేటట్లు సేవింగ్స్ ఉంచుకోండి. □

## ఉల్లిపాయ కదలదిక..



కాపింగ్ బోర్డు మీద చాకుతో ఉల్లి పాయలు, కూరగాయలు కోస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డ వాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులేవీ లేకుండా చేస్తుంది ఒనియన్ హోల్డర్. దీన్ని ఉల్లిపాయలకు గట్టిగా గుచ్చి పట్టుకోవడంతో ఎటూ కదలకుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరాలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా. □

# మరమరాల రుచులు

కొంచెం కారంగా.. కొంచెం పుల్లగా కాస్త పుల్లగా ఉన్నవి ఏమైనా తింటుంటే భలే ఉంటుంది కదా.. అలాగని వాటిని తయారుచేయడానికి ఎక్కువ సమయం పట్టకుండా వెంటనే చేసుకోగలగాలి. రుచి మాత్రం అదిరిపోవాలి అనుకుంటున్నారా? అయితే ఓ సారి ఈ మరమరాల రుచులను ప్రయత్నించండి

## స్వీట్ ..

కావలసినవి: మరమరాలు రెండు కప్పులు, బెల్లం పొడి కప్పు, కాచి చల్లార్చిన పాలు ఒక గ్లాసు, జీడిపప్పు, పల్లీలు గుప్పెడు చొప్పున, నెయ్యి రెండు టీస్పూన్లు, యాలకుల పొడి చిటికెడు.

తయారీ: వెడల్పాటి పాత్రలో మరమరాలు జీడిపప్పు, పల్లీలను వేయించుకోవాలి, చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పిండి చేయాలి. పాలల్లో బెల్లం పొడివేసి కరగనివ్వాలి. తర్వాత మరమరాలు, యాలకుల పొడి వేసి ఉండలు లేకుండా గట్టిగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన గిన్నెలో వేసుకుని ముక్కలు కోసుకోవాలి. ఈ స్వీటు చేసుకునేటప్పుడు కొంచెం పిండిని పక్కన పెట్టుకుంటే మంచిది. మిశ్రమం పల్చగా అయితే దాన్ని కలపొచ్చు. పిండి అయితే బాగా పాలు పోసుకోవచ్చు. కొబ్బరి తురుము వేసుకున్నా రుచిగా ఉంటుంది. బెల్లంతోనే కాకుండా పంచదార పొడితోనూ చేసుకోవచ్చు..



## ముంత మసాలా ..

కావలసినవి: మరమరాలు రెండు కప్పులు, కార్న్ ఫ్లేక్స్ అరకప్పు, పల్లీలు పావుకప్పు, ఉల్లిపాయ ఒకటి, టొమాటో ఒకటి, పచ్చిమిర్చి రెండు, కొత్తమీర తురుము రెండు టేబుల్ స్పూన్లు, కారం రెండు టీస్పూన్లు, ధనియాల పొడి టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి టీస్పూన్ , చాట్ మసాలా టీస్పూన్, నూనెవేయించడానికి సరిపడా, ఉప్పు తగినంత, నిమ్మరసం టీస్పూన్.



**తయారీ:** ఉల్లిపాయ, టొమాటోలను సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో మరమరాలు వేసి మంటను మధ్యస్థంగా ఉంచి.. రెండు నిమిషాలపాటు వేయించి పక్కన ఉంచాలి. ఇలాచేస్తే మరమరాలు కరకరలాడుతూ ఉంటాయి. కడాయిలో నూనె పోసి వేడిచేసి కార్న్ ఫ్లేక్స్ వేయించి టిష్యూ పేపర్ మీద పెట్టుకోవాలి. బాగా వేడెక్కిన తర్వాత నూనెను వేయించాలి. సరిగ్గా కాకపోతే ఎక్కువ నూనె పీల్చేస్తాయి. ఇప్పుడు పల్లీలు కూడా వేసి వేయించాలి. వేయించి పెట్టుకున్న మరమరాల్లో కార్న్ ఫ్లేక్స్, పల్లీలు, ఉల్లిపాయలు, టొమాటో ముక్కలు కలపాలి. తర్వాత పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, ధనియాల పొడి, వేయించిన జీలకర్ర పొడి, కారం, ఉప్పు, కొద్దిగా నూనె: వేయించి పెట్టుకున్న పల్లీలు వేయాలి. చివరగా ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి బాగా కలిపి పైన నిమ్మరసం చల్లుకుంటే చాలా బాగుంటుంది.

## దోశ

కావలసినవి: మరమరాలు రెండు కప్పులు, బొంబాయి రవ్వ కప్పు, పెరుగు అరకప్పు, బేకింగ్ పౌడర్ అర టీస్పూన్, ఉప్పు రుచికి సరిపడా, నూనె తగినంత.



తయారీ: మరమరలను నీళ్లలో, బొంబాయి రవ్వను పెరుగులో పదినిమిషాల చొప్పున నానబెట్టాలి. తర్వాత మరమరలను ఫిల్టర్‌లో వేసి నీళ్ల లేకుండా వడకట్టాలి. ఇప్పుడు మరమ రాలు, పెరుగులో నానబెట్టిన బొంబాయి రవ్వలో కొన్ని నీళ్లు పోసి మిక్సీలో వేసి మెత్తగా పిండి పట్టాలి. దీంట్లో ఉప్పు, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. బేకింగ్ పౌడర్ లేకపోతే బేకింగ్ సోడానైనా తీసుకోవచ్చు. బేకింగ్ పౌడర్ను నీళ్లలో కలిపితే పిండిలో బాగా కలుపు తుంది. ఇప్పుడు పెనానికి నూనె రాసి గరిటెడు పిండితో దోశ పోసి పైన మూత పెట్టాలి. ఒకవైపు ఎర్రగా వేగిన తర్వాత తీసేయాలి. దోశ కరకరలాడుతూ ఉండాలంటే పిండిని మరింత పల్చగా చేసు కోవాలి. ఈ పిండితో స్పాంజిలా మెత్తగా లేదా కరకరలాడేలా దోశ వేసుకోవచ్చు. ముందు రోజు మిన పప్పు, బియ్యం నానబెట్ట దం లాంటివి ఏమీ లేకుండా ఇలా. సులువుగా దోశల ను సిద్ధం చేసు కోవచ్చు. పల్లీ లేదా కొబ్బరి చట్నీతో తింటే ఇవి చాలా బాగుంటాయి.

## మిక్చర్

కావలసినవి: మరమరాలు రెండు కప్పులు, పసుపు పావు టీస్పూన్, పల్లీలు అరకప్పు, నూనె వేయించడానికి సరిపడా, ఉప్పు తగినంత, కారం టేబుల్ స్పూన్, కరివేపాకు నాలుగు రెబ్బలు, వేయించిన జీలకర్ర పొడి అరటీస్పూన్, నిమ్మరసం టేబుల్ స్పూన్, =ది పంచదారపొడి పావుటీస్పూన్ ,



**తయారీ:** కడాయిలో నూనె పోసి వేడిచేసి పసుపు తర్వాత మరమరాలు వేసి ఎక్కువ మంట మీ కరకరలాడేలా వేయించాలి. వీటిని తీసి పక్కన పెట్టుకుని అదే నూనెలో పల్లీలు వేసి వేయించాలి. ఇప్పుడు కరివేపాకును వేయించి పక్కన పెట్టుకోవాలి. వెడల్పాటి గిన్నెలో మరమరాలు, పల్లీలు, జీలకర్రపొడి, కారం, ఉప్పు, నిమ్మరసం, కరివేపాకు, పంచదార పొడి వేసి బాగా కలపాలి. వేయించిన జీలకర్ర పొడి, పంచదార పొడుల వల్ల సరికొత్త రుచి వస్తుంది. ఇష్టమైతే దీంట్లో వేయించిన కొబ్బరి ముక్కలను కూడా కలపొచ్చు. గాలిచొరబడని డబ్బాలో పెట్టుకుంటే వారం రోజుల వరకూ నిల్వ ఉంటుంది.

## ఉగ్గాని



కావలసినవి: మరమరాలు పావుకేజీ, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి మూడు, కరివేపాకు రెండు రెబ్బలు. పొడి కోసం: మూడు ఎండుమిర్చి, వేయించిన శెనగపప్పు పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి రెండు టేబుల్స్పూన్లు. తాలింపు కోసం: ఆవాలు, జీలకర్ర రెండు టీస్పూన్ల చొప్పున, ఎండుమిర్చి మూడు, ఉల్లిపాయలు తరుగు పావు కప్పు, టొమాటో తరుగు అరకప్పు, కారం అర టీస్పూన్, కరివేపాకు రెబ్బ ఒకటి, కొత్తమీర తరుగు గుప్పెడు.

**తయారీ:** మరమరలను నీళ్లలో వేసి నిమిషం తర్వాత పిండి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడే ఉప్పు కలిపితే మర మరలకు బాగా పడుతుంది. ఎండు మిర్చి, శెనగపప్పు, ఎండుకొబ్బరిపొడిని మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. పచ్చిమిర్చి, కరివేపాకును కచ్చాపచ్చాగా దంచుకోవాలి. పచ్చిమిర్చిని చిన్నముక్కల్లా కోయకుండా దంచితే రుచిగా ఉంటుంది. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ తరుగు, కరివేపాకు జతచేసి రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు టొమాటో తరుగు, పసుపు వేయాలి. టొమాటో తరుగు మెత్తబడి, నూనె పైకి తేలేంతవరకూ వేయించి కారం కలపాలి. నానబెట్టిన మరమరాలు, తయారుచేసి పెట్టుకున్న పొడి, కొత్తమీర తురుము ఉప్పు కలిపి కాసేపు వేయించాలి. చివరిగా మిర్చీ లేదా అరటికాయబజ్జిని చిన్న ముక్కల్లా కోసుకుని కలిపితే రాయలసీమవాసులు ఎంతో ఇష్టంగా తినే ఉగ్గాని సిద్ధమవు తుంది. □

# ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలం..

అంతర్వాణి

ధనవంతులగుటకు ఆపేక్షించువారు శోధన లోను, ఉరిలోను, అవివేకయుక్త ములును హానికరము లునైన అనేక దురాశలలోను పడు దురు. అట్టివి మనుష్యులకు నష్టము లోను నాశనములోను ముంచివేయును. ఎందు కనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము, కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి, నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి(1 తిమోతి 6:9,10). చాలామందికి డబ్బేప్రపంచం. డబ్బే వారి ఆశ, ఆశయం, లక్ష్యం, గురి. దీనికోసం రాత్రిపగలు కష్టపడుతుంటారు. డబ్బు ఆశకు అంతం లేదు. సంపాదించేకొద్దీఇంకా..ఇంకా కూడబెట్టాలి అనే తపన ఉంటుందే తప్ప, ఇంతటితో ఆగిపోదాం అనే భావన ఉండదు. ఎంత సంపాదించినా తృప్తి ఉండదు. మరింతగా ఆస్తుపాస్తులను పిల్లల పిల్లలకు రెండుమూడు తరాలకు సరిపడినంతగా సంపాదించాలనే కోరిక ఉంటుంది. ఇందుకోసంఎంతకైనా తెగిస్తారు. అనుబంధాల కంటే డబ్బేముఖ్య మంటారు. జీవించేందుకు డబ్బు అవసరమే కానీ జీవితమే డబ్బు సంపాదనగా ఉండకూడదని అందరికీ తెలుసు. అయినా సరే ఉన్న దాంతో సంతృప్తి చెందరు. అయితే విశ్వాసులు కూడా ఇందులో ఏమాత్రం తీసిపోరు.ఎవరో కొందరికి తప్ప అనేకుల విశ్వాసుల్లో కూడా ధనాపేక్ష పెరిగిపోతు న్నది. అందుకే దేవుడు మనల్ని హెచ్చరిస్తూనే ఉంటారు. డబ్బుకోసం పరుగులు తీసి, నాశనంతో పడిన కొందరి గురించి మనకందరికీ బాగా తెలుసు. పాతనిబంధనలో బిలాము, ఆకాను. డబ్బుకోసం దేవుడిచిత్తానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన బిలాము చివరికి ఖడ్గంతో చంపబడ్డాడు (యెహూషువ 13:22). ఆకాను కూడా శపించబడిన యెరికోబంగారం, వెండి, షీనారు పైవస్త్రమును దొంగలించాడు. అతడు చేసిన పాపం బట్టి ఆకానును, అతని కుటుంబసభ్యులను, అతనికికలిగిన పశువు లను కూడా రాళ్లతో చావగొట్టి, అగ్నితో తగలబెట్టారు (యెహూషువ 7:2426). కొత్త నిబంధనలో ఇస్కరియోతు యూదా గురించి తెలిసిందే. యేసుక్రీస్తును 30వెండి నాణాలకు అమ్మివేసి, చివరికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు (మత్తయి 27:5). చిత్తం ఏమై ఉందో గ్రహించి, ఆదిశగా మనంనిర్ణయాలు తీసుకుని, ముందుకు సాగిపోదాం.



-పి.వాణిపుష్ప

## చెలి చిట్కాలు

★బలహీనముగా వున్నవారు రాత్రిపూట వేడి అన్నములో వేడిపాలు పోసి తెల్లపాయలు ముక్కలుగాచేసి వేసి తోడుపోసి ఉదయాన్నే తినవలెను.

★ వేడి ఎక్కువగా వున్నవారు ఖర్జూరవుకాయ (ఎండినవి) కొట్లో దొరికేవి ప్రతిరాత్రి కాయలను ఒకగ్లాసుడు నీటిలో నానబెట్టి ఉదయముననే ఆ నీరు త్రాగితే వేడి తగ్గును గుజ్జు తినండి.

★ మజ్జిగలో కలకండ మిరియాల చూర్ణము కలిపి పుచ్చుకొనిన ఉదర రోగములు తగ్గును.

★ వెల్లుల్లిపాయల రసమును ఒక పెద్ద ఉల్లిపాయను మెత్తగానూరి తేనెతో తాగించిన ఊపిరి గొట్టునొప్పి తగ్గును.

# 'మిరాయ్' ఫస్ట్ సింగిల్


హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ మిరాయ్‌లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం గ్లింప్స్, టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. మొదటి సింగిల్ వైబ్ ఉంది ప్రోమో సంచలనం సృష్టించింది. ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు, టీం సాంగ్ పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేసింది. వైబ్



ఉంది తుఫానులా మిమ్మల్ని తాకే మ్యూజికల్ వైబ్, పవర్ ఫుల్ కంపో జిషన్‌తో సాంగ్ అదిరి పోయింది. ఈ ట్రాక్‌లో అకార్డియన్లు, సాక్సో ఫోన్లు, పవర్ ఫుల్ డ్రమ్స్ హైఆక్టేన్ ఎనర్జీని క్రియేట్ చేశాయి. కృష్ణకాంత్ లిరిక్స్ తెలుగు, ఇంగ్లీషులను నేచురల్‌గా బ్లెండ్ చేసి హీరో ఎమోషన్‌ని, హీరోయిన్ అందాన్ని అద్భుతంగా హైలైట్ చేశాయి. తేజా సజ్జా ప్రతి ఫ్రేమ్‌లో ఎనర్జీ, ఛార్మ్, డాన్స్ స్టెప్స్‌తో అదరగొట్టాడు. డ్యాన్స్ మూమెంట్స్‌లో అతని గ్రేస్ మెస్మరైజ్ చేసింది. అర్మాన్ మాలిక్ మాజిక్ వోకల్స్‌తో ఆకట్టుకున్నాడు. సాఫ్ట్‌గా, అలాగే హై బీట్‌కి తగ్గట్టే పవర్ఫుల్‌గా పాడాడు. విజువల్‌గా పాట నెక్స్ట్ లెవల్‌లో వుంది. అర్బన్ సెట్టింగ్‌లో, స్టైలిష్ షాట్స్, లైటింగ్, డిజైన్ చూస్తుంటే అద్భుతం అనిపించింది. తేజరితికా నాయక్ కెమిస్ట్రీ, డాన్స్ మూమెంట్స్ అలరించారు. తేజ స్టైల్ గ్రేస్ టాప్ గేర్‌లో ఉంది. రుతికా గ్లామరస్‌గా కిల్లింగ్ లుక్‌లో మెరిసిపోతుంది. మొత్తానికి ట్రెండీ టచ్‌తో పాటు చిన్న క్లాసికల్ హింట్స్‌తో వైబ్ ఉంది పాట మాస్‌ని, క్లాస్‌ని రెండిటినీ కనెక్ట్ చేస్తోంది. వైబ్ ఉంది అన్ని మ్యూజిక్ చార్ట్స్‌తో టాప్‌లో ఉండబోతోంది. మనోజ్ మంచు ఈ సినిమాలో పవర్ ఫుల్ విలన్‌గా కనిపించ బోతున్నారు.

# సెప్టెంబర్ నుంచి 'స్పిరిట్' షూటింగ్

వరుస పాన్‌ఇండియా హిట్స్ అందించిన తర్వాత రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ స్పిరిట్‌లోకి ఎంటరవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. హైఆక్టేన్ పాన్‌వరల్డ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం సంచలనం క్రియేట్ చేసే పవర్ ఫుల్ కొలాబరేషన్‌ని చూస్తోంది. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడిగా త్రిప్తి దిమ్రి కనిపించనుంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యానిమల్‌లో తన అద్భుతమైన నటనతో పేరుతెచ్చుకున్న త్రిప్తి ఫస్ట్ టైమ్ ప్రభాస్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సెప్టెంబర్ చివరి నుండి ప్రారంభం కానుందని టీం అధికారికంగా తెలియజేసింది. ఇది గ్రాండ్ సినిమాటిక్ జర్నీకి ప్రారంభాన్ని సూచిస్తుంది. స్పిరిట్ గ్లోబల్ మూవీగా రూపొందుతోంది. దీనిని తొమ్మిది భాషలలో విడుదల చేయడానికి ప్లాన్స్ సిద్ధం చేస్తున్నారు. ఇంటర్నేషనల్ స్కేల్, యూనివర్సల్ అప్పీల్‌తో ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా అలరించబోతోంది. ప్రణయ్‌రెడ్డివంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టిసిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. మ్యాసీవ్ స్కేల్, ఫ్రెష్ లీడ్ పెయిర్, బ్లాక్ బస్టర్ దర్శకుడితో స్పిరిట్ ఇండియన్ సినిమాలో ఒక ల్యాండ్ మార్క్‌గా మారనుంది.



# సాయి కుమార్ బర్త్‌డే స్పెషల్



విలక్షణ నటుడు సాయి కుమార్ పేరు వింటే ఎన్నో అద్భుతమైన డైలాగ్‌లు మన కళ్ల ముందు మెదులు తాయి. హీరోగా, విలన్‌గా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా, డబ్బింగ్ ఆర్టిస్టుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలతో దక్షిణాది సినీ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. నేడు (జూలై 27) ఆయన 65వ పుట్టిన రోజు. ఇక ఈ ఏడాదితోనే ఆయనకు నటుడిగా 50 ఏళ్లు నిండాయి. ఈ 50ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో గొప్ప చిత్రాలతో మెప్పించిన సాయి కుమార్ ఈ ఏడాది బ్లాక్ బస్టర్ ప్రాజెక్ట్‌లతో బాక్సాఫీస్ వద్ద సందడి చేశారు. ఇలాంటి అద్వితీయ నటుడి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కథనం మీకోసం. 1975 జనవరి 9న దేవుడు చేసిన పెళ్లి చిత్రంతో నటుడిగా అరంగేట్రం చేశారు. ఆ చిత్రం కూడా సంక్రాంతికి విడుదలై అప్పట్లో సంచలనం సృష్టించింది. నటుడిగా 50వ ఏటలోకి అడుగు పెట్టిన సాయి కుమార్ ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం అనే చిత్రంలో నటించి మెప్పించారు. ఆ సినిమా ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇక ఇదే ఏడాది సాయి కుమార్ ప్రధాన పాత్రను పోషించిన కోర్ట్ మూవీ కూడా భారీ విజయాన్ని సాధించింది. కొత్త తరం ఆర్టిస్టులు వస్తున్నా, గట్టి పోటీ ఏర్పడినా.. నటుడిగా 50 ఏళ్లు గడిచినా కూడా సాయి కుమార్ ఇప్పటికీ చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ.. ప్రతీ సినిమాతో ప్రేక్షకుల్ని మెప్పిస్తున్నారు. కుమార్ కేవలం తెలుగు ప్రాజెక్టులతోనే కాకుండా కన్నడ, తమిళ చిత్రాలతోనూ సందడి చేస్తున్నారు.

# 'అతడు' రీ రిలీజ్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన అతడు క్లాసిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అతడు చిత్రం క్రేజ్ ఇప్పటికీ ఎప్పటికీ చెక్కు చెదరకుండా అలానే నిలిచింది. జయభేరి ఆర్ట్స్ బ్యానర్ మీద మురళీ మోహన్ నిర్మించిన ఈ చిత్రాన్ని మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఆగస్ట్ 9న రీ రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మురళీ మోహన్ మాట్లాడుతూ, మా బ్యానర్‌లో 2005 ఆగస్ట్ 10న అతడు సినిమాను రిలీజ్ చేశాం. ఇప్పుడు ఆగస్ట్ 9న మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా రీ రిలీజ్ చేస్తున్నాం. టెక్నాలజీ పరంగా అప్ గ్రేడ్ చేసి ఈ మూవీని మళ్లీ విడుదల చేస్తున్నాం. ఈ క్రమంలో మాకు ప్రసాద్ అండ్ టీం సహకరించింది. రైటర్‌గా త్రివిక్రమ్ మంచి సక్సెస్‌లో ఉన్నప్పుడు మా బ్యానర్‌లో దర్శకుడిగా పరిచయం చేసి, ఆయనతో మొదటి సినిమా చేయాలని అనుకున్నాం. ఆ టైంలో కథ చెప్పమని ఆయన్ను పిలిపించాం. స్రవంతి కిషోర్‌కి మాటిచ్చాను.. వారి బ్యానర్‌లో సినిమా చేసిన తరువాత మీ వద్దకు వస్తానని త్రివిక్రమ్ అన్నారు. ఆ తరువాత మా వద్దకు వచ్చి మూడు గంటల పాటుగా ఈ 'అతడు' కథను కళ్లకు కట్టినట్టుగా చెప్పారు. హీరో అంటే సుగుణాభిరాముడు అని అంతా అనుకునేలా పాత చిత్రాలు వస్తుండేవి. కానీ ఇందులో హీరో పాత్ర కాస్త నెగెటివ్ ధోరణిలో ఉంది కదా? అని అంటే.. ఇప్పుడు అదే ట్రెండ్ అని త్రివిక్రమ్ అన్నారు. సరే అని అంతా ఆయన మీదే భారం వేశాం. ఓ ఇంటి సెట్‌ను వేస్తే అందరూ అద్భుతంగా ఉందని మెచ్చుకున్నారు. దాదాపు 90 శాతం సీన్లు అదే సెట్‌లో షూటింగ్ చేశాం. ఆ తరువాత ఆ సెట్‌ను చాలా మంది వాడుకున్నారు. అయితే ఆ తరువాతి కాలంలో ఓఆర్ఆర్ రావడంతో ఆ సెట్ వెళ్లిపోయింది. లేదంటే అక్కడే ఓ స్టూడియో కూడా కట్టేవాళ్లం. అతడు మూవీ కోసం మహేష్ బాబు చాలా సహకరించారు. ఎంత ఆలస్యమైనా సరే, ఎన్ని డేట్లు అయినా సరే మహేష్ బాబు ఇచ్చారు. క్లైమాక్స్ ఫైట్ కోసం చాలా కష్టపడ్డారు. సినిమాకు చాలా మంచి పేరు వచ్చింది. బుల్లితెరపై అతడు కొత్త చరిత్రను సృష్టించింది. ఈ చిత్రం మా సంస్థకు మంచి గౌరవాన్ని తీసుకు వచ్చింది. నా సోదరుడు కిషోర్ తనయ ప్రియాంక ఈ మూవీని టెక్నికల్‌గా అప్ గ్రేడ్ చేసి అందరి ముందుకు తీసుకు వస్తున్నారు. ఇక ముందు ప్రియాంక ఆధ్వర్యంలో జయ భేరి ఆర్ట్స్ నుంచి సినిమాలు వస్తూనే ఉంటాయి. థియేట్రికల్ పరంగా మేం అనుకున్నంత రేంజ్‌లో ఆడలేదు. కానీ బుల్లితెరపై మాత్రం రికార్డులు క్రియేట్ చేసింది. ఈ మూవీ కోసం వేసిన సెట్‌ను ఇతర ప్రొడక్షన్ కంపెనీలు కూడా వాడుకున్నాయి. వాటి ద్వారా కూడా చాలా డబ్బులు వచ్చాయి. కమర్షియల్‌గా అతడు పట్ల మేం సంతృప్తిగానే ఉన్నాం. మేం తీసిన అన్ని చిత్రాలు ఒకెత్తు.. అతడు ఇంకో ఎత్తు. అప్పటికే అధునాతన సాంకేతికతో అతడు మూవీని తీశాం. అద్భుతమైన డైలాగ్స్‌తో త్రివిక్రమ్ అందరినీ మెప్పించారు. అందుకే త్రివిక్రమ్ మాటల మాంత్రికుడు అయ్యారు. నాకు ఈ చిత్రంలో త్రివిక్రమ్ వేషం ఇవ్వలేదు. నాకు వేషం ఇవ్వండి అని ఎవ్వరినీ అడగొద్దు అంటూ మా ఆవిడ నాకొక కండీషన్ పెట్టారు. అందుకే ఇంత వరకు ఎవ్వరినీ నేను వేషం అడగలేదు. మహేష్ బాబు, త్రివిక్రమ్ డేట్లు ఇస్తే అతడు సీక్వెల్‌ను మా బ్యానర్ నిర్మిస్తుంది. అతడు మూవీకి మొదట్లో డివైడ్ టాక్ వచ్చింది. కానీ బుల్లితెరపై వచ్చాక అతడు గొప్పదనాన్ని అందరూ తెలుసుకున్నారు. అందుకే ఈ రీ రిలీజ్‌కు ఇంత క్రేజ్ ఏర్పడింది. ఒకప్పుడు థియేటర్లో మాత్రమే సినిమాలు చూస్తుండేవారు. ఆ తరువాత టీవీలు వచ్చాయి.






# కార్తి ఖైదీ 2.. టార్గెట్ ఫిక్స్..!

ఖైదీలో సూర్య రోలెక్స్ రోల్ ఉంటుందన్న టాక్ వినిపిస్తుంది. విక్రం సినిమాలో చివర్లో సూర్య రోలెక్స్ రోల్ అదరగొట్టాడు. సినిమా మొత్తం ఒక లెక్క చివర రోలెక్స్ రోల్ వచ్చి చేసిన హంగామా ఒక లెక్క అనిపించింది. కార్తి ఖైదీ2లో ఢిల్లీతో పాటు రోలెక్స్ పాత్ర కూడా ఉంటే మాత్రం సినిమా రేంజ్ వేరే లెవెల్ అని చెప్పొచ్చు. కార్తి ఖైదీ 2 కోసం రఫ్ లుక్‌తో కనిపిస్తాడట. ఆగష్టులో కూలీ సినిమా రిలీజ్ అవ్వడమే ఆలస్యం. లోకేష్ ఖైదీ 2ని సెట్స్ మీదకు తీసుకెళ్తాడని తెలుస్తుంది. ఖైదీ 2ని పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో అంతా సెటప్ చేస్తున్నారట. సినిమాలో కార్తి క్యారెక్టర్ రైజేషన్ ఆడియన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుందని టాక్. ఖైదీ2 కథ కూడా బాగా వచ్చిందని తెలుస్తుంది. ఐతే అక్టోబర్‌లో సెట్స్ మీదకు వెళ్లబోతున్న ఖైదీ 2ని నెక్స్ట్ ఇయర్ అంటే 2026 సెకండ్ హాఫ్ మళ్లీ దసరా, దీపావళికి రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఖైదీ 2లో ఇంకా సర్ ప్రైజింగ్ రోల్స్ కూడా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ క్రేజ్‌ని మరింత పెంచే ప్రయత్నం చేస్తాయని అంటున్నారు. కార్తి మాత్రం ఎప్పుడెప్పుడు ఖైదీ 2 సెట్స్‌లో జాయిన్ అవ్వాలా అన్న ఆసక్తితో ఉన్నాడు. కార్తి ఖైదీ 2 తప్పకుండా అంచనాలకు తగినట్టుగానే ఉండే ఛాన్స్ కనిపిస్తుంది. కార్తి సర్దార్ 2, వాతియా, మార్షల్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. వీటితో పాటు తెలుగులో హిట్ 4కి కూడా సైన్ చేశాడని తెలుస్తుంది. ఐతే వీటిలో ఖైదీ 2 మీద మాత్రం భారీ హైప్ ఉందని తెలిసిందే.



# బుచ్చిబాబుతో జాన్వీ ఫోటో వైరల్

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకున్న శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఇప్పుడు తెలుగు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టింది. మొదటి సినిమానే ఎన్టీఆర్‌తో దేవర, ఆ తర్వాత రెండో సినిమాగా రామ్ చరణ్ పెద్ది మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇలా టాలీవుడ్‌లో వరుసగా అవకాశాలు అందుకుంటూ సౌత్ ఆడియన్స్‌కి కూడా దగ్గరైపోతుంది. జాన్వీ గ్లామర్‌తో పాటు తన కొత్త లుక్స్‌తో యూత్‌ను ఆకట్టుకుంటోంది. ఇప్పుడు హైదరాబాద్‌లో పెద్ది సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణ కోసం జాన్వీ కపూర్ టీమ్‌తో కలిసి ఉందని వార్తలు వస్తున్నాయి. ఇటీవలే దర్శకుడు బుచ్చిబాబు సనా, జాన్వీ కపూర్‌తో కలిసి ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో జాన్వీ సింపుల్ పింక్ జాకెట్, బ్లాక్ జీన్స్‌లో కనిపించింది. సింపుల్ గ్లామర్ లుక్‌లో కూడా ఎంత క్యూట్‌గా, ఎట్రాక్టివ్‌గా ఉందనే కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.



దర్శకుడు బుచ్చిబాబుతో కలిసి సినిమా థియేటర్‌లో కనిపించడంతో, ఏ సినిమా చూసారోనని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటో క్లిక్ అయిన ప్రదేశం హైదరాబాద్లోని ఏఎంబీ సినిమాస్. జాన్వీ, బుచ్చిబాబు అక్కడ కనిపించడం విశేషం. అయితే ఆ సమయంలో థియేటర్లో ఏ సినిమా ప్రివ్యూకు వెళ్లారో స్పష్టత లేదు. కొందరు ఫ్యాన్స్ మాత్రం హరి హర వీరమల్లు చూసారని అంటుండగా, మరికొందరు వేరే మూవీ అని అభిప్రాయపడుతున్నారు. ఏదైనా జాన్వీ కపూర్ క్యాజువల్ లుక్‌లో కనిపించడం మోడ్రన్ యూత్‌ను ఎంతగానో ఆకర్షించింది. ఇప్పుడు పెద్ది సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంటోంది. ముఖ్యంగా కీలక సాంగ్ షూట్‌ను గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారు. సారీ చెప్పాల్సిందే.. లేకుంటే కింగ్డమ్‌ను అడ్డుకుంటాం రామ్ చరణ్, జాన్వీ కపూర్ జోడీగా కనిపించ నుండటంతో, ఈ కాంబోలో వస్తున్న సినిమాపై ఇప్పటికే భారీ బజ్ ఏర్పడింది. మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తుండటంతో పాటలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడుతోంది. దివ్యేండూ శర్మ, శివ రాజ్ కుమార్, జగపతిబాబు వంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పెద్ది సినిమాపై మేకర్స్ కూడా భారీ ఆశలు పెట్టుకున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో రూరల్ మాస్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగి పోయాయి. జాన్వీ కపూర్ తక్కువ కాలంలోనే తెలుగులో రెండు బిగ్ ప్రాజెక్ట్స్ పట్టేసింది. పైగా ఇప్పుడు పారితోషికం కూడా ఒక్కో చిత్రానికి పెంచేస్తుండటంతో ఇండస్ట్రీలో బజ్‌కు కారణ మవుతోంది. మరి అమ్మడి సెకండ్ మూవీ ఏ స్థాయిలో సక్సెస్ అవుతుందో చూడాలి.

# కింగ్ డమ్..హీరోయిన్ లవ్లీ డెడికేషన్



జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై విడుదలకు ముందే భారీ బజ్ నెలకొంది. టీజర్, పాటలు, ప్రమోషన్లతో సినిమాకు మంచి హైప్ వచ్చింది. ఇందులో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, ఆమె పాత్ర గురించి ప్రత్యేకంగా చర్చ జరుగుతోంది. రీసెంట్‌గా చిత్ర బృందం ప్రమోషన్‌లో మరింత ఊపునిచ్చేలా ప్లాన్స్ స్టార్ట్ చేసింది. ఇక మరోవైపు భాగ్యశ్రీ బోర్సే చేసిన పని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా త్వరలోనే విడుదల కానుండటంతో, భాగ్యశ్రీ తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ పూర్తి చేసింది. ఈ విషయాన్ని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా షేర్ చేయగా, అభిమానులు ఎంతో ఎగ్జైట్ అయ్యారు. గర్ల్‌ఫ్రెండ్ నధివే.. రష్మిక మాయతో నెంబర్ వన్ ట్రెండింగ్ కేవలం నటనలోనే కాదు, తనే సొంతంగా డబ్బింగ్ చెప్పడం ద్వారా భాగ్యశ్రీ తన పాత్ర పట్ల ప్రేమను చూపించింది. చాలా మంది నాయికలు భాషా పరంగా ఇబ్బంది పడుతూ డబ్బింగ్ ఆర్టిస్టులను ఉప యోగిస్తుంటారు. కానీ భాగ్యశ్రీ మాత్రం పూర్తి తెలుగు డైలాగ్స్‌కి స్వయంగా డబ్బింగ్ చెప్పడం స్పెషల్ హైలైట్ అయింది. కొత్త హీరోయిన్‌గా ఇండస్ట్రీకి వచ్చి, ఇంత డెడికేషన్ చూపించడంపై సినీ జనాల్లో కూడా ప్రశంసలు వినిపిస్తున్నాయి. నటనతో పాటు డైలాగ్స్‌లో ఎమోషన్‌ను అద్భుతంగా ప్రెజెంట్ చేయడమే కాకుండా, తెలుగు డైలాగ్స్‌ను కూడా కంటెంట్‌కు తగ్గట్టుగా చెప్పినట్లు తెలుస్తోంది. భగ్యశ్రీ మాట్లాడుతూ, ఒక సినిమాకు డబ్బింగ్ అనేది కేవలం లైన్స్ చెప్పడం కాదు. ప్రతి మాటలో భావాన్ని చూపించడం ముఖ్యం. తెలుగు భాషలో సొంతంగా వాయిస్ ఇవ్వడం నా లక్ష్యం. పాత్రలో జీవం పోసే అవకాశం డబ్బింగ్‌తో వచ్చింది అని తెలిపింది. ఆమె మాటల్లోనూ, ప్రయత్నంలోనూ తెలుగు పట్ల ఉన్న ప్రేమ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాణ ముప్పు ఉందంటున్న అలనాటి స్టార్ హీరోయిన్ ఈ డెడికేషన్ వల్ల కింగ్‌డమ్ సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోయాయి. ప్రేక్షకులు భగ్యశ్రీ నటనతో పాటు ఆమె వాయిస్‌వినడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సినిమా విడుదల తర్వాత ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు రావొచ్చన్న అభిప్రాయం ఫిలిం వర్గాల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఓ నార్త్ ఇండియన్ హీరోయిన్ తెలుగులో ఇంత ప్రాముఖ్యత ఇవ్వడాన్ని సినీ ప్రియులు ప్రశంసించారు. కింగ్‌డమ్‌లో భగ్యశ్రీ బోర్సే ప్రదర్శన ఎలా ఉండబోతోందో తెలుసుకోవాలంటే ఇంకొన్ని రోజులు వేచిచూడాల్సిందే.

# రాజాసాబ్‌తో 'నిధి'కి మళ్లీ క్రేజ్!

ప్రస్తుతం వెండితెర మీద సందడి చేస్తున్న హరి హర వీరమల్లు సినిమాతో నిధి మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. నాలుగేళ్ల క్రితం చేసిన సినిమా ఎప్పుడో తన పోర్షన్ పూర్తైనా కూడా రిలీజ్ టైంలో నిధి ఆ సినిమాకు అందించిన కోపరేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే వీరమల్లు రిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్ కూడా నిధి గురించి చాలా బాగా మాట్లాడారు. ఆమె సింగిల్ హ్యాండ్‌గా ప్రమోట్ చేసింది ఆమెను చూసి నేను కూడా ప్రమోషన్స్‌లోకి దిగా అన్నారు. మండలా మర్డర్స్ టాక్ ఏంటి..? సినిమా పట్ల నిధికి ఉన్న కమిట్మెంట్ చూసి అందరు సూపర్ అనేస్తున్నారు. ఐతే వీరమల్లు సినిమాతో నిధి మంచి పాపులారిటీ సంపాధించింది. ఇది రాబోతున్న ప్రభాస్ రాజా సాబ్‌కి కచ్చితంగా కలిసి వచ్చే అంశమే. ప్రభాస్ రాజా సాబ్‌లో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ఇద్దరు హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నిధి అగర్వాల్ వీరమల్లుతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాధించింది. అమ్మడి కెరీర్‌లోకి ఒకసారి తొంగి చూస్తే మిస్టర్ మజ్ను, సవ్యసాచి సినిమాలు చేసినా క్రేజ్ రాలేదు. ఆ సినిమాల ఫలితాలు నిరాశపరిచాయి. ఐతే పూరీ జగన్నాథ్‌తో చేసిన ఇస్మార్ట్ శంకర్‌తో కమర్షియల్ సక్సెస్ అందుకుంది నిధి అగర్వాల్. ఆ సినిమా ఇచ్చిన బూస్టింగ్ తో వరుస సినిమాలు చేస్తుంది అనుకుంటే గల్లా అశోక్‌తో హీరో సినిమా చేసి ఆ తర్వాత కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ మంచి పాపులారిటీ తెచ్చుకున్నా ఎందుకో మళ్లీ అమ్మడికి ఛాన్సులు రాలేదు. ఐతే వీరమల్లు సినిమాపై చాలా హోప్స్ పెట్టుకున్న నిధి కరెక్ట్ టైంలో మంచి ప్రమోషన్ సపోర్ట్ చేసింది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అయితే నిధి అగర్వాల్‌ని బాగా ఎంకరేజ్ చేస్తున్నారు. ఐతే వీరమల్లుకి చేసినట్టుగానే నిధి అగర్వాల్ రాజా సాబ్‌కి డ్యూటీ చేస్తే మాత్రం తప్పకుండా అమ్మడికి మరింత క్రేజ్ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా ఈ ఇయర్ డిసెంబర్‌లో రిలీజ్ లాక్ చేశారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే సంథింగ్ స్పెషల్ అనిపిం చారు. మరి రాజా సాబ్ నిధి క్రేజ్ కొనసాగిం చేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి. వీరమల్లు క్రేజ్‌తోనే నిధికి ఒకటి రెండు ఆఫర్లు వచ్చే ఊపు కన బడుతుంది. ఇక రాజా సాబ్ కూడా వస్తే కచ్చితంగా టాలీవుడ్‌లో మళ్లీ నిధి హవా మొదలయ్యే ఛాన్స్ ఉంది.



27-7pg10.qxd:27-7pg10.qxd 1/1/02 6:15 AM Page 1




## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్ యువ షటర్లు తన్వి, వెన్నెల జోరు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియాలోని సోలోలో జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్స్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్-2025లో భారత యువ షట్లర్లు తన్వి శర్మ మరియు హైదరాబాద్‌కు చెందిన కలగోట్ల వెన్నల జోరు చూపుతున్నారు. ఈ టోర్నమెంట్‌లో తమ అద్భుతమైన పరుగును కొనసాగించి సెమీఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ తన్వి తన ఆధిపత్య ఫామ్‌ను కొనసాగించింది, 35 నిమిషాల వేగవంతమైన పోరాటంలో ఇండోనేషియాకు చెందిన ఐదవ సీడ్ థలితా రామధాని విర్యావన్‌ను 21-19, 21-14 తేడాతో ఓడించింది. టోర్నమెంట్ అంతటా తన్వి అద్భుతమైన ప్రదర్శనతో ఇప్పటివరకు వరుస గేమ్‌లలో అన్ని విజయాలను సాధించింది. ఇక చివరి నాలుగు స్థానాల్లో కలగోట్ల వెన్నల కూడా చేరింది, ఆమె 58 నిమిషాల పాటు జరిగిన పోటీలో థాయిలాండ్‌కు చెందిన జన్యపోర్న్ మీపాంతోంగ్ నుండి బలమైన సవాలును



ఎదుర్కొంది. వెన్నల పదునైన ర్యాలీలతో ప్రారంభ గేమ్‌ను 21-18తో గెలుచుకుంది, కానీ జన్యపోర్న్ రెండవ గేమ్‌ను 21-17తో ఆధిక్యంలోకి నెట్టి, మ్యాచ్‌ను నిర్ణయాత్మకంగా మార్చింది. చివరి గేమ్‌లో వెన్నల ఎట్టకేలకు 21-18, 17-21, 21-17 తేడాతో విజయం సాధించి తన సెమీఫైనల్ బెర్తును సంపాదించుకుంది. ఇక పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్లు భార్గవ్ రామ్ మరియు విశ్వ తేజ్ 21-15, 21-15 తేడాతో జపాన్‌కు చెందిన హారు మసుదా మరియు షోగో మియాషితను ఓడించి రౌండ్ ఆఫ్ 16కి చేరుకున్నారు. పురుషుల సింగిల్స్‌లో రౌనక్ చౌహాన్ 25-23, 21-18 తేడాతో థాయిలాండ్‌కు చెందిన ఉచ్చున్ రుయాసాప్‌ను ఓడించగా, అన్ష్ నేగి 21-14, 21-16 తేడాతో వియత్నాంకు చెందిన లే మిన్ సన్‌ను ఓడించి, ఇద్దరూ రౌండ్ ఆఫ్ 16కి చేరుకున్నారు.



ఆట

## టాంపరే ఓపెన్‌లో..

# సెమీస్‌కు సుమిత్

**న్యూఢిల్లీ:** టాంపెరే ఓపెన్-2025లో భారత్ ప్లేయర్ సుమిత్ నాగల్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నాడు. క్వాలిఫైయర్ నికోలస్ కిక్కర్‌పై వరుస సెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫిన్లాండ్‌లో జరిగిన టాంపేర్ ఎటిపి ఛాలెంజర్ ఈవెంట్‌లో సుమిత్ సింగిల్స్ సెమీఫైనల్‌లోకి దూసుకెళ్లాడు. 306వ ర్యాంక్‌లో ఉన్న నాగల్, సింగిల్స్ ఎటిపి చార్టులో 361వ ర్యాంక్‌లో ఉన్న కిక్కర్‌పై 6-4, 6-3 తేడాతో విజయం సాధించాడు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఇది మూడో మ్యాచ్. నాగల్ ఇప్పుడు హెడ్ టుహెడ్ రికార్డులో 2-1తో ఆధిక్యంలో ఉన్నాడు. వీరిద్దరూ చివరిసారిగా 2022లో తలపడగా, అందులో కిక్కర్ గుయాక్విల్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో విజేతగా నిలిచాడు. 28 ఏళ్ల ఈ భారతీయుడు తన ప్రత్యర్థిపై 67 పాయింట్లకు 51 పాయింట్లు సాధించాడు. క్రమంగా ఫామ్‌లోకి తిరిగి వస్తున్న నాగల్ ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ముగింపును సాధించాడు. నాగల్ 10 ఫైనల్స్ నుండి ఆరు ఛాలెంజర్ సింగిల్స్ టైటిళ్లను గెలుచుకున్నాడు. ఇక అమెరికాలో జరిగిన క్రాన్‌బ్రూక్ టెన్నిస్ క్లాసిక్‌లో పోటీ పడుతున్న భారత రెండవ సీడ్ జంట అనిరుధ్ చంద్రశేఖర్-రామ్‌కుమార్ రామనాథన్ 6-4 4-6 7-10 తేడాతో స్థానిక వైల్డ్‌కార్డ్‌లు స్టీఫన్ దోస్తానిక్ మరియు బెంజమిన్ కిట్టే చేతిలో ఓడి క్వార్టర్ ఫైనల్ నుండి నిష్క్రమించారు.

## ఆస్ట్రేలియాదే టి20 సిరీస్

# 3-0తో వెస్టిండీస్ ఓటమి



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సొంతగడ్డపై ఆస్ట్రేలియా జైత్ర యాత్ర కొనసాగుతోంది. సెయింట్స్ కిట్స్ వేదికగా శనివారం వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో 6 వికెట్లు తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించిది. తద్వారా 5 టీ20ల సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో కంగారులు సొంతం చేసుకున్నారు. ఈ మూడో టీ20 మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు 4 వికెట్లు నష్టానకి 214 పరుగుల భారీ స్కోర్ సాధించింది. విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ (102) అజేయ శతకంతో కదం దొక్కగా, బ్రాండెన్ కింగ్ (62) రాణించాడు. ఆసిస్ బౌలర్లలో మిచెల్ ఓవెన్, ఎల్లీస్, జంపా తలా వికెట్ సాధించారు. అనంరతం 215 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 16.1 ఓవర్లలో ఛేధించింది. ఈ లక్ష్య సాధనలో ఆసిస్ ప్లేయర్ టిమ్ డేవిడ్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 37 బంతుల్లో 6 ఫోర్లు, 11 సిక్సర్ల సాయంతో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆస్ట్రేలియా తరపున టీ10ల్లో ఫాసెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా డేవిడ్ రికార్డులకెక్కాడు. డేవిడ్‌తో పాటు, మిచెల్ ఓవెన్ (36), మార్ష్ (22), మాక్స్‌వెల్ (20) రాణించారు. విండీస్ బౌలర్లలో షెఫర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, హోల్డర్ ఒక వికెట్ సాధించాడు. మరో వికెట్ రనౌట్ రూపంలో లభించింది.

# టీమిండియా క్లిష్ట పరిస్థితి

## బౌలర్ల ఘోర తప్పిదాలు.. ఇంగ్లండ్ టూర్‌లో లోపించిన స్థిరత్వం



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా బౌలర్ల ప్రదర్శన ఒక పట్టాన అర్థం కావట్లేదు. మొదటి టెస్ట్ నుంచి ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతోంది. అందుకే నాలుగో టెస్ట్ ప్రారంభానికి ముందే భారత్ సిరీస్‌లో వెనుకబడిపోయింది. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో నాలుగో మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ అత్యంత బలహీనంగా కనిపించింది. భారత బౌలర్లు బంతిని వేసే విధానంలో స్థిరత్వం లేకపోవడం ఒక సమస్య అయితే, ప్రతీ మ్యాచ్‌లో ఒకేలా చేసిన మరో తప్పు క్రమశిక్షణ లేకపోవడం. మొదటి మ్యాచ్ నుంచే భారత బౌలర్లు తమ పరిమితులను అతిక్రమిస్తున్నారు. మాంచెస్టర్‌లో జరుగుతున్న నాల్గో టెస్ట్‌లో కూడా ఇందులో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఈ విషయంలో టీమ్ స్టార్ పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా అందరికంటే ముందు ఉన్నాడు. ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో బుమ్రా, మహ్మద్ సిరాజ్ తో సహా ఏ భారత బౌలర్ కూడా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్‌లను స్థిరంగా ఇబ్బంది పెట్టలేకపోయారు. దీని ప్రభావం వల్ల మూడో రోజు ముగిసేసరికి ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు పైగా ఆధిక్యాన్ని సంపాదించింది. భారత బౌలర్లలో పదును, వేగం కంటే క్రమశిక్షణ లోపమే ఎక్కువగా కనిపించింది. ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో మొదటి ఓవర్ నుంచే భారత పేస్ బౌలర్లు బంతిపై సరైన నియంత్రణ సాధించలేకపోయారు. ఇది మూడో రోజు ఆట ముగిసే వరకు కొనసాగింది. ఈ సమయంలో భారత బౌలర్లు తమ పరిమితిని, అంటే బౌలింగ్ క్రీజ్‌ను చాలాసార్లు దాటారు. దీనివల్ల ఇంగ్లండ్‌కు అదనపు పరుగులు వచ్చాయి. మూడో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా మొత్తం 136 ఓవర్లు బౌలింగ్ చేసింది. ఇందులో మొత్తం 13 నోబాల్స్ ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 5 నోబాల్స్‌ను టీమ్‌లో అత్యంత సీనియర్ పేస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా వేశాడు. కేవలం బుమ్రా మాత్రమే కాదు, ఇతర బౌలర్లు కూడా ఈ విషయంలో వెనుకబడలేదు. మాంచెస్టర్ టెస్ట్‌తో అరంగేట్రం చేస్తున్న యువ పేస్ బౌలర్ అన్షుల్ కంబోజ్ 18 ఓవర్లలోనే 4 సార్లు నోబాల్ వేశాడు. ఇక స్పిన్నర్ అయినప్పటికీ నోబాల్స్ వేయడంలో పేరుగాంచిన రవీంద్ర జడేజా కూడా ఇక్కడ ఆగలేదు. 33 ఓవర్లలో ఆయన ఖాతాలో 3 నోబాల్స్ చేరాయి. శార్దూల్ ఠాకూర్ కూడా 1 నోబాల్ వేశాడు. ఈ విషయంలో మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్ మాత్రం క్రమశిక్షణ చూపించారు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో..

# రన్నరప్‌గా మిక్స్‌డ్ జోడీ బైస్య, ఆకాష్

## మహిళల సింగిల్స్‌లో సెమీస్‌కు శ్రీజ

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ కాంటెండర్-2025, మిక్స్‌డ్ డబుల్స్‌లో బైస్య-ఆకాష్ జోడీ రన్నరప్‌గా నిలిచింది. అలాగే మహిళల సింగిల్స్‌లో హైదరాబాద్ అమ్మాయి అకుల శ్రీజ సెమీఫైనల్‌కు చేరుకోగా, ఆకాష్ సథియన్ పురుషుల డబుల్స్‌లో ఫైనల్‌కు చేరుకున్నారు. లాగోస్‌లో జరిగిన ఈ టోర్నీలో భారత టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ పోయ్‌మంటీ బైస్య మరియు ఆకాష్ పాల్ రన్నరప్‌తో సరిపెట్టింది. క్వాలిఫికేషన్ రౌండ్లలో ఫ్రాన్స్‌కు చెందిన జూల్స్ రోలాండ్-ప్రితికా పావాడే చేతిలో టాప్ సీడ్ జోడీ బైస్య-పాల్ 10-12, 5-11, 11-6, 7-11 తేడాతో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రస్తుత జాతీయ ఛాంపియన్‌లైన బైస్య-పాల్, మొదటిసారి కలిసి ఆడుతున్న ఫ్రెంచ్ జంట చేతిలో కేవలం 27 నిమిషాల్లోనే పూర్తిగా ఓడిపోయారు. లాగోస్‌లో భారత జట్టు మొదటి రౌండ్,





క్వార్టర్ ఫైనల్స్‌లో వరుసగా రెండు గేమ్‌ల విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత సెమీఫైనల్లో ఇటలీకి చెందిన జాన్‌ఓయెబోడ్, గయా మోన్‌ఫార్డినిని 3-1 తేడాతో ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించారు. అలాగే సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి పురుషుల డబుల్స్ ఫైనల్‌కు చేరుకున్నాడు. అన్‌సీడెడ్ సాథియన్-పాల్ జంట ఘనాకు చెందిన జేమ్స్ మార్ఫో-ఇమ్మాన్యుయేల్ కామీలను 11-3, 11-3, 11-4 తేడాతో ఓడించి సెమీఫైనల్‌ను సాధించారు. మహిళల డబుల్స్‌లో భారత జంట బైస్య-కృత్వికా రాయ్ సెమీఫైనల్లో టాప్ సీడ్ కిమ్ నయోంగ్-ర్యు హన్నా చేతిలో 8-11, 2-11, 14-12, 8-11 తేడాతో ఓడిపోయారు. ఇక అంతకు ముందు మహిళల సింగిల్స్‌లో శ్రీజ సెమీఫైనల్స్‌కు చేరుకుంది.

# పొదుపే కాదు.. ఖర్చు కూడా చేయాలి: రాధికా గుప్తా సూచనలు

**ముంబై, జూలై 26:** జీవితం అంటే పొదుపు చేయడమే కాదు.. ఖర్చు పెట్టడమూ అవసరమే అంటున్నారు ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా. వ్యక్తిగత ఆర్థిక క్రమశిక్షణ అత్యవసరమే అయినప్పటికీ కొన్నిసార్లు చిన్న చిన్న ఆనందాల కోసం వెచ్చించాలని చెప్పారు. అప్పుడే జీవన ప్రయాణానికి నిజమైన అర్థం లభిస్తుందన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఆమె చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. నా కలను సాకారం చేసుకునేందుకు ప్రయాణం ప్రారంభించాను. ఇప్పుడు నా హృదయం ఆనందంతో నిండిపోయింది. కష్టపడటంలో ఉండే మాధుర్యమే ప్రత్యేకం. సిప్‌లు చేయండి అని చెప్పడం నా వృత్తే కాదనను.. కానీ, చిన్నాపెద్దా తేడా లేకుండా అందరికీ నేనో విషయం చెబుతాను. కష్టపడటం వల్ల మీకు అందిన ఫలాలను ఆస్వాదించడానికి సమయం కేటాయించుకోండి. పొదుపు చేయడం ముఖ్యమే.. కానీ ఖర్చు చేయడమూ అవసరమే. మీకు సంతోషానిచ్చే వాటిపై వెచ్చించినప్పుడే జీవిత ప్రయాణానికి అర్థం ఉంటుంది. పరిపూర్ణమైన జీవితం అనేది ఎవరు ఎక్కువ ఆస్తులు సంపాదించారని లెక్కగట్టే రేస్ కాదు. ఎవరు ఎంత ఆనందంగా జీవించారన్న దానిపై ఆధారపడి ఉంటుంది. ఆర్థిక వివేకం, వ్యక్తిగత ఆనందం మధ్య సమతుల్య ప్రయాణం ఎప్పటికీ మంచిదే అని రాధికా గుప్తా తన పోస్ట్‌లో



రాసుకొచ్చారు. ఆర్థిక వ్యవహారాలపై యువతకు సలహాలు, సూచనలు ఇచ్చే రాధిక గుప్తా.. అప్పుడప్పుడు సామాజిక అంశాల పైనా తన అభిప్రాయాలను వెల్లడిస్తుంటారు. ఈ మధ్య ఒబెసిటీ సమస్య గురించి మాట్లాడుతూ, రెస్టరంట్లు హాఫ్ ప్లేట్ ఐడియాను పాటిస్తే మంచిదన్నారు. దానివల్ల ఆహారం, డబ్బువృథాకాకుండా.. కొంచెం తినే అవకాశం లభించినట్లవుతుందని తెలిపారు. ఇక, అంతకుముందు పని గంటల చర్చ పైనా స్పందించారు. సుదీర్ఘ పని గంటలు ఉన్నంత మాత్రాన ఉత్పాదకత ఏమీ ఉండదన్నారు. అంతేగాక, కుటుంబం, మానసిక ఆరోగ్యం కూడా ప్రతీ వ్యక్తికి ముఖ్యమేనని గుర్తు చేశారు.

# వోల్వో కార్లకు డబ్బులు చెల్లించని నార్త్ కొరియా

## వెయ్యి కార్లు కొనుగోలు చేసి 50యేళ్లు..

**న్యూఢిల్లీ, జూలై 26:** ప్రపంచం మొత్తం ఒకవైపు ఉంటే ఉత్తర కొరియా మాత్రం మరోవైపు ఉంటుంది. ప్రజలను ఇప్పటికీ పాతకాలంలోనే బతికేలా చేస్తుంటుంది. నియంతృత్వ పోకడలతో ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ప్రజలను నియంత్రిస్తుంటాడనే విషయం ప్రపంచం మొత్తానికీ తెలుసు. అలాంటి ఉత్తర కొరియాతో స్వీడన్ కంపెనీలు ఓ బిజినెస్ డీలింగ్ కుదుర్చుకున్నాయి. 1,000 వోల్వో కార్లను సప్లై చేసేందుకు అంగీకరించాయి. ఇది 1974 నాటి మాట. అప్పట్లో ఈ ఒప్పందాన్ని స్వీడన్ కంపెనీ చాలా గొప్పగా భావించింది. ఉత్తర కొరియాలో ఇక తమ కంపెనీ వేగంగా విస్తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఒప్పందం ప్రకారం వెయ్యి కార్లను అనతికాలంలోనే ఎగుమతి చేసింది. అయితే, ఆ కార్లకు సంబంధించి పైసా కూడా ఉత్తర కొరియా చెల్లించలేదు. ఈ కార్ల విలువ అప్పట్లోనే 73 మిలియన్ డాలర్లు. రేపో మాపో చెల్లిస్తుందని ఆ కంపెనీ ఈ రోజుకూ ఎదురుచూస్తూనే ఉంది కానీ 50 ఏళ్లు గడిచినా నేటికీ ఉత్తర కొరియా నుంచి ఒక్క డాలరు కూడా ముట్టలేదు. స్వీడన్ కంపెనీ పలుమార్లు లేఖలు రాసినా ఉపయోగం లేకుండా పోయింది. నాడు 73 మిలియన్ డాలర్లుగా ఉన్న మొత్తం ప్రస్తుతం వడ్డీతో కలిసి సుమారు 330 మిలియన్ డాలర్లకు చేరింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. 50 ఏళ్ల నాటి వోల్వో కార్లను ఉత్తర కొరియా నేటికీ ఉపయోగిస్తూనే ఉంది. విదేశీ ప్రతినిధులు, జర్నలిస్టులు తమ దేశానికి వచ్చినపుడు వారిని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు ఈ వోల్వో కార్లనే ఉపయోగిస్తుండడం విశేషం.



# ఆగస్టు 1 నుంచి యుపిఐ కొత్త రూల్స్..

**ముంబై, జూలై 26:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలకమైన యూపీఐకి సంబంధించి పలు మార్పులు రాబోతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఆగస్టు 1 నుంచి కొత్త రూల్స్ తీసుకొస్తోంది. ఒకప్పుడు బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉందో తెలుసు కోవడం చాలా కష్టంగా ఉండేది. యూపీఐ అందుబాటులోకి వచ్చాక ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి యాప్స్ సాయంతో ఒక్క క్షణంలో తెలుసుకునే వీలు ఏర్పడింది. బ్యాంకు శాఖ/ఏటీఎం కేంద్రానికి వెళ్లే అవసరం తప్పింది. ఇలా చెక్ చేసుకునే విషయంలో ఇప్పటివరకు ఎలాంటి పరిమితీ లేదు. ఇకపై రోజులో 50సార్లు మాత్రమే బ్యాలెన్స్ తనిఖీ చేసుకునేందుకు అనుమతిస్తారు. అలాగే, ఒక మొబైల్‌నంబర్‌పై ఎన్ని బ్యాంకు ఖాతాలు లింక్ అయ్యాయో 25 సార్లకు మించి చూసుకోలేరు. నెట్‌వర్క్‌పై భారం తగ్గించడం ద్వారా.. వినియోగదారులకు మరింత మెరుగైన, అంతరాయంలేని సేవలు అందించడమే లక్ష్యంగా బ్యాంకులు, యూపీఐ సేవల సంస్థలకు ఎన్‌పీసీఐ ఈ ఆదేశాలు జారీ చేసింది. ఆటో పేమెంట్ లావాదేవీల విషయంలోనూ ఎన్‌పీసీఐ నిబంధనల్లో మార్పులు చేసింది. సబ్‌స్క్రిప్షన్లు, యుటిలిటీ బిల్లులు, ఈఎంఐలు వంటి ఆటో పేమెంట్‌లను రద్దీ లేని సమయంలో మాత్రమే నిర్వహించాలి. ఆటోపేమెంట్ రిక్వెస్ట్ పెట్టే సంస్థలు రద్దీ లేని సమయంలోనే యూపీఐ కలెక్షన్‌రిక్వెస్ట్‌ను షెడ్యూల్ చేయాలి. యూజర్లు చేసే చెల్లింపులకు ఈ నిబంధన వర్తించదు. యూపీఐ ద్వారా నెలకు దాదాపు రూ.1800 కోట్లకు పైగా లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మే నెలల్లో పలుమార్లు యూపీఐ సేవలకు అంతరాయం ఏర్పడింది. అనవసర ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేసెస్ కాల్స్) వల్ల ఈ పరిస్థితి నెలకొందని ఎన్‌పీసీఐ గుర్తించింది. అంటే పదేపదే బ్యాలెన్స్ తనిఖీ చేయడం, పేమెంట్ స్టేటస్ చెక్ చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 1 నుంచి తాజా మార్పులకు శ్రీకారం చుట్టింది. వీటివల్ల సాధారణ వినియోగదారులపై పెద్దగా ప్రభావం ఉండదు. ఎందుకంటే రోజులో ఎక్కువసార్లు ఎవరూ బ్యాలెన్స్ తనిఖీ చేపట్టరు. ఒకవేళ ఆ పరిమితికి మించి చేసినప్పుడే అంతరాయాన్ని గుర్తిస్తారు. పేటీఎం, ఫోన్‌పే, గూగుల్ పే వాడేవారందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.





# అమెరికన్ల చేతిలో భారత్ ఫోన్లు..

**న్యూఢిల్లీ, జూలై 26:** స్మార్ట్‌ఫోన్ల తయారీలో భారత్ దూసుకెళుతోంది. పీఎల్ఐ స్కీమ్ కారణంగా దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరింది. అగ్రరాజ్యం అమెరికాలోనూ నేడు మేడిన్ ఇండియాఫోన్లు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. ఈ ఏడాది తొలి ఐదు నెలల కాలానికి ఆ దేశ స్మార్ట్‌ఫోన్ల దిగుమతుల్లో మన వాటా 36 శాతానికి చేరింది. అంటే ప్రతి ముగ్గురిలో ఒకరి వద్ద దేశీయంగా తయారైన ఫోన్లు ఉంటున్నాయన్నమాట. గతేడాది ఈ వాటా 11 శాతంగా ఉంది. అదే సమయంలో 82 శాతంగా ఉన్న చైనా మార్కెట్ వాటా 49 శాతానికి తగ్గింది. ఆ మేర డ్రాగన్ ఆధిపత్యానికి గండిపడింది. అమెరికా ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జనవరి-మే నెల మధ్యకాలంలో 21.3మిలియన్ యూనిట్ల స్మార్ట్‌ఫోన్లను భారత్ అమెరికాకు ఎగుమతి చేసింది. 9.35 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను అగ్రరాజ్యానికి భారత్ ఎగుమతి చేసింది. మన దేశం నుంచి ఎగుమతి చేసిన వస్తువుల్లో విలువ పరంగా స్మార్ట్‌ఫోన్లదే అగ్రస్థానం కావడం విశేషం. అమెరికాకు ఇప్పటికీ అత్యధికంగా స్మార్ట్‌ఫోన్లను ఎగుమతి చేస్తున్నది చైనానే అయినప్పటికీ, ఆదేశ దిగుమతులు క్రమంగా క్షీణిస్తున్నాయి. ఈ ఏడాది జనవరి-మే మధ్య 29.4 మిలియన్ యూనిట్లను ఆ దేశం అమెరికాకు ఎగుమతి చేసింది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 27 శాతం తగ్గడం గమనార్హం. మొత్తంగా 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను ఎగుమతి చేసింది. ప్రస్తుతం చైనా 49 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, భారత్ 36 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. వియత్నాం 14 శాతం మార్కెట్‌వాటాతో మూడో స్థానంలో నిలిచింది. అమెరికాకు ఎగుమతి అవుతున్న స్మార్ట్ ఫోన్లలో అత్యధికం యాపిల్‌వే. 2020 వరకు స్మార్ట్ ఫోన్ల ఉత్పత్తి విషయంలో చైనా పైనే అధికంగా




ఆధారపడిన యాపిల్, ఆ తర్వాత తన పంథాను మార్చు కుంది. భారత్ తయారీని ప్రారంభించింది. ముఖ్యంగా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. తొలుత కేవలం పాత మోడళ్లు మాత్రమే ఉత్పత్తి చేసే యాపిల్.. ఇప్పుడు ప్రో మోడళ్ల తయారీనీ దేశంలోనే చేపడుతోంది.

# వాణిజ్యం

# చాట్‌జిపిటితో సీక్రెట్లు చెబితే అంతే..: శామ్ ఆల్ట్‌మన్ అలర్ట్

**వాషింగ్టన్, జూలై 26:** ఈ రోజుల్లో చాట్‌జీపీటీకి ఉన్న క్రేజ్ అంతాఇంతా కాదు. ముఖ్యంగా యువత అయితే ప్రతి చిన్న సందేహాన్నీ ఈ చాట్‌బాట్‌లోనే అడిగి తెలుసుకుంటున్నారు. దాన్నో ఫ్రెండ్‌లా భావించి మనసు విప్పి మాట్లాడుకుంటున్నారు. అయితే, ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలంటున్నారు చాట్‌జీటీపీ సృష్టికర్త, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్. ఈ చాట్‌బాట్‌తో యూజర్లు పంచుకునే విషయాలు రహస్యంగా ఉండవని చెప్పారు. న్యాయస్థానాలు ఉత్తర్వులు ఇస్తే తాము ఏ విషయాన్నైనా వెల్లడి చేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఓ కమెడియన్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, శామ్ ఆల్ట్‌మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య చాలా మంది యూజర్లు తమ జీవితాల్లో జరిగే వ్యక్తిగత విషయాలను చాట్‌జీపీటీకి చెప్పేస్తున్నారు. ముఖ్యంగా యువత దీన్ని ఓ థెరపిస్ట్‌గా, లైఫ్ కోచ్‌గా భావిస్తున్నారు. కానీ, యూజర్లతో జరిపే వ్యక్తిగత సంభాషణలను భద్రంగా ఉంచే ఎఐ రంగం ఇంకా పురోగతి సాధించాల్సి ఉంది. ఓ డాక్టర్‌తోనో, న్యాయవాది లేదా థెరపిస్ట్‌తో జరిపిన సంభాషణకు ఉన్నంత గోప్యత ఎఐ చాట్‌లలో ఉండదు. చాట్‌జీపీటీలో విశ్వసనీయత ఉంటుందని మీరు భావించొద్దు. ఒక్కోసారి న్యాయపరమైన సమస్యలు వచ్చినప్పుడు కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా మేం వ్యవహరించాల్సి ఉంటుంద్ధి అని ఓపెన్‌ఏఐ సీఈఓ వెల్లడించారు.






ప్రస్తుతం చాట్‌జీపీటీ ఫ్రీ, ప్లస్, ప్రొ అకౌంట్లలో డిలీట్ చేసిన చాట్‌లను 30 రోజుల్లోపు సిస్టమ్స్ నుంచి పూర్తిగా తొలగిస్తున్నారు. అయితే, న్యాయపరమైన సమస్యలు ఎదురైతే మాత్రం వాటిని అలాగే ఉంచుతామని ఆల్ట్‌మన్ తెలిపారు. కేసుకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పుడు మాత్రం.. తమ వద్ద ఉన్న మొత్తం సమాచారాన్ని బయటపెట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల చాట్‌జీపీటీతో వ్యక్తిగత వివరాలు పంచుకునే విషయంలో పునరాలోచన చేయాలని సూచించారు.

# టెక్నాలజీ అందుబాటులోకి తేవడమే మా ధ్యేయం

**న్యూఢిల్లీ, జూలై 26:** రిలయన్స్ రిటైల్ ఇటీవల ఎలక్ట్రోలక్స్ గ్రూప్ కన్జూమర్ డ్యూరబుల్స్ బ్రాండ్ కెల్వినేటర్ కొనుగోలు డీల్‌పై కంపెనీ రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌విఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ స్పందించారు. కంపెనీ ఉత్పత్తుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతి వినియోగదారుడి విభిన్న అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 'కెల్వినేటర్ కొనుగోలు కంపెనీ అభివృద్ధికి ఒక కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ఇది భారతీయ వినియోగదారులకు నమ్మకమైన ప్రపంచ ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలు కల్పిస్తుంది. దానికి కంపెనీ మార్కెట్ లీడింగ్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఎంతో తోడ్పడుతుంది' అని ఇషా చెప్పారు. ఈ డీల్ విలువ సుమారు రూ.160 కోట్లు. దేశీయంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రీమియం గృహోపకరణాల విభాగంలో కార్యకలాపాలు మరింతగా విస్తరించేందుకు రిలయన్స్ రిటైల్‌కి ఇది ఉపయోగపడనుంది. రిలయన్స్ రిటైల్ గతంలో కెల్వినేటర్ బ్రాండ్‌కి లైసెన్సు తీసుకుని ఉపయోగించుకుంది.



ఇషా అంబానీ

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.